20-04Pg1fVRS.qxd:20-04Pg1fVRS.qxd 1/1/02 6:25 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

20-4-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 79 పేజీలు: 16 వెల: 6.50



ఇటలీలో కాల్పులు.. ఇద్దరు భారతీయుల మృతి

దేశప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు: మమత 5





5 బెంగాల్ మహిళలకు మమత వెన్నుపోటు

బంకురా ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోడీ ధ్వజం


ఇస్లామాబాద్‌కు అమెరికా బృందం




2 రెండో దఫా చర్చల కోసం స్టీవ్ విట్‌కాఫ్, జారేడ్ కుష్నర్ల పర్యటన

డీల్‌కు రాకుంటే ఇక ఇరాన్‌లో విధ్వంసమే: ట్రంప్





5 ద.కొరియాతో వ్యూహాత్మక సహకారం

భారత్‌లో మూడురోజుల పర్యటనకు వచ్చిన లి జే మ్యూంగ్

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చలు


# నీటి కొరత రానివ్వకండి

## జలధార, జలహారతి కార్యక్రమాలపై సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

### నోడల్ అధికారిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నియామకం



**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మంచి, సాగునీరులకు ఎటువంటి కొరత లేకుండా కీలక చర్యలు చేపట్టాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం సమర్దవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అంకిత భావంతో పనిచేయాలన్నారు. నీటిని సమృద్ధిగా ఉన్న సమయంలో పరిరక్షించి అనంతర అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. జలధార కార్యక్రమం అమలుపై టెలీకాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ జలధారకు సంబంధించి ప్రతీ మండల నోడల్ ఆఫీసర్లు కీలకంగా వ్యవహరించాలి అన్నారు. అర్బన్ మండలాల్లో కూడా నోడల్ అధికారులు పటిష్టంగా పర్యవేక్షి ంచాలన్నారు. నీటి సంరక్షణ,నీటి భద్రత విషయంలో అన్నమయ్య జిల్లా మోడల్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు కావాలన్నారు. జలధార కార్యక్రమాన్ని సవాల్ గా తీసుకుని పని చేయాలి అన్నారు. భారీ వర్షాలు పడినా నీటి ముంపు లేకుండా ఉండేలా కాల్వలను, చెరువుల మరమ్మతులు చేయాలన్నారు. వర్షాకాలంలో చెరువులన్నీ నింపేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో డ్రైన్లను బాగు చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి అన్నారు. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందన్నారు. విద్యుత్ భారం తగ్గితే... వేరే కార్యక్రమాలకు ఆ నిధులను వినియోగించుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఉన్న పుష్కరిణులకు నీటి లభ్యత కల్పించేలా జలధార కార్యక్రమం చేపట్టాలి అన్నారు..దేవాలయాల పుష్కరిణుల్లో నీటిని నింపేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి అన్నారు. జలధార. జలహారతిలో ప్రజల్ని భాగస్వాములను చేయాలి అన్నారు. జలధార పనుల ప్రభావం ఏ మేరకు ఉంటుందో విశ్లేషించాలని అన్నారు.

# పారదర్శకంగా రాష్ట్రాభివృద్ధి

## తాజా పరిణామాలపై టిడిపి నేతలతో సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని, అయినా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అలాంటి వారి ప్రచారాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, ప్రభుత్వ సేవల వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై సమీక్ష చేశారు. కొందరు ప్రభుత్వం, కూటమి పార్టీలపై అబద్ధాలాడుతూ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అటువంటి తప్పుడు సమాచారాన్ని వివిధ మార్గాలు, వ్యక్తుల ద్వారా చేరవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిందేనని పార్టీ నేతలను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సమావేశంలో వివిధ అంశాలపై సమీక్షిస్తూ ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వాళ్లే విశ్లేషించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. పరిపాలన విషయంలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని

>>2



# ఎండ మంటలు

**కర్నూలు జిల్లా నగరడోన - 45.4°**

**కడప జిల్లా ఖాజీపేట - 44.5°**

**విజయవాడ, ఏప్రిల్ 19, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సోమవారం ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలతో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదివారం గరిష్ఠంగా కర్నూలు

>>2

# భారీ పేలుడు

## విరుధ్‌నగర్ బాణసంచా తయారీ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

### 20 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

### ప్రధాని మోడీ, తమిళ సిఎం స్టాలిన్ దిగ్భ్రాంతి

**చెన్నై, ఏప్రిల్ 19:** తమిళనాడులో విరుధునగర్ జిల్లాలో ఓ బాణాసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, విరుధునగర్ జిల్లా సాత్తూరు సమీపంలోని బాణసంచా తయారీ కేంద్రంలో



ఆదివారం తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు దృశ్యం

కార్మికులు ఆదివారం మధ్యాహ్నం రసాయనాలు కలుపుతున్న సమయంలో మంటలు చెలరేగి వరుస పేలుళ్లు సంభవించాయి. పేలుడు ధాటికి ఫ్యాక్టరీలోని పలు గదులు దెబ్బతిన్నాయి. మృతుల్లో పలువురు మహిళా కార్మికులు ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటానా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. క్షతగాత్రులను విరుధునగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. బాణసంచా యూనిట్ గోవందనల్లూరుకు చెందిన ముత్తు మాణిక్యం అనే వ్యక్తికి చెందినదిగా తెలుస్తోంది. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన

>>2



# ధార్మిక సంస్థలో యజ్ఞయాగాలకు తిలోదకాలు!

## ఆగమపండితుల సలహాలు చెవికెక్కని టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దలు లోకక్షేమం కాంక్షించి చేపట్టాల్సిన యజ్ఞయాగాలకు..పారాయణాలకు స్వస్తిపలికేశారనే విమర్శలు భక్తుల్లో వెల్లువెత్తుతున్నాయి. దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ఏదేని ఉపద్రవాలు జరిగినా, కరువుకాటకాలు తలెత్తినా, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురైనా తిరుమలలో టిటిడి యుద్ధప్రాతిపదికన యాగాలు, హోమాలు జరిపించాలని ఆగమసలహామండలి, వేదపండితులు సూచిస్తుంటారు. ఆగమసలహామండలి పండితుల అభిప్రాయాలను టిటిడి బోర్డు, అధికారులు స్వీకరించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలి. అయితే గత ఏడాది కాలంగా ఇవేమీ పట్టించుకునే వారే లేకపోవడం దేనికి నిదర్శనమని భక్తుల్లో వ్యాఖ్యలు. ఇప్పుడు నెలకొన్న పరిస్థితుల్లో మార్చి, ఏప్రిల్ నెలల్లో పూర్తిగా వర్షాలు కురవకపోవడంతో సూర్యుని వేడి తీవ్రంగా ఉంది. పగటిపూట ఉష్ణోగ్రతలు 40డిగ్రీల నమోదు అవుతోంది. మానవాళి శ్రేయస్సు కోరి, ప్రజల ఆయురారోగ్యాలకోసం, వర్షాలుపుష్కలంగా కురవాలని టిటిడి కారీరిష్టి వర్జణ్యవరుణయాగం,

>>2



# చిన్నారులకు ఆలంబనగా 'ప్రాజెక్టు పునర్విక'

## పెద్ద సందేశంగా మారిన చిన్నారి నిశ్శబ్ద పోరాటం

### మంత్రి లోకేశ్ చొరవతో ఆరంభం

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతు చిక్కని, అరుదైన జన్యుపరమైన, సంక్లిష్ట శారీరకంశాలతో వ్యాధులతో శైశవ దశలోనే చిన్నారులు మృత్యువుతో పోరాడుతున్నారు. వారి సమస్యలను పరిష్కరించే దిశలో ఏపీ ప్రభుత్వం మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రాజెక్ట్ పునర్వికను అందుబాటులోకి తీసుకుని వస్తుంది. చిన్నారుల జీవితం డబ్బుతో ముడిపడకూడదు" అనే స్పష్టమైన లక్ష్యంతో ప్రాజెక్ట్ పునర్వికకు మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. 11 నెలల చిన్నారి పునర్వికకు ప్రాణరక్షక ఇంజెక్షన్ ఇవ్వడం ప్రత్యక్షంగా చూసిన క్షణం ఆయనను లోతుగా కదిలించింది. చిన్న శరీరం కానీ అద్భుతమైన పోరాటం. సాధారణ జీవితం కోసం ఆ చిన్నారి చేసిన నిశ్శబ్ద పోరా టం ఒక పెద్ద సందేశంగా మారింది. కొద్ది రోజుల్లోనే పునర్విక కథ దేశవ్యాప్తంగా భావోద్వేగ తరంగాన్ని సృష్టించింది. ప్రజలు తమ పిల్లలనే ఆమెలో చూసుకుని ప్రార్థనలు, విరాళాలతో ముందుకొచ్చారు.

ఒక్క ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరం అనే వాస్తవం మంత్రి లోకేశ్‌ను ఆలోచింపజేసింది. ఇక్కడే ఆయన స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు తమ పిల్లలనే ఆమెలో చూసుకుని ప్రార్థనలు, విరాళాలు,

>>2



# కోలుకుంటున్న డి.సిఎం పవన్

## -ప్రకటించిన చిరంజీవి

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** తన సోదరుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రముఖ నటుడు చిరంజీవి అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు."కల్యాణ్ బాబుకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం పవన్ ఆరోగ్యం నిలకడగానే ఉంది. బాగా కోలుకుంటున్నాడు. తను సాధారణ స్థితికి వచ్చేందుకు వారం సమయం పడుతుందని వైద్యులు చెప్పారు. పవన్ కోలుకోవాలని ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాల్తు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

**పవన్ ఆరోగ్యంపై ప్రధాని మోడీ ఆరా**

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. పవన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు ఖీఎక్స్‌ఖిలో ప్రధాని పోస్టు చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. దీంతో వైద్యులు ఆయనకి శస్త్ర చికిత్స చేసినట్లు పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఈ శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం ఉదయం పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వస్తున్న సందర్భంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.







131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై కాంగ్రెస్ వైఖరికి నిరసనగా రాహుల్ గాంధీ నివాసం వద్ద ఆదివారం జరిపిన ప్రదర్శనలో నినాదాలు చేస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా

# పారదర్శకంగా రాష్ట్రాభివృద్ధి

>> ప్రజలకు అర్థమయ్యేలా చెప్పగలిగితే.. ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారన్నారు.

మొన్నటి ఎన్నికల్లో నాటి ప్రభుత్వం కూటమి పార్టీలను ఎంతగా అణగదొక్కే ప్రయత్నం చేసినా.. ప్రజలకు వాస్తవాలు తెలుసు కాబట్టి అద్భుతమైన విజయాన్ని అందించారని గుర్తు చేశారు. ప్రజలకు నిజాలను తెలియచేయడమనేది ప్రధాన బాధ్యతనే విషయాన్ని గుర్తించాలని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక, టీడీపీ నిర్వహిస్తున్న ట్రైనింగ్ క్లాసులతోపాటు, కాఫీ కబుర్లు వంటి కార్యక్రమాల ద్వారా లీడర్‌కేడర్ మధ్య ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. శిక్షణకు వచ్చే కార్యకర్తలకు పార్టీ ధోరణి, సిద్ధాంతాలను వివరించడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకునే వీలు కలుగుతోందని చెప్పారు.

విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాల్లో పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈనెల 29వ తేదీన టీడీపీ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నేతలు తెలిపారు. మహానాడు నిర్వహణకు సంబంధించిన కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబుకు టీడీపీ నేతలు వివరించారు.

# ఎండ మంటలు

>> జిల్లా నగరడోనలో 45.4డిగ్రీలు నమోదైందని తెలిపారు. 279 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఎపిఎస్డీఎంఎ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

సోమవారం(200426) పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. సోమవారం 32 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు.శ్రీకాకుళం జిల్లాలో బూర్జ, హిరమండలం, పాతపట్నం మండలాలు.విజయనగరం జిల్లా:లో బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, దత్తిరాజేరు, గజపతినగరం, మెంటాడ, మెరకముడిదాం, రాజాం, రామభద్రాపురం, సంతకవిటి, తెర్లాం, వంగర మండలాలు పార్వతీపురంమన్యం జిల్లా:.. బలిజిపేటలో గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీ మ్మపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు,సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాల్లో తీవ్ర వడగాడ్పులకు అవకాశం ఉందని వివరించారు.

శ్రీకాకుళం1, విజయనగరం 7, మన్యం 1, పోలవరం 4, అనకాపల్లి 1,తూర్పుగోదావరి 2, ఏలూరు 1 మొత్తం 17 మండలాల్లో వడగాల్పులు వీచేందుకు అవకాశం ఉందన్నారు. ఆదివారం కర్నూలు(జి) నగరడోనలో 45.4డిగ్రీలు, కడప(జి) ఖాజీపేటలో 44.5 డిగ్రీలు, కాకినాడ(జి) కరపలో 44.4 డిగ్రీలు, అనంతపురం(జి) రాయదుర్గం, నంద్యాల(జి) ఆళ్లగడ్డలో 44.3 డిగ్రీలు, తిరుపతి(జి)వరదయ్యపాలెం 43.8 డిగ్రీలు, మార్కాపురం(జి) అనుమలపల్లిలో 43.6 డిగ్రీలు, నెల్లూరు(జి) కొమ్మిపాడులో 43.2 డిగ్రీలు, శ్రీసత్యసాయి(జి) దాడితోటలో 43.1 డిగ్రీలు, అన్నమయ్య(జి) గాలివీడులో 42.7 డిగ్రీలు, ఒంగోలులో 42.2 డిగ్రీలు, పల్నాడు(జి) గురజాలలో 42.1డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్న వారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

ద్రోణి ప్రభావంతో సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు,పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

# మళ్లీ పార్లమెంటుకు మహిళా బిల్లు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పడంపై విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో, ఈ అడ్డంకులను అధిగమించేందుకు కేంద్రం కొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ బిల్లు అమలుకు సంబంధించి ఏకాభిప్రాయం సాధించేందుకు, త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలతో మరోసారి విస్తృత స్థాయి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, అందరినీ కలుపుకొని పోవాలని యోచిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియపై నెలకొన్న గందరగోళాన్ని నివారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది. జనాభా లెక్కల సేకరణ పూర్తయితేనే డీలిమిటేషన్ చేపట్టడం సాధ్యమవుతుంది. ముందుగా జనగణన,కులగణనల ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాతే రిజర్వేషన్ల అమలు దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం కసరత్తులు ముమ్మరంచేసింది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా మహిళా ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈక్రమంలో అవసరమైన సాంకేతిక మార్పులతో బిల్లును తిరిగి పార్లమెంటులో ప్రవేశపెట్టే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు తమిళనాడులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల తరఫున ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు తమిళనాడులో తెలుగుప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎన్‌డిఎ కూటమికి అనుకూలరీతిలో ఎన్నికల ప్రచారం చేస్తారు. ఈ నెల 20వ తేది మధ్యాహ్నం అమరావతి నుంచి కోయంబత్తూరు బయల్దేరి వెళ్లనున్న సీఎం చంద్రబాబు. కోయంబత్తూరు, హోసూరు, చెన్నై, ఆవడి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హోసూరు సమీపంలోని తాలిలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఆవడిలో రోడ్ షో నిర్వహించి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం చేయనున్నారు. రెండో రోజు ఈ నెల 21న మధురై సాత్తూర్‌లలో ఎన్నికల క్యాంపెయిన్‌లో పాల్గొనున్నారు.

# వైఎస్ విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

**విజయవాడ, ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తల్లి,మాజీ ఎంఎల్ఏ వైఎస్ విజయమ్మకు మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మరిన్ని పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షి ంచారు.

# భారీ పేలుడు

>> పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా, సిఎం స్టాలిన్ ఆదేశాల మేరకు మంత్రులు రామచంద్రన్, తంగమ్ తెన్నరసు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. బాధితుల కుటుంబాలను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎన్ని కల కోడ్ ఉన్నందున మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించలేమని మంత్రులు తెలిపారు.

## వారం - వర్జ్యం

20-04-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
తదియ ఉ.7.28, చవితి తె.4.16,
రోహిణి రా.2.09
వర్జ్యం : సా.6.58-రా.8.24
దు.ము.12.31-మ.1.21,
2) మ.3.02-మ.3.52
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం** :సుదూరప్రాంత వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. కుటుంబంలోని పెద్దలనుండి సలహాలను తీసుకుంటారు.

**వృషభం**:అత్యంత అనుకూల వాతావరణములోనూ ప్రతిపనిలోనూ ఉత్సాహముతో ముందుకు వెళ్ళగలుగుతారు. వాహనసౌఖ్యం.

**మిథునం**: అదృష్టమునకు చాలాదగ్గరగానే రోజులు నడుస్తున్నట్లు తోస్తుంది. కుటుంబ అభివృద్ధి అన్నివిధముల బాగుంటుంది.

**కర్కాటకం**:నిర్మాణపనులు సంతృప్తికరముగా తోచవు. నిర్మాణ విషయములో నాణ్యత పరిశీలించుకోవాలి.

**సింహం**:మిత్రబృందంలో ఒకరి సలహామేరకు వ్యాపారవిస్తరణకుగాను నూతన పెట్టుబడులను పెడతారు.

**కన్య** :మీ అధికార పరిధి బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యంలో జాగ్రత్తలు అవసరం. వృత్తిలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల** : మీ కార్యక్రమముల యొక్క అభివృద్ధికి ఆటంకములను కల్పించే యత్నములు జరుగుతాయి.

**వృశ్చికం**:ముఖ్యముగా మీ ప్రతిష్ఠను దెబ్బ తీసే యత్నములు అధికము కావచ్చును. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు**:ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రము ముప్పులేదు. శుభవార్తలు అందుకుంటారు.

**మకరం**: సంతాన పురోభివృద్ధి మానసిక ప్రశాంతతకు కారణం అవుతుంది. ఆర్థికంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు.

**కుంభం**: ఓర్పు, నేర్పులతోటి కార్యసాధన అవుతుంది. కొన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని లాభపడుతారు. వస్త్రలాభం.

**మీనం** : విద్యా, వాణిజ్యరంగములలో, ఆర్థిక విషయములో ప్రోత్సాహకర వాతావరణము సమకూరుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ధార్మిక సంస్థలో యజ్ఞయాగాలకు తిలోదకాలు!

>> వరుణజపం, హోమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పండితుల అభిప్రాయాలు కూడా. అయితే ఇప్పటికీ తిరుమలలో వీటిపై కనీసం కార్యాచరణ రూపొందించే ఆలోచనలో కూడా టిటిడి అధికారులు లేరనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ధార్మికసంస్థ టిటిడి వార్షిక బడ్జెట్ 5,456కోట్ల రూపాయలు పద్దులో కూడా ధర్మప్రచారానికి 127కోట్ల రూపాయలు కేటాయింపులు జరిగాయి. ఇంత భారీ మొత్తంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించినా ఇప్పటికీ పారాయణాలు, యజ్ఞయాగాలు, హోమాలు జరిపించకపోవడం టిటిడి మానవాళి శ్రేయస్సుకు ఎంతటి ప్రాధాన్యతనిస్తుందో అర్థమవుతుంది. 2019-2021 మధ్యకాలంలో ప్రపంచాన్ని భయాందోళనకు గురిచేసిన,వణికించిన కరోనా వైరస్ ప్రభావం చూపిన సందర్భంలో నిరవధికంగా ఏడాదిన్నరకాలం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సుందరకాండ పారాయణం, మహాభారతంలోని పలు పర్వాలు పారాయణం జరిపించారు. నెలకోసారి అఖండపారాయణాలు నిర్వహించి,కరోనా వైరస్ తగ్గుముఖం పట్టేలాగాకుండా ప్రజల ఆయురారోగ్యాలకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిన విషయం విదితమే. శేషాచలం కొండల్లోని సప్తగిరులు ప్రతినిత్యం గోవింద నామస్మరణలతో మారుమోగుతోంది. ఆలయంలోపల పండితుల వేదపారాయణాలు పఠిస్తుంటారు. అయితే ఇలాంటి ప్రత్యేక పారాయణాలుగానీ, యజ్ఞయాగాలు,హోమాలు జరిపించాలనే ప్రతిపాదనలు ఆగమసలహామండలి ఇవ్వలేకపోతుండటం విచారకరం. ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా రాయలసీమ జిల్లాల్లో పూర్తిగా వర్షాలు కరువయ్యాయి. ఈ నేపథ్యంలో టిటిడి పెద్దలు తిరుమలలో,తిరుపతిలో వరుణహోమాలు,కారీరిష్టి వరుణయాగాలు చేపట్టాలని పలువురు భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరీ టిటిడి పెద్దలు,అధికారులు తీసుకునే నిర్ణయాలు ఏపాటిదనేది చూడాల్సిందే.

**పారాయణాలకు తిలోదకాలు**

మానవాళి శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమలలో గతంలో చేపట్టిన పలు పారాయణాలు ఇప్పుడు తిలోదకాలిచ్చేశారనేది స్పష్టమవుతోంది. వరుణదేవుడి అనుగ్రహం కోసం గతంలో ఋష్యశృంగ శ్లోకాలు, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం, అమృతవర్షిణి రాగ ఆలాపన, పర్జన్యశాంతి హోమంనిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. వేద, శ్రౌత, స్మార్థ పండితులు ఈ యాగాలను ఆగమోక్తంగా నిర్వహించడం పరిపాటి. కారీరిష్ఠి యాగంలో నల్లని దుస్తులను ధరించడంతో పాటు నల్లని వస్తువులకు ప్రాధాన్యత ఇస్తారు. మేఘాలను ఆకర్షించి కుంభవృష్టి వర్షం కురిసేలా అనుగ్రహించాలని వేదమంత్రాలతో పూజిస్తారు. ఈ వరుణయాగం సత్ఫలితాలను ఇచ్చి విస్తారంగా వర్షాలు పడాలని కోరుకుంటారు. వర్షాలు లేని దేశాన్ని ఊహించుకోలేము. వర్షాలు సకాలంలో కురవకపోతే దేశంలో కరువు తాండవిస్తుంది. పాడి పంటలు లేక ప్రజలు తిండికి కూడా కష్టపడాల్సి వస్తుంది. ఎప్పుడూ వరుణ దేవుడి కరుణ మానవాళిపై ఉంటేనే మనం పాడి పంటలతో సంతోషంగా జీవించగలమనేది పండితుల వాక్కు. ఈ ఏడాదిలో ఎండలు విపరీతంగా ఉంటాయని, వర్షపాతం తక్కువగా నమోదవుతుందని వాతావరణ శాఖ శాస్త్రవేత్తలు ఇప్పటికే హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక క్షేత్రాలుగా

# 22 ముఖ్య దేవాలయాలు

### బృహత్తర ప్రణాళిక రూపొందించాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలను ఉన్న ప్రదేశాలను ఆధ్యాత్మిక,పర్యాటక క్షేత్రాలుగారూపొందించేందుకు బృహత్తర ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.వీటిలో ఇప్పటి వరకు సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, కాణిపాకం దేవాలయాలకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు.“ ఎక్స్” వేదికగా సీఎం చంద్రబాబు ఈ విషయాన్ని వెల్లడించారు.మిగిలిన దేవాలయాలకు కూడా బృహత్తర ప్రణాళికలను త్వరితగతిన రూపొందించాలి. ఈ మాస్టర్ ప్లాన్ ల ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, నివాస సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. దేవాలయాల్లో పవిత్రతో పాటు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమివ్వాలి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు భక్తి భావంతో దర్శనం చేసుకునే వాతావరణం ఉండేలా చేయడంతో పాటు.. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్తారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల సందర్శన పెద్ద ఎత్తున పెరుగుతోంది. ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. 202526 సంవత్సరంలో శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల్లో 1.20 కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో 83.88 లక్షలు, సింహాచలంలో 65.48 లక్షలు, అన్నవరంలో 57.87 లక్షలు, ద్వారకా తిరుమలకు 55.15 లక్షల మంది భక్తులు సందర్శించారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. భక్తులకు తాగు నీటి సౌకర్యం మొదలుకుని అన్నదానం వరకు అన్ని రకాల సేవలను అందించాలి.”అని ముఖ్యమంత్రి చెప్పారు. ఆధ్యాత్మిక టూరిజం ప్రమోట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అన్ని దేవాలయాల వద్ద వసతి సౌకర్యాలు మెరుగవ్వాలి. ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి జరిగేలా చూడాలి. దీని కోసం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తుల రద్దీ నియంత్రణ విషయంలో టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయండి. కేవలం భద్రత ఆధారంగా కాకుండా సంప్రదాయం ప్రకారం దేవాలయాల్లో నిబంధనలు ఉండాలి. దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలి. దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఈవోలు బదిలీపై వెళ్లే సమయంలో కొత్తగా వచ్చే అధికారులకు ముఖ్యమైన వివరాలను అందించి వెళ్లాలి” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఇక ఇటీవల శ్రీవాణి నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించనున్న 5 వేల దేవాలయాలను వచ్చే 2 ఏళ్లల్లో పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఆలయాల నిర్మాణ పర్యవేక్షణ కోసం రాష్ట్ర స్థాయి కమిటీ వేయాలని సీఎం సూచించారు. శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు నిర్మించాలని గతంలోనే నిర్ణయించాం. ఈ ఆలయాల నిర్మాణ బాధ్యత జిల్లా యంత్రాంగానికి అప్పగించాలని ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలోనూ 2530 వరకూ ఆలయాలను నిర్మించే అవకాశం ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలి. వారి నుంచి ప్రతిపాదనలు తీసుకుని నిర్మాణం చేపట్టండి. ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు రకాల డిజైన్లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించాలి. వీటి నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.’ ’అని సీఎం స్పష్టం చేశారు.



పశ్చిమ బెంగాల్‌లోని ఝార్‌గ్రామ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓ షాపులో మరమరాలను కొని రుచి చూస్తున్న ప్రధాని మోడీ

# ‘ప్రాజెక్టు పునర్విక’

>> మద్దతుతో ముందుకొచ్చారు. ఒకే ఒక్క ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరం అనే వాస్తవం లోకేశ్‌ను ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటనతో ఒక్క పిల్లకే సహాయం చేయడం సరిపోదని నిర్ణయించుకున్నారు. ఈ ఔషధాల వెనుక ఉన్న వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఆయన స్వయంగా ప్రయత్నించారు. తయారీ విధానం నుంచి దిగుమతి ప్రక్రియ వరకు, ఖర్చులు ఎందుకు అంత అధికం అవుతున్నాయో లోతుగా అధ్యయనం చేశారు. సుదీర్ఘ ఆలోచనల ఫల్షితగా“ప్రాజెక్ట్ పునర్విక” రూపుదిద్దుకుంది. అరుదైన వ్యాధులపై కేంద్ర ప్రభుత్వంతో విధాన పరమైన మద్దతు బలోపేతం చేయడం, అంతర్జాతీయ సంస్థలతో కలిసి చికిత్సల ఖర్చు తగ్గించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యాలు. భారతీయ ఔషధ కంపెనీలతో కలిసి దేశీయ తయారీకి మార్గాలు అన్వేషించడం, దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించడం దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. బాధిత కుటుంబాలకు మార్గదర్శకం, మానసిక ధైర్యం, ఆర్థిక సహాయం అందించే సమగ్ర సపోర్ట్ సిస్టమ్‌ను నిర్మించడంపై దృష్టి సారించారు. ఇది కేవలం ఒక పాలసీ నిర్ణయం కాదు, ఒక నిబద్ధత అని లోకేశ్ తెలిపారు. ప్రతి చిన్నారి భవిష్యత్తు వారి తల్లిదండ్రులు ఆశ కొనగలరా లేదా అన్నదానిపై ఆధారపడకూడదు అన్న సందేశంతో ఈ ప్రాజెక్టు ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉన్న మానవీయతపై ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. ఒక్క పునర్విక కథతో మొదలైన ఈ ప్రయాణం వేలాది చిన్నారుల జీవితాల్లో ఆశాదీపం వెలిగించే ఉద్యమంగా మారుతోంది. ఖరీదైన చికిత్సలు అడ్డంకిగా కాకుండా, ప్రతి పిల్లకు సమానంగా జీవించే అవకాశం అందించాలన్నదే ఈ సంకల్పం సారాంశం.ఆశ” అందరికీ చేరేలా మార్పు తీసుకురావడమే ఈ ప్రాజెక్ట్ అసలు లక్ష్యం అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ క్రమంలో వైద్యులు, నిపుణులతో చర్చలు జరిపారు. అనంతపురానికి చెందిన డాక్టర్ రమేష్ కొనకి వంటి నిపుణుల సూచనలు ఆయన ఆలోచనలకు మరింత స్పష్టత ఇచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది పిల్లలు ఇలాంటి అరుదైన జన్యు వ్యాధులతో నిశ్శబ్దంగా పోరాడుతుండటం, చికిత్సలు ఉన్నప్పటికీ, వాటి ఖర్చులు లక్షల నుంచి కోట్ల వరకు ఉండటం వల్ల చాలా కుటుంబాలు వాటిని అందుకోలేకపోతున్నాయని గ్రహించారు. ప్రతి కేసులో వ్యక్తిగతంగా సహాయం చేయడం సాధ్యం కాదని అర్థం చేసుకున్న లోకేశ్, వ్యవస్థాత్మక పరిష్కారం అవసరమని భావించారు. పునర్విక అదృష్టవంతురాలు అయినా, మిగతా పిల్లల భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్న ఆయనను చర్యలకు ప్రేరేపించింది. దీంతో“ప్రాజెక్ట్ పునర్విక”ను ప్రకటించారు. ఒక్క కేసుకు సహాయం చేయడం కాదు, మొత్తం వ్యవస్థను అర్థం చేసుకోవాలని నిర్ణయించారు. ,సమస్య పరిష్కారం ఒక్కరికే పరిమితం కాకుండా, వేలాది అరుదైన వ్యాధులతో పోరాడుతున్న చిన్నారులకు ఆశనిచ్చే దిశగా ను ప్రకటించారు.చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు రూ.16 కోట్ల ఇంజెక్షన్ అవసరమైన పరిస్థితి భవిష్యత్తులో మరెవరూ ఎదుర్కొనకూడదనే సంకల్పంగా మారింది. విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ఈ ఘటనను ఒక సామాజిక ఉద్యమంగా తీర్చిదిద్దే నిర్ణయం తీసుకున్నారు. అత్యంత ఖరీదైన చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం, గ్లోబల్ సంస్థలు, దేశీయ కంపెనీలతో సమన్వయం చేసే సమగ్ర ప్రణాళికకు నాంది పలికారు.దేశవ్యాప్తంగా వేలాది చిన్నారులు ఇలాంటి అరుదైన జన్యు వ్యాధులతో నిశ్శబ్దంగా పోరాడుతున్నారనే వాస్తవం ఆయన ముందుకొచ్చింది. చికిత్సలు ఉన్నా, ఖర్చు భరించలేక అవకాశాన్ని కోల్పోతున్న కుటుంబాల తీరు ఆయనను కదిలించింది. వ్యక్తిగత సహాయం కాదు, వ్యవస్థాత్మక పరిష్కారం అవసరం అనే నిర్ణయానికి ఇక్కడే బీజం పడింది.

# ఇస్లామాబాద్‌కు అమెరికా బృందం

### రెండో దఫా చర్చలకోసం.. స్టీవ్ విట్‌కాఫ్, జారేడ్ కుష్నర్ల పర్యటన

## డీల్‌కు రాకుంటే ఇక ఇరాన్‌లో విధ్వంసమే: ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ఇరాన్ అమెరికాలమధ్య జరిగే రెండో విడత శాంతిచర్చలకోసం తమ బృందం ఇస్లామాబాద్‌కు సోమవారం వెళుతున్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ప్రకటించారు. ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, తన అల్లుడు జారేడ్‌కుష్నర్‌లు ఇస్లామాబాద్‌కు వెళుతున్నట్లు తెలిపారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలో ఈ అంశాలనుప్రకటించారు. అంతేకాకుండా సహేతుకమైన, ఒప్పందానికి రాకుంటే ఈ సారి ప్రతి ఇంధన ప్లాంట్, ప్రతి బ్రిడ్జిని పేల్చివేస్తామని, గతంలో ఏ ఒక్క యుద్ధంలోను జరగనంత నష్టం ఇరాన్‌కు కలుగచేస్తామని కూడా హెచ్చరించారు. అయితే అందుతున్న వార్తలనుబట్టి చూస్తే ఉపాధ్యక్షుడు జెడివాన్స్ కూడా ఇస్లామాబాద్‌కు వెళుతున్నట్లు తెలుస్తోంది.అయితే ట్రంప్ ఈ జెడివాన్స్ పర్యటనను ధృవీకరించలేదు. రెండువారాల కాల్పుల విరమణ ప్రతిపాదన గడువు ముగియడంతో ఇపుడు రెండో విడత చర్చలకోసం అమెరికా సిద్ధం అవుతోంది. అయితే ఇరాన్‌వైపునుంచి పాకిస్తాన్‌కు రానున్న ప్రతినిధిబృందం వివరాలు వెల్లడికాలేదు. అలాగే ఇరాన్‌నుంచి కూడా అధికారిక ప్రకటన కూడా ఏదీ విడుదలకాలేదు. డీల్ కుదరని పక్షంలో ఏ దేశం చేయనంతగా నష్టం ఇరాన్‌కు అమెరికా కలుగచేస్తుందని ట్రంప్ మీడియాసమావేశంలోకూడా ప్రకటించారు. డీల్‌లో ఎక్కువ భాగం అంశాలతో ఇరాన్ ఇప్పటికే అంగీకరించిందని ట్రంప్ వెల్లడించారు. హార్మూజ్ జలసంధిని మూసివేసి ఇరాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

రోజుకు 500 మిలియన్‌డాలర్ల నష్టం ఇరాన్‌కు జలసంధి మూసివేతవల్ల ఎదురవుతోందని, అమెరికాకు ఎలాంటి నష్టంలేదని ప్రకటించారు. ఒప్పందానికి రాకుంటే నేనుఇక మంచివాడిగా ఉండబోనని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ ఒప్పందానికి వస్తే గడచిన 47 ఏళ్లలో ఇరాన్‌కు గత అమెరికా అధ్యక్షులు ఎవ్వరూ చేయనంతగా మద్దతు ఉంటుందని, ఇపుడు బంతి ఇరాన్‌కోర్టులోనే ఉందని ప్రకటించారు. ఈనెల 22వ తేదీతో రెండువారాల కాల్పుల విరమణ గడువు ముగుస్తుంది. మొదటి విడత జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదు. దీనితో ట్రంప్ రెండువారాల గడువు ఇచ్చారు. సోమవారం రాత్రికి అమెరికా ప్రతినిధిబృందం పాకిస్తాన్ చేరుకుంటుంది. చర్చలు జరగనున్న పాకిస్తాన్ సెరెనా హోటల్ వద్ద భారీ ఎత్తున బలగాలు ఇప్పటికే మొహరించాయి.

# నేను కోలుకుంటున్నాను, నా క్షేమాన్ని కోరిన వారందరికి ధన్యవాదాలు: పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాను క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. సర్జరీ విజయవంతమైన నేపథ్యంలో తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షి ంచిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతో పాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ, తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. “కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారు. వైద్యుల సూచన మేరకు, సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు“ అని చిరంజీవి పేర్కొన్నారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ, “ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను“ అని బదులిచ్చారు.

మరో అన్న జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. “మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైంది. ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దాం“ అని పోస్ట్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## తిరుమల సమాచారం



## తిరుమల భక్తుల సేవలో తిరునామధారణలో శ్రీవారి సేవకులు

తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: హైందవ సనాతన ధర్మంలో తిరునామాన్ని శుభసూచికంగా భావిస్తారు. తిరునామం సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రతీక. తిరునామాన్ని ధరించిన భక్తులకు భగవంతుడు మనకు తోడుగా, అండగా ఉన్నాడన్న భావన కలుగుతుంది. తిరుమలలో ఇలాంటి భక్తిసంప్రదాయాన్ని పెంచేందుకు టిటిడి భక్తులకు తిరునామధారణ చేయిస్తోంది. తిరునామంలో ఎర్రటికాంతిలా కనిపించే ఆకారం ఆత్మను సూచిస్తుంది. కొంత మంది భక్తులు భుజాలు, ఛాతిపైన, వీపుపై కింది భాగాన తిరునామం ధరిస్తారు. భక్తులు కనుబొమల మధ్య నుంచి నుదుటిపై వరకు ధరిస్తారు. తిరునామం ధరించినవారు శ్రీవేంకటేశ్వరుని సేవకులని సులువుగా గుర్తించవచ్చు. నుదుటన గల ఆగ్నేయచక్రంలో తిలకధారణ చేసుకుంటే చెడుదృష్టి పడకుండా ఉంటుందని భక్తుల నమ్మకం. తిరునామం కోసం నామకోపు, ఎర్రసింధూరం వినియోగిస్తున్నారు. తిరునామం పెట్టుకుంటే చలువ చేస్తుందని కూడా కొందరు భక్తుల అభిప్రాయం. తిరునామధారణ కోసం ప్రత్యేకంగా రాగితో తయారుచేసిన కప్పు, మూడు నామాల ముద్రను ఉపయోగిస్తారు. పవిత్రతకు ప్రతీకగా కనిపించే ఈ తిరునామం శ్రీవారి ముఖారవిందాన్ని మరింత తేజస్సుతో ఆవిష్కరిస్తూంటుంది.

**తిరునామ సేవ:** తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1లో ,ప్రత్యేక ప్రవేశ దర్శన ప్రవేశ మార్గం, శ్రీవాణి దర్శన ప్రవేశ మార్గం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 2లో సర్వదర్శనం భక్తులకు, అదేవిధంగా గొల్ల మండపం, రామ్ భగీచా3, బేడి ఆంజనేయస్వామి ఆలయం, కల్యాణకట్ట, సుపథం, వరాహస్వామివారి ఆలయం, నాలుగు మాడ వీధులు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, సప్తగిరి విశ్రాంతి గృహం, జీఎన్సీ, నందకం విశ్రాంతి గృహం, లేపాక్షి సర్కిల్, ఏటీజీహెచ్, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం పరిసర ప్రాంతాల్లో భక్తులకు తిరునామధారణ జరుగుతోంది. ఇందుకోసం రోజుకు రెండు షిఫ్టుల్లో దాదాపు 168 మంది శ్రీవారి సేవకులు సేవలందిస్తున్నారు. తిరునామం ధరించేందుకు భక్తులు ఎలాంటి పైకం చెల్లించాల్సిన అవసరం లేదు. శ్రీవారి సేవకుల ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్న తిరునామాన్ని ధరించి స్వామివారి కృపా, కటాక్షాలకు పాత్రులు కావాలని టిటిడి భక్తులకు విజ్ఞప్తి చేసింది.



## మే 15న 'వివన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' విడుదల

- శ్రీవారిని దర్శించుకున్న తమన్నా

తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి తొలిసారి నటిస్తున్న 'వివన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం మే 15న థియేటర్లలో విడుదల కానుందని సినీనటి తమన్నా తెలిపారు. ఈ చిత్రంతో బాటు శశాంక ఘోష్ దర్శకత్వంలో వస్తున్న "రాగిణి 3" చిత్రంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమాలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కూడా నటిస్తుండటం విశేషమన్నారు. ఆదివారం తిరుమలకు వచ్చిన తమన్నా సంప్రదాయ వస్త్రధారణలో ఆలయంలోనికి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. త్వరలో మంచి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నానని వెల్లడించింది. ఆలయంలోపల ఆమె స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఆలయం వెలుపల ఆమెతో బాటు భక్తులు ఫోటోలు తీసుకున్నారు. అలాగే మరో సినీనటి మానస వారణాసి శ్రీవారిని దర్శించుకుంది. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కలియుగ ప్రత్యక్షదైవం ఆశీస్సులందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి



తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కోరారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవలో ఆయన కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలకడంతో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి జస్టిస్ ఎన్.జయసూర్యకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అమ్మను తలపిస్తోన్న అన్న క్యాంటీన్ల సేవలు

- లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమం
- చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఇచ్చిన భువనేశ్వరి
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనం



విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్ల సేవలు ఎంతో మన్నన పొందాయని, లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయం అని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో ప్రభుత్వం గౌరవంగా పేదలకు భోజనం అందిస్తోందని అమె అన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు సిఎం క్యాంప్ కార్యాలయంలో చెక్‌ను అన్న క్యాంటీన్ సిఇఒకు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం అయిన ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో పూర్తి ఉచితంగా భోజనం అందించాలని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లకు విరాళం ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భువనేశ్వరి అన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతారణంలో అన్న క్యాంటీన్లలో పౌష్టికాహారం అందించడం గొప్ప విషయం అని ఆమె అభిప్రాయ పడ్డారు. రోజువారీ కూలీలు, పేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ది పొందుతున్నారని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. అన్న క్యాంటీన్లకు ఆర్థికంగా చేయూతనిచ్చి స్ఫూర్తి నింపేందుకు అంతా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే సంతృప్తి ఏముంటుందని వ్యాఖ్యానించిన భువనేశ్వరి..తాను పలు సందర్భాల్లో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కలిగిన సంతృప్తిని, ప్రజల స్పందనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా 12 ఏళ్లుగా ప్రతీ ఏటా తిరుమలలో అన్న ప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి, అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఈ ఏడాది మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానం అంటూ వ్యాఖ్యానించారు. తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి రూ.76 లక్షల విరాళం ఇచ్చిన తన సతీమణి భువనేశ్వరిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప కార్యక్రమంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. తిరుమలలో భక్తుల సహకారంతో 4 దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోంది. అలాగే ప్రముఖ దేవాలయాల్లోనూ అన్నదానం నిర్వహిస్తున్నాం. పేదలకు రూ.5 లకే కడుపునింపే అన్న క్యాంటీన్ సేవలను మరింత విస్తరించాలి. నాణ్యతను పాటించడంతో పాటు పవిత్రంగా, గౌరవంగా, పరిశుభ్రంగా ఆహారం అందించే ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలి. పుట్టిన రోజు, పెళ్లి రోజు సహా తమకు నచ్చిన రోజు భోజనాలకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలి. ఇదొక స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్‌ను సృష్టించాలి" అని చంద్రబాబు అన్నారు.



## కాళ్ళు బొబ్బలెక్కుతున్నాయి.. వేణుగోపాలస్వామీ!

- నిలువ నీడలేదు... చలువపందిళ్ళు కరువు

తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమల అంటేనే ముందుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి గుర్తుకు వస్తాడు. ఆతరువాత కొండపై స్థానిక ఆలయాలుగా విరాజిల్లుతున్న పాపవినాశనం మార్గంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఉంది. ఇక్కడకు భారీగానే భక్తులు స్వామివారి దర్శనార్థం వస్తుంటారు. ఈ ఆలయాన్ని హాథీరాంజీ మఠం నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. భక్తుల నుండి కానుకల రూపంలో హుండీకి ఆదాయం సమకూరుతూన్నా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంపై మఠం నిర్వాహకులు దృష్టి సారించలేదు. తిరుమలలో వేణుగోపాలస్వామి ఆలయానికి వస్తున్న భక్తులు ఆలయం ప్రవేశం చేయాలంటే అసలే ఇరుకైన నడకదారి మెట్లెక్కి వరుస క్రమంలో ముందుకు పోవాలంటే వేసవిలో మండుతున్న ఎండలకు అడుగు ముందుకు వేయలేకపోతున్నారు. పక్కకు నడవలేని పరిస్థితి. రెండువైపులా దుకాణాలు ముందుకు వచ్చిన స్థితిగా ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకంగా వేసవి చలువ పందిళ్ళు ఏర్పాటు చేయకపోవడంతో విచ్చేసిన భక్తులకు నిలువ నీడ లేకుండా ఉక్కపోతలు భరిస్తున్నారు. త్రాగు నీరు కుండలు ఏర్పాటు లేవు. దాహార్తిని తీర్చే మార్గం లేదని భక్తులు ఆగ్రహం చెందుతున్నారు. ఉచిత దర్శనం అమలు చేయకపోగా ప్రవేశం రుసుం తప్పనిసరి ఐదు రూపాయలు టిక్కెట్ ప్రతిఒక్కరూ కొని వెళుతున్నా సౌకర్యాలు శూన్యంగా మారిపోయాయి.

## సన్నిధిగొల్ల పేరుతో తప్పుడు ప్రచారం

- నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి

తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని స్థానిక ఆలయాలైన తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలోని అప్పలాయగుంటలో 'సన్నిధిగొల్ల' వివాదంపై అసత్య ప్రచారం చేయడం తగదని టిటిడి హెచ్చరించింది. ఆలయంలో లేని పదవిపై తప్పుడు కథనాలను భక్తులను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవ స్థానాలు విజ్ఞప్తి చేసింది. కె. వెంకటేష్ పద్మావతి హాస్పిటాలిటీ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ ద్వారా ఆరోగ్య విభాగంలో కాంట్రాక్ట్ వర్కర్‌గా మాత్రమే పని చేస్తూ ఉండేవారని, భక్తుల నుండి అతనిపై ఫిర్యాదులు అధికం కావడంతో సదరు కాంట్రాక్టర్ అతనిని ఉద్యోగం నుండి తొలగించా రని టిటిడి తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది వ్యక్తులు అసత్య ప్రచారం చేస్తూ, విజిలెన్స్ అధికారులు అతనిని నిర్బంధించారని, సదరు వ్యక్తిని తామే బయటకు తీసుకెళ్లామని, ఇది అవమానకరమని ఆరోపించడం పూర్తిగా అవాస్తవమని టిటిడి తెలిపింది. అవాస్తవాలను ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

## మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని వారికి తీరని అన్యాయం చేశారు

- కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ




విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళల ఆశలు, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ చిదిమేసిందని కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ విమర్శించారు. బిజెపి ఎపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలసి దేశ రాజధానిలో మీడియా సమావేశం నిర్వహించారు. బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ ఘోరమైన పాపం చేసిందని రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆగ్రహాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రుచి చూస్తాయన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి, పార్టీకి, ప్రాంతానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల హక్కులను కాంగ్రెస్ కాల రాసిందని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసనగా విజయవాడలో మహిళా ఆక్రోశ సభ నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రకటించారు.

## పవన్ త్వరగా కోలుకోవాలి: వైఎస్ జగన్

విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని మాజీ సీఎం జగన్ ఆకాంక్షించారు. ఎక్స్ వేదికగా ఆదివారం జగన్ చేసిన పోస్టులో పవన్ త్వరగా యాక్టివ్ కావాలని కోరారు. పవన్‌కు ఇటీవల సర్జరీ జరిగింది. ఈ నేపథ్యంలో పవన్ త్వరగా కోలుకోవాలంటూ వైసిపి అధినేత వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

## 28న తిరుచానూరు పద్మావతిదేవి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయంలో ఏప్రిల్ 30 నుండి మే 2వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. వసంతోత్సవాల సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 9.30 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా 28న కల్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## మహిళా బిల్లుకు విపక్షాలు మోకాలడ్డటం బాధాకరం

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన



విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా బిల్లుకు విపక్షాలు మోకాలడ్డటం బాధాకరమని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు. ఇండియా కూటమి భారత్‌లో ఉన్న మహిళలకు ద్రోహం చేసిందని సంధ్యారాణి తెలిపారు. మహిళా బిల్లు వీగిపోయేలా చేసి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. మహిళా నేతగా రూ.400 కోట్ల నిధులు తెప్పించుకుని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మా సంఖ్య మరింత పెరిగితే ఎంత అభివృద్ధి జరుగుతుందో ఊహించుకోవచ్చని మంత్రి సంధ్యారాణి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు ఇండియా కూటమి గట్టి గుణపాఠం చెబుతారన్నారు. మహిళలను అనేక సందర్భాల్లో కాంగ్రెస్ అణచివేతకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ అండ్ కంపెనీ మహిళా విరోధి అని మంత్రి అన్నారు. మహిళా బిల్లును అడ్డుకోవడమంటే వారి హక్కులను హరించడమేనని అభిప్రాయపడ్డారు. డీలిమిటేషన్‌ను అడ్డుకోవడం అంటే ఎస్సీ, ఎస్టీల ఎదుగుదలను ఆపడమేనని అన్నారు.

# నైపుణ్య శిక్షణ ఉంటే కొలువులకు కొదవలేదు

- మాతో కలిసి పని చేయండి
- సెంచూరియన్ వర్సిటీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డిఎన్ రావు




నెల్లిమర్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: యువతకు నైపుణ్యం ఉంటే ఉద్యోగాలకు కొదవలేదని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డిఎన్‌రావు అన్నారు. ఆదివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కౌశల్ సాది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డిగ్రీలపై ఆధారపడి లభించే ఉద్యోగాలు తగ్గిపోతున్నాయని, నైపుణ్యాల మీద ఆధారపడి ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతుందని అన్నారు. అందువల్ల యువత నిరాశ చెందకుండా ఏదో ఒక రంగంలో నైపుణ్య శిక్షణ పొందాలన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పదో తరగతి నుంచి ఇంజనీరింగ్ వరకు, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉద్దేశ్యం అన్నారు. రానున్న కాలంలో కూడా పరిశ్రమలకు అనుగుణంగా అవసరమైన శిక్షణను అందించేందుకు తాము 160 రకాల నైపుణ్య శిక్షణలను గుర్తించామన్నారు. డేటా సెంటర్ సబ్బవరంలో ఆర్సి మెటల్ తదితర కొత్త కొత్త పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. వీటన్నింటికీ ఏ ఏ రకాల నైపుణ్యమైన శిక్షణ అవసరమో తాము గుర్తించామని ఆయా రంగంలో యువతకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కలిగేలా తీర్చిదిద్దతామని భరోసా ఇచ్చారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ కోర్సులతోపాటు నైపుణ్య కోర్సులను కూడా అందిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, వైస్ ఛాన్సల్లర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ పల్లవి చేతుల మీదుగా పలువురికి కౌశల్ షాది ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు వివిధ రకాల కోర్సులు గురించి వివరించారు. ప్రొఫెసర్ ఎమ్.ఎల్.ఎన్. ఆచార్యులు, డాక్టర్ ఆర్ఎస్ వర్మ వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నేను ఏ తప్పు చేయలేదు.. కడిగిన ముత్యంలా వస్తా!

### 40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్

ఏలూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త బ్యూరో: తాను నిష్కళంకితుడననీ, హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తన పాత్ర ఏమీ లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారులో ఒక ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీకి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొన్న తరువాత ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ 40 రోజుల తర్వాత ఆదివారం మళ్ళీ ఏలూరులో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్ని తప్పని, డ్రగ్స్ కేసు విచారణలో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. కేసు ఇంకా విచారణ దశలోనే ఉన్నందున దానిపై ఎక్కువగా మాట్లాడలేనని, మీడియా సంయమనం పాటించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. తాను ఏ తప్పు చేయకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో మనస్థాపానికి గురయ్యాయని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. కష్టసమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుంచి మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతానని, ఏలూరు పార్లమెంటు అభివృద్ధికి అంకితమై పని చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, రోషన్ కుమార్, ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఇతర నేతలు ఎంపీ మహేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.

## భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలకు ఏర్పాట్లు



తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో మూడురోజులు జరిగే శ్రీ భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మూడు రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు సాహితీ సదస్సులు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

నేటి సాయంత్రం 5.30 గంటలకు తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి మంగళాశాసనాలతో మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం "శ్రీ రామానుజాచార్ల వైభవం"పై ఉపన్యాసం, తరువాత భక్తి సంగీత కార్యక్రమం జరుగుతుంది.

21న "శ్రీ రామానుజాచార్లు తిరుమల కైంకర్యము"పై ప్రసంగం, తరువాత హరికథ కార్యక్రమం ఉంటుంది.

22న "శ్రీ రామానుజాచార్లు గ్రంథములు"పై ఉపన్యాసం, అనంతరం భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించబడుతుంది.

# అంతరిక్ష నిపుణుల కోసం మేధోమథనం

- ఐఐటిలో ముగిసిన రెండు రోజుల రౌండ్ టేబుల్ సమావేశం




సమావేశంలో పాల్గొన్న ఐఐటి, ఇస్రో ప్రతినిధుల బృందం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: అంతరిక్ష నిపుణుల కోసం మేధోమథనం ఎంతో అవసరమని రెండు రోజుల పాటు సాగిన తిరుపతి ఐఐటి రెండు రోజుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఐఐటి, ఇస్రో ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఆదివారం సాయంత్రం మీడియా సమావేశంలో నిర్ణయాలను ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. ఐఐటీ తిరుపతి, మెహతా ఫ్యామిలీ ఫౌండేషన్ సహకారంతో, "భారతదేశ అంతరిక్ష కార్యబలాన్ని నిర్మించడం" అనే అంశంపై రెండు రోజుల రౌండ్ టేబులు సమావేశం విజయవంతంగా ముగించిందని వివరించారు. ఐఐటి తిరుపతిలోని స్పేస్ సైన్స్ ఇంజనీర్లతోపాటు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే తదుపరి తరం అంతరిక్ష నిపుణుల కోసం ఒక రోడ్ మ్యాప్‌ను రూపొందించడానికి మేధోమథనం చేయడా నికి ఇస్రో, రక్షణ అంతరిక్ష సంస్థ (డిఎస్ఏ), ప్రముఖ విద్యాసంస్థలు, అభివృద్ధి చెందుతున్న ప్రైవేట్ అంతరిక్ష రంగం నుండి నాయకుల బలమైన కూటమి ఒకచోట చేరిందన్నారు. అంతరిక్ష రంగంలో మానవ వనరుల నుండి పరిశోధన, వ్యవస్థాపకత వరకు భారతదేశానికి సాంకేతిక ప్రతిభావం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఐఐటి తిరుపతి డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్. సత్యనారాయణ, సంస్థ వ్యూహాత్మక భౌగోళిక స్థానం, అలాగే పలు రంగాలలో బలమైన సాంకేతిక పరిజ్ఞానం ఉండటం వంటివి. అంతరిక్ష విద్యారంగంలోకి ఐఐటి తిరుపతి సకాలంలో ప్రవేశించడానికి దోహదపడుతు న్నాయని వివరించారు. 'అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత, అనువర్తనాలలో ఒక అగ్రగామి పాఠశాలను అభివృద్ధి చేయడానికి, అలాగే భవిష్యత్ వ్యోమగా శిక్షణ ఇచ్చే కీలక కేంద్రంగా పనిచేయడానికి ఐఐటి తిరుపతికి ప్రత్యేకమైన స్థానం ఉంది." అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ఐఐఎస్టి ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఎన్. సురేష్ విచ్చేసి, సంస్థ కీలకమైన ప్రాధాన్యతా రంగాలపై తన లోతైన అంతర్దృష్టులను పంచుకున్నారు. మెహతా ఫ్యామిలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాహుల్ మెహతా, ఇస్రో శాస్త్రీయ కార్యదర్శి గణేష్ పిళ్ళై, అశోక చక్ర గ్రూప్ కెప్టెన్ శుభంశు శుక్లా, స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు నాగభరత్ డాకా. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం డైరెక్టర్ ఇ.ఎస్. పద్మకుమార్, యు.ఆర్.రావు శాటిలైట్ సెంటర్ ప్రతినిధి ఎం. శంకరన్, మిధాని సిఎండి ఎస్.వి.ఎస్. నారాయణ మూర్తి, మెహతా ఫ్యామిలీ ఫౌండేషన్ గ్లోబల్ డైరెక్టర్ నవీన్ ఝా తదితరులు పాల్గొని, తమ అనుభవాలను పంచుకున్నారు.

వార్త

> ఆనందం అనేది ఎక్కడి నుంచో మనస్సులోకి రాదు. మనస్సులోనే పుట్టి వికసించి బయటకు వస్తుంది. అది మన చేతుల్లోనే ఉంది.
>
> న- ఎమర్సన్

# ఇంకా అందని ద్రాక్షేనా?

భారత ప్రజాస్వామ్య చరిత్రలో నేడు ఒక చిత్ర విచిత్రమైన అధ్యాయం నమోదైంది. మూడు దశాబ్దాలుగా అనేక మలుపులు తిరిగినమహిళా రిజర్వేషన్ బిల్లు మరోసారి భంగపాటుకు గురైంది. ఈసారి ఈ బిల్లుపై మూకుమ్మడి సానుకూలత ఉన్నా విశ్వాసంలో వీగిపోయింది. ఈ బిల్లును డీలిమిటేషన్ బిల్లుతో ముడిపెట్టినందునే శుక్రవారం నాటి సభలో తగిన ఓట్లు పడలేదు. విడివిడిగా ప్రవేశపెట్టి ఉంటే దేని జాతకం ఏమిటో విడివిడిగా తేలిపోయేది. మోడీసర్కారు హయాంలో ఓ బిల్లు సభలో వీగిపోవడం ఇదేతొలిసారి. మహిళా బిల్లు పట్ల ఆది నుంచీ సానుకూల వైఖరి కన బరుస్తున్న కాంగ్రెస్ తదితర పక్షాలు మద్దతు పలికి ఉండేవారు. అదే విషయం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వంటి అగ్ర నేతలు ముందుగానే చెప్పినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ , కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వంటి నేతలు పెడచెవిన పెట్టడంతో విపక్షాలు తమ పంథాను ఓటింగ్‌లోనే స్పష్టంగా చాటుకున్నాయి. ఎలాంటి రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గాలన్నా విపక్షాల మద్దతు అవసరమేనన్నది దీనితో తేలిపోయింది. చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. 2023 పార్లమెంటు ఆమోదించిన 106వ రాజ్యాంగ సవరణ చట్టానికి అనగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు ధోకా ఉండదు. ఈ పరిస్థితుల్లో ఆనాటి బిల్లును అమలు చేస్తే తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరం ఉండబోదని ఏఐసిసి అధ్యక్షుని హోదాలో రాహుల్ గాంధీ అన్నారు.నియోజక వర్గాల పునర్విభజన బిల్లు 2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు 2026, రాజ్యాంగ 131వ సవరణ బిల్లులను కలిపి ఆమోదించేందుకు 'రూల్ -66' ను పక్కన పెట్టడంతో చిక్కొచ్చిపడింది. విపక్షాల వ్యతిరేకత అంతా డీలిమిటేషన్ బిల్లు మీదనే. ఈ బిల్లు విజయవంతమైతే దాని పర్యవసానంగా దక్షిణాది రాష్ట్రాలలో అసెంబ్లీ, లోకసభ స్థానాలు మొత్తం మీద చూసుకుంటే జనాభా నిష్పత్తిలో తగ్గిపోతాయని, ఆ కారణం చేతనే తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ ఆ బిల్లుపై పూర్తి వ్యతిరేకత వ్యక్తం చేసింది. దక్షిణాది వారిపై చిన్న చూపు కారణంగా ఆ బిల్లును వ్యతిరేకిం చాలని డిఎంకె ఇతరత్ర విపక్షాల మద్దతు కోసం ప్రయ త్నించింది. వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో మహిళా సాధికారతకు తాము మాత్రమే పట్టం కట్టగలమని చెప్పి మహిళా ఓటర్లను ఆకట్టుకు నేందుకు ఉన్నట్టుండి ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారని విపక్షాలు సైతం విమర్శించాయి. భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ బిల్లులపై సాను కూల వైఖరి తెచ్చేందుకు చేయని ప్రయత్నం లేదు. ఆఖరికి ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మ ప్రబోధం మేరకు తాము పెట్టేబిల్లులను గట్టెక్కించాలని సభ్యులనుకోరారు. ఒకవేళ ఈబిల్లులు ఓడిపోయినా మహిళా బిల్లుపై విపక్షాలకు ఆసక్తి లేదని చెప్పుకునే పరిస్థితుంటుంది. ఇప్పుడు అదే జరిగింది. బిల్లుల ఓటమికి కారణాలు ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఎవరివైఖరితో వారు ప్రచారం చేసుకోవీలుంది. నిజానికి ఈ బిల్లులు రెండూ నెగ్గాలంటే 352 ఓట్లు అవసరం. ఓటింగ్‌లో పాల్గొన్న మొత్తం సభ్యులు 528 మంది కాగా 298 మంది అనుకూలంగా, 230 మంది వ్యతిరేకిస్తూ ఓట్లు వేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు మూడింట రెండు వంతులు ఓట్లు రాకపోయే సరికి మహిళా బిల్లుకు అనుబంధంగా ఉన్న రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లు జతచేయకుండా ఉంటేమహిళా రిజర్వేషన్ బిల్లు గెలిచేది. దీనితో మరో రెండు బిల్లులను ఉపసంహరించుకున్నారు. డీలిమి టేషన్ బిల్లు 2026ను తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ ఇంతకు ముందే ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ మేరకు తమ వైపునఉండే పక్షాల సభ్యులను హాజరు పరచడంలో విపక్ష కూటమి సఫలీకృతమైంది. ఒకవేళ మహిళా రిజర్వేషన్ చట్టంగా పిలువబడే 'నారీ శక్తి వందన అధినియం'ను పలు సవరణలతో 2029 నాటికిఅమలులోకి వచ్చి ఉండేది. నియోజక వర్గాల పునర్విభజన ద్వారా మరికొందరు మహిళలకు సీట్లు కేటాయించే అవకాశం ఏర్పడి ఉండేది. విడివిడిగా రెండు వేర్వేరు సమయాల్లో అవి నెగ్గినా మహిళా లోకానికి మంచి అవకాశమే. కానీ తొలి అడుగే సరిగ్గా పడకపోవడం విచారకరం. 2023 లోనే రాజ్యాంగంలో ఆర్టికల్ 334( ఎ)పొందుపరిచారు. అప్పుడు ఆ బిల్లును అదే రూపంలో ప్రవేశపెట్టి ఉంటే తాము మద్దతునిస్తామని ఒక దశలో ఇండియా కూటమి నేతలు అభిప్రాయపడ్డారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు 2026 విషయంలోనూ ప్రభుత్వం రాజకీయ నిర్ణయాలుతీసుకునే అవకాశం ఉన్నందున దక్షిణాది,ఈశాన్య రాష్ట్రాల వారికి అన్యాయం జరుగుతుందని ఆది నుంచీ ఆరోపిస్తున్న స్థితిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానంపై స్పష్టత లోపించింది. దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసు కుని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించినా డీలిమిటేషన్ కమిటీ నివేదిక వచ్చే వరకు ఈ బిల్లు లోగుట్టు తెలియదు.అందుకే విపక్షాలు అన్ని రాష్ట్రాలలో 50శాతం సీట్లు పెంచుతామని బిల్లులో పెడితే ఇండియా బ్లాక్ పక్షాలు అంగీకరించి ఉండేవి. రాజకీయ పరంగా చర్చనీయాంశమైన డీలిమిటేషన్ చట్ట సవరణలో ఉన్న అస్పష్టత కారణంగా నేటి సభలో బిల్లులు వీగిపోయాయి. పునర్విభజన ప్రస్తావన లేకుండా ఇప్పుడున్న 543 సీట్లకే పరిమితం చేసి

> విజయానికి రెండు ప్రధాన సూత్రాలున్నాయి. ఆచరణకు ముందు ఆలోచించాలి. ఆ తరువాత ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో ఆచరణలో పెట్టాలి.



రవీంద్రనాథ్ ఠాగూర్

> మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# సాంకేతిక దర్యాప్తుతోనే నేరాలకు అదుపు!

**ఈ ఫేక్ యాప్‌లను అరికట్టడానికి స్మార్ట్‌ఫోన్ల తయారీదారులే కొన్ని సాంకేతిక చర్యలు తీసుకోవచ్చు. ఫైనాన్షియల్ యాప్స్‌ను టెస్ట్ చేసే విషయంలో ఒరాకిల్ సాండ్ బాక్స్ ద్వారా సెక్యూర్ అప్లికేషన్‌ను స్మార్ట్ ఫోన్లు తయారు చేసేవారు కొనుగొనటానికి ఒక ప్రొసీజర్‌ను ఫోన్లలోనే ప్రవేశపెట్టడంతో ఇలాంటి యాప్స్ వాడకం చేయలేకపోవడం వల్ల ఫేక్ యాప్స్ నిష్క్రమిస్తాయి. ఇది ఎంతవరకు సాధ్యపడుతుందో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు చెప్పటం కష్టం కానీ ఇలాంటి సెక్యూర్ చర్యల ద్వారా ఫేక్ యాప్స్ మోసాలు తగ్గే అవకాశం ఉంది. కొత్త చట్టాలు ఇలాంటి నేరాలు అరికట్టడానికి చేయటంతోపాటు కఠిన శిక్షలు అమలుపరిస్తే యంత్రణకు అవకాశం ఉంది.**



రావులపాటి సీతారాం రావు

మనదేశంలోనే మోసగాళ్లకు కొదవ లేదనుకుంటే, పక్క దేశాల నుంచో,ఇక్కడకు వచ్చి అమాయకులను, విద్యావంతులను, చాలా తెలివిగలవారమని చెప్పుకొనే వారిని కూడా తలలు వంచుకొనే రీతిలో మోసాలుచేసి, ధనికులవుతూ, చిద్విలాసంగా పబ్బం గడుపుకుంటున్నారు. పరువు పోవటం మాట అటుంచి, ఒక్క క్షణంలో సంపాదించిన డబ్బంతా పోగొట్టుకొని లక్షాధికారులు భిక్షాధికారులుగా మారుతున్నారు. ఇలాంటి మోసాలకు రకరకాల పేర్లు వాడుకలో ఉన్నాయి. సైబర్ మోసాలన్న పేరు విరివిగా ఈమధ్యకాలంలో వినపడుతున్నది. సైబర్‌మోసాలు అత్యంత లాఘవంగా నైపుణ్యం ఉట్టిపడేలా చేసి, ప్రభుత్వాలనూ పోలీసు వారిని కూడా బురిడీలు కొట్టించి కొంత కాలం ఎదురులేని రీతిలో ఈ నేరస్థులు రాజ్యాలు ఏలారు. ఇప్పుడిప్పుడే వీరి బండారాలు బయటపడి, చాలా మంది నేరస్థులు ఇక్కడా, ఇతర దేశాలలో జైళ్ల పాలయ్యారు. కొంతలో కొంత తగ్గుముఖం పట్టడంతో మరో రకమైన నేరం ముందుకొచ్చింది. తెలివైన మోసగాళ్లు, మోస ప్రక్రియను సాధికారికంగా పరిపూర్ణ స్థాయికి తీసుకొనిపోయి డిజిటల్ నేరాలు చేయటంలో పరిణితి సాధించారు. పోలీసులు కూడా ఉలిక్కి పడే రీతిలో 'డిజిటల్ అరెస్టులు' ఆన్‌లైన్‌లోనూ, వాట్సాప్‌ల్లోనూ తలపెట్టి ఔరా! ఇలాంటి అరెస్టు గురించి మా మాన్యువల్స్‌లో కూడా లేదే అని చట్టాలను అమలు చేసే వారిని కోర్టులను కూడా ముక్కు మీద వేలేసుకొనేట్లు చేశారు. ఈ నేరస్థుల గొప్పతనం వీడియోల్లో ప్రత్యక్షంగా పోలీసు స్టేషన్లు, కోర్టులూ, ఇన్‌కంటాక్స్, సిబిఐ అధికారులను చూపించి బ్యాంకుల నుంచి తమ ఖాతాల్లోకి, బాధితులను బెదరించి, భయపెట్టి, డబ్బును పైసా కూడా అకౌంట్లలో మిగలనివ్వకుండా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని ఆ ఖాతా మిథ్యగా నాటకాలు ఆడి తప్పించుకోవటం! ఈ నేరాలు కూడా కొంతకాలం జరిగి ప్రస్తుతం ప్రభుత్వ చర్యల వల్ల నియంత్రణలోకి వచ్చిన దాఖలాలు ఉన్నాయి. షేర్లు, లాభాలు, చిన్న మొత్తాలలో మీ ఖాతాల్లో చూపించి ఆ పేరిట షేర్లలాభాలు వచ్చాయని పెద్దమొత్తాలు మిస్మరైజ్ చేసి నొక్కేయటం ఇదీ ఒక రకమైన సైబర్ నేరంగా చాలా మందిని దివాలా తీయించింది. ప్రస్తుతం బహుళ సంఖ్యలో లోన్ యాప్స్‌తో జరిగే సైబర్ నేరాలు విస్తృత స్థాయిలో ప్రచారంలోకి వచ్చాయి. పోలీసులకు మరో వినూత్న ప్రక్రియను 'లోన్‌యాప్స్' సైబర్ మోసంగా మార్చి నేరస్థులు బాధితులకు దగ్గర నుంచి డబ్బు గుంజి చట్టానికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతుండటం! ఈ కొత్త సైబర్ నేర ప్రక్రియను గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కేరళం రాష్ట్రంలోనే నాలుగు నెలల కాలంలో తిరువనంతపురం రూరల్ పోలీసు లిమిట్స్ లో 35 నేరాలు నమోదు అయ్యాయి. నితిన్‌రాజ్ అనే డెంటల్ స్టూడెంట్ (కొననూర్) అయిదు అంతస్తుల బిల్డింగ్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకోటానికి కారణం ఒక యాప్ ద్వారా తీసుకున్న అప్పును తీర్చేవిషయంలో ఒత్తిడిని(అప్పు యాప్ ద్వారా వచ్చిన వారు) భరించలేకనే ఇలాంటివి మన తెలుగు రాష్ట్రాలలో కూడా వెలుగులోకి వచ్చాయి. యాప్స్‌



ను ఒకసారి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుంటే కంటాక్ట్‌లిస్ట్‌లు, ఫొటోగ్యాలరీలు, జిపియస్ డాటా, ఫోన్‌దారుడి ఫోన్ నుంచి సంగ్రహిస్తారు. ఆ డాటాను సర్వర్స్‌కు ఎగుమతి చేస్తారు. ఎక్కువగా ఉత్తరదేశంలో ఈ నేరస్థుల డాటా చిక్కటం జరుగుతుందని ఇప్పటి వరకు ఇలాంటి నేరాల్లో చేసిన దర్యాప్తులో తేలింది. ఈ డాటా సర్వర్స్ ద్వారా ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతున్న దాఖలాలు ఉన్నాయి. పొరపాటున రిపేమెంట్ (అప్పు యాప్ ద్వారా తీసుకున్న తర్వాత) ఆలస్యం అవుతే ఇక మొదలవుతుంది. అప్పు తీసుకున్న వాడికి నరకయాతన! ఆ వేధింపులను మామూలు వ్యక్తే కాదు అనుభవజ్ఞుడైనా భరించటం కష్టం. భయంకరంగా తిట్టడం మొదలెట్టారు. తీసుకున్న వాడినే కాదు ఫోన్ లిస్టులో ఉన్న ప్రతి వారికి ఫోన్ చేసి, చెప్పకూడని విషయాలు కూడా చెప్పటానికి ప్రయత్నించి, అప్పు తీసుకున్న వాడి జీవితాన్ని బజారులో పడేస్తారు. పరువు పోయిన ఆ అప్పు తీసుకున్న వ్యక్తి ముఖం చూపించలేక ఆత్మహత్యే శరణ్యమనుకుంటాడు. ఇలాంటి కేసుల్లో ఈ విషయాలు ఎక్కువగా పోలీసుల దర్యాప్తులో తెలుస్తున్నాయి. పర్సనల్‌గా తెలియక హామీ ఉన్న వ్యక్తులను కూడా ఈ నరకయాతనను తప్పించుకోలేరు. దానితో అప్పు తీసుకున్న వ్యక్తిపై భరించలేనంత ఒత్తిడి పెరుగుతుంది. అప్పు తీర్చటానికి మార్గం లేక ప్రాణాలు తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కువగా చిన్న చిన్న అవసరాలకు విద్యార్థులు ఇలాంటి యాప్‌ల్లో అప్పులు తీసుకొని బాధలు భరించక తప్పటం లేదు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా డిజిటల్ లెండింగ్ గైడ్‌లైన్స్ ఇచ్చినా పాటించే వారు ఎక్కువగాలేరు. ప్రిడేటెడ్ యాప్స్,రెగ్యులేటెడ్ స్టేటస్ లేకుండానే అప్పులు ఇస్తున్నాయి. నాన్ బ్యాంకింగ్‌లో ఫైనాన్షియల్ కంపెనీలలో పార్టనర్ షిప్ ఉందని ఈ యాప్‌ల నిర్వాహకులు ఫేక్ సమాచారంతో ఫండ్స్‌ను అందుబాటులోకి తెస్తారు. ఈ ఫేక్ యాప్స్ మోసాలలో చిక్కుకొని బయట పడటం కష్టంగా బాధితులు భావించటంతో విపరీత పరిణామాలు సంభవిస్తున్నాయి. ఈ ఫేక్ యాప్‌లను అరికట్టడానికి స్మార్ట్‌ఫోన్ల తయారీదారులే కొన్ని సాంకేతిక చర్యలు తీసుకోవచ్చు. ఫైనాన్షియల్ యాప్స్‌ను టెస్ట్‌చేసే విషయంలో ఒరాకిల్ సాండ్ బాక్స్ ద్వారా సెక్యూర్ అప్లికేషన్‌ను స్మార్ట్ ఫోన్లు తయారు చేసేవారు కొనుగొనటానికి ఒక ప్రొసీజర్‌ను ఫోన్లలోనే ప్రవేశపెట్టడంతో ఇలాంటి యాప్స్ వాడకం చేయలేకపోవడం వల్ల ఫేక్‌యాప్స్ నిష్క్రమిస్తాయి. ఇది ఎంతవరకు సాధ్యపడుతుందో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు చెప్పటం కష్టం కానీ ఇలాంటి సెక్యూర్ చర్యల ద్వారా ఫేక్ యాప్స్‌మోసాలు తగ్గే అవకాశం ఉంది. కొత్త చట్టాలు ఇలాంటి నేరాలు అరికట్టడానికి చేయటంతోపాటు కఠిన శిక్షలు అమలు పరిస్తే నియంత్రణకు అవకాశం ఉంది. ఒక్కొకప్పుడు యాప్స్ కనుగొని తొలగించటం జరిగితే మరో పేరుతో ఇలాంటి యాప్స్ పుట్టు కొస్తున్నాయి. అన్ని ఆర్థిక యాప్స్ ఎన్‌క్రిప్ట్ కాబడినవని సర్టిఫికేట్ పొందాలని రిజర్వు బ్యాంకు నిబంధన చేస్తే వెలు గులోకి వచ్చిన ఫేక్ ఆర్థిక యాప్‌లను బ్లాక్‌లిస్ట్ చేస్తే కొంతమేర ఇలాంటి సైబర్‌నేరాలు అరికట్టవచ్చు. ఈ నేర పరిధిని నియంత్రించటానికి పోలీసులు మాత్రమే చేయగలరు అన్న విశ్వాసాన్ని ప్రక్కన పెట్టి, సాంకేతిక నిపుణులు, సైబర్ క్రైమ్‌ను పసిగట్టే నాలెడ్జి ఉన్న వారితోపాటు పోలీసులు దర్యాప్తు చేయడానికి తగుశిక్షణ ఉండక తప్పదు. నేరాలూ, నేరస్థులు,కొత్త పద్ధతులతో విరాజిల్లుతూ పరిధిని విస్తృత పరుచుకుంటుంటే ప్రభుత్వాలు, పోలీసులూ నిపుణులూ నైపుణ్యతను పెంపొందించుకొని ఒక అడుగు నేరస్థులకంటే ముందే వేయక తప్పదు.

# పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న అపార్ట్‌మెంట్లు

నల్ల రవి కుమార్

నేటి ఆధునిక కాలంలో ఆకాశమే హద్దుగా ఎదుగుతున్న కాంక్రీటు వనాలు నగరాల స్వరూపాన్ని మార్చేస్తున్నాయి. అభివృద్ధికి చిహ్నాలుగా పిలవబడే ఈ హైరైజ్ అపార్ట్మెంట్లు నిజానికి ఒక అందమైన అబద్ధం లాంటివి. మెరిసే గాజు కిటికీలు, ఎత్తు నుంచి కనిపించే దృశ్యాలు ఆకర్షణీయంగా అనిపించినా, వాటి వెనుక దాగి ఉన్న పర్యావరణ విధ్వంసం, జీవనశైలి సంక్షోభం, ఆర్థిక అస్థిరతను మనం గమనించాల్సి ఉంది. పర్యావరణ కోణంలో చూస్తే, ఈ ఆకాశహర్మ్యాలు భూమిపై విపరీతమైన భారాన్ని మోపుతున్నాయి. ఒక సాధారణ ఐదు అంతస్తుల భవనంతో పోలిస్తే, హైరైజ్ నిర్మాణాలకు వాడే సిమెంట్, స్టీల్ గ్లాస్ పరిమాణం అత్యధికం. ఈ పదార్థాల తయారీలో వెలువడే కార్బన్ ఉద్గారాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా, గాజు గోడల వల్ల ఉత్పన్నమయ్యే వేడిని తగ్గించడానికి వాడే భారీ ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు నగరాల్లో 'హీట్ ఐలాండ్' ప్రభావాన్ని పెంచుతున్నాయి. గాలి, వెలుతురు కోసం ప్రకృతిపై కాకుండా కేవలం విద్యుత్ యంత్రాలపైనే ఆధారపడటం వల్ల ఇవి ఇంధన భక్షక కేంద్రాలుగా మారుతున్నాయి. జీవనశైలి పరంగా చూస్తే, ఈ ఎత్తైన భవనాలు మనుషుల మధ్య సామాజిక దూరాన్ని పెంచుతున్నాయి. నేలకు దూరంగా, పదుల అంతస్తుల పైన నివసించే వారిలో ఒంటరితనం, మానసిక ఒత్తిడి పెరుగుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కింద ఉన్న పచ్చదనాన్ని చూడాలన్నా, కాసేపు మట్టిలో నడవాలన్నా లిఫ్టుల మీద ఆధారపడాల్సిందే. అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా అగ్నిప్రమాదాలు లేదా భూకంపాలు సంభవించినప్పుడు ఈ భవనాల నుండి ప్రాణరక్షణ పొందడం అత్యంత కఠినమైన సవాళ్లు. పిల్లలకు ఆడుకోవడానికి కావాల్సిన



సహజమైన వాతావరణం, వృద్ధులకు అవసరమైన కమ్యూనిటీ స్పేస్ ఇక్కడ కేవలం కృత్రిమంగానే కనిపిస్తాయి.ఆర్థిక విశ్లేషణ కూడా ఈ హైరైజ్ సంస్కృతికి వ్యతిరేకమైన ఫలితాలనే ఇస్తుంది. భవనం ఎత్తు పెరిగేకొద్దీ దాని నిర్వహణ ఖర్చులు భారీగా పెరుగుతాయి. లిఫ్టుల నిర్వహణ, నీటిని పైకి పంపింగ్ చేయడం, నిరంతర విద్యుత్ సరఫరా కోసం చేసే ఖర్చు మధ్యతరగతి జీవికి పెనుభారంగా మారుతుంది. కాలక్రమేణా భవనం పాతబడే కొద్దీ దాని మరమ్మత్తులు చేయడం అసాధ్యంగా మారుతుంది. పునర్నిర్మాణం విషయానికి వస్తే, వందల కుటుంబాలు ఉండే ఒకే టవర్ను కూలగొట్టి మళ్ళీ కట్టడం అనేది ఆర్థికంగా, సాంకేతికంగా ఒక పీడకలగా మారుతుంది.భారతదేశం వంటి అధిక జనాభా గల దేశాల్లో భూమి కొరత ఉందనే సాకుతో హైరైజ్ భవనాలను సమర్థిస్తుంటారు. కానీ నిజానికి, పటిష్టమైన ప్రణాళిక ఉంటే 5 లేదా 6 అంతస్తుల భవనాలే అత్యంత సమర్థవంతమైనవి. వీటివల్ల జనసాంద్రతను క్రమబద్ధీకరించవచ్చు, అదే సమయంలో ప్రజలకు నేలతో అనుబంధాన్ని, తక్కువ ఖర్చుతో కూడిన నివాసాన్ని అందించవచ్చు. అల్ప,మధ్య ఆదాయ వర్గాలకు ఇవి ఆర్థికంగా అందుబాటులో ఉండటమే కాకుండా, పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తాయి. మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలపై కూడా భారం తక్కువగా ఉంటుంది. అభివృద్ధి అంటే కేవలం ఆకాశాన్ని తాకడం కాదు, నేలకు హత్తుకుని జీవించడం. మనం నిర్మించుకునే ఇళ్లు కేవలం తలదాచుకునే గూళ్లు మాత్రమే కాదు, అవి రేపటి తరానికి మనం అందించే ఆరోగ్యకరమైన వాతావరణానికి పునాదులు కావాలి. ఈ క్రమంలో హైరైజ్ వ్యామోహం నుండి బయటపడి, సుస్థిరమైన, మానవీయమైన తక్కువ అంతస్తుల నిర్మాణాల వైపు అడుగులు వేయడమే వివేకవంతమైన చర్య. మన నగరాలు కాంక్రీటు అడవుల్లాకాకుండా, ప్రాణవాయువునిచ్చే పచ్చని ఒడుల్లా ఉండాలంటే విధాన కర్తలు తమ ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి.

# పాలనా వ్యవస్థలో కొరవడిన నైతికత, పారదర్శకత!

ముద్దం నరసింహా స్వామి

భారతదేశం ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న దేశాల జాబితాలో ముందంజలో ఉన్నప్పటికీ, సామాన్య ప్రజల జీవితాల్లో అదే స్థాయిలో నాణ్యతా మార్పు కనిపించకపోవడం ఒక పెద్ద విరుద్ధావస్థగా నిలుస్తోంది. జీడీపీ పెరుగుతోంది, స్టార్టప్స్ పెరుగుతున్నాయి, అంతరిక్ష సాంకేతికతలో దేశం కొత్త రికార్డులు సృష్టిస్తోంది, ప్రపంచ వేదికలపై భారత్ ప్రభావం పెరుగుతోంది. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరత, పట్టణాల్లో అసమానతలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, సేవల ఆలస్యం వంటి సమస్యలు ఇంకా ప్రజల దైనందిన జీవితాలను కష్టతరం చేస్తున్నాయి. ఈ విరుద్ధతకు ప్రధాన కారణాలపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తన స్వీయ అనుభవాల గ్రంథం ఏ ప్రామిస్డ్ లాండ్‌లో చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. స్థానిక అధికార యంత్రాంగంలోని అవినీతి, మార్పుకు ప్రతిఘటించే సంకుచిత బ్యూరోక్రసీ భారత ప్రగతికి అడ్డంకిగా మారిందని ఆయన విశ్లేషించారు. నిజానికి ఈ వ్యాఖ్యలు కేవలం ఒక విదేశీ నాయకుడి అభిప్రాయంగా మాత్రమే కాకుండా, భారతీయ సమాజంలో చాలామంది అనుభవిస్తున్న వాస్తవ పరిస్థితుల ప్రతిబింబంగా కూడా కనిపిస్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సేవకులుగా ఉండాలి. కానీ చాలా సందర్భాల్లో అదే యంత్రాంగం ప్రజలకు భయానకంగా మారుతోంది. సాధారణ సర్టిఫికేట్ పొందాలన్నా, భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా, పింఛను పొందాలన్నా లేదా సంక్షేమ పథకాల ప్రయోజనం పొందాలన్నా అనవసరమైన ఆలస్యం, మధ్యవర్తులజోక్యం, లంచాల ఒత్తిడి వంటి సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితులు ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసాన్ని తగ్గిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ కర్మయోగి' వంటి కార్యక్రమాలు ఒక సానుకూల ప్రారంభంగా చెప్పవచ్చు. 'నాగరిక్ దేవోభవ' అనే భావనను ముందుకు తీసుకువస్తూ ప్రజలను కేంద్రంగా పెట్టుకున్న పాలనా సంస్కృతిని అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యతగా ఆయన పేర్కొనడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన సందేశంగా భావించాలి. అయితే ఈ పిలుపు కేవలం ప్రసంగాల్లోనే కాకుండా కార్యాచరణలో కూడా ప్రతిఫలిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఒక హోదా మాత్రమే కాదు, ఒక బాధ్యత. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన డబ్బుతో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించబడుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే సంవత్సరానికి లక్షల కోట్ల రూపాయలను జీతాల రూపంలో ఖర్చు చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం కూడా భారీ మొత్తాన్ని జీతభత్యాల కోసం కేటా



యిస్తోంది. ఈ మొత్తమంతా ప్రజల కష్టార్జిత సంపాదన నుంచే వస్తోంది. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించడం అనివార్యం. ఇప్పటికే సుప్రీంకోర్టుకూడా ప్రభుత్వసేవలో కొనసాగేవారు నిజాయితీ, విశ్వసనీయత, చిత్తశుద్ధి కలిగినవారే కావాలని స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ వ్యవస్థలో ఇంకా అవినీతి, నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం కొనసాగుతుండటం ఆందోళనకరం. కొన్ని సందర్భాల్లో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ల డానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజాస్వా మ్య వ్యవస్థకు మంచిది కాదు. అవినీతి అనే సమస్యకేవలం ఆర్థిక నష్టాన్ని మాత్రమే కలిగించదు.అది సమాజంలో అస మానతలను పెంచుతుంది. న్యాయం పొందే అవకాశాలను తగ్గిస్తుంది. నిజాయతీగా జీవించే వారిని నిరుత్సాహపరు స్తుంది. లంచం ఇవ్వగలిగినవారికి మాత్రమే సేవలు అందే పరిస్థితి ఏర్పడితే ప్రజాస్వామ్య వ్యవస్థ మూలసూత్రాలే దెబ్బతింటాయి. సామాన్య ప్రజలు ప్రభుత్వాన్ని తమదిగా భావించే భావన క్రమంగా తగ్గిపోతుంది. ఇంకా ఒక ముఖ్యమైన సమస్య వ్యవస్థలో ఉన్న నైపుణ్యాల లోపం. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతోంది. కానీ ప్రభుత్వ వ్యవస్థలో చాలా చోట్ల ఇప్పటికీ పాత విధానాలే కొనసాగుతున్నాయి. డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ వాటి అమలు సమర్థవంతంగా జరగడంలేదు. శిక్షణా కార్యక్రమాలు సరైన స్థాయిలో లేకపోవడంవల్లఉద్యోగుల పనితీరు మెరుగుపడటం లేదు. 'మిషన్ కర్మయోగి' వంటి కార్యక్రమాల ద్వారా ఈలోటును పూరించాల్సిన అవసరం ఉంది. పాలనా వ్యవస్థలో పారదర్శకత పెరగాలంటే టెక్నాలజీ వినియోగం కీలకం. ఆన్‌లైన్ సేవలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, సోషల్ ఆడిట్ వ్యవస్థలు వంటి చర్యలు అవినీతిని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే టెక్నాలజీ ఒక్కటే సరిపోదు. ఉద్యోగుల మనస్తత్వంలో మార్పురావాలి. ప్రజలను కస్టమర్లుగా కాకుండా భాగస్వాములుగా చూడాలి. ప్రజలసమస్యలను పరిష్కరించడం ఒక బాధ్యతగా భావించాలి.ప్రభుత్వ యంత్రాంగంలోసంస్కరణలు తీసుకురావాలంటే నియామకాల నుంచి పదోన్నతుల వరకు ప్రతి చోటా పారదర్శకత ఉండాలి. పనితీరును ఆధారంగా చేసుకుని ప్రోత్సాహకాలు ఇవ్వాలి. నిర్లక్ష్యంగా పనిచేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిజాయితీగా పనిచేసే ఉద్యోగులను ప్రోత్సహించాలి.వారి సేవలను గుర్తించి గౌరవించాలి.ప్రజల భాగస్వామ్యం కూడా పాలనాసంస్కరణల్లో కీలకపాత్ర పోషిస్తుంది. సోషల్ మీడియా, ప్రజావేదికలు, గ్రామసభలు వంటి మార్గాల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం కల్పించాలి. ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజల సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. భారతదేశం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించాలంటే కేవలం ఆర్థిక వృద్ధిసరిపోదు. పాలనా వ్యవస్థలో నైతికత,పారదర్శకత, సమర్థత కూడాపెరగాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. ప్రభుత్వ సేవలువేగంగా, నాణ్యంగా అందాలి.అప్పుడేప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుంటారు. దేశఅభివృద్ధిలో భాగస్వాములుగా ముందుకు వస్తారు. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాలనావ్యవస్థలో మార్పు అవసరం. అవినీతిని నిర్మూలించడం, నైపుణ్యాలను పెంపొందించడం,ప్రజల పట్ల గౌరవంతో వ్యవహరించడం వంటి అంశాలు అమలు లోకి వస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజా స్వామ్యంలో ప్రజలే ప్రభువులు అన్నసూత్రాన్ని కార్యరూపం లోకి తీసుకురావడం ప్రభుత్వ

# ప్రజావాక్కు



## మతోన్మాద పార్టీలకు గుణపాఠం

ఈరోజు పార్లమెంటులో 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కారకులకు అభినందనలు.డీలిమిటేషన్ వలన ప్రయోజనం లేదని తెలిసిపోయింది.పార్లమెంటు సభ్యులు ,శాసనసభ్యులు సంఖ్య పెరిగినంత మాత్రాన ప్రజలకు ఒరిగేది ఏమీలేదు.జీతాల పేరుతో ,అలవెన్సుల పేరుతో పెన్షన్ల పేరుతో ప్రజాధనం వృథా తప్ప ప్రయోజనంఉండదు.సేవచెయ్యాలనుకుంటే ఇప్పుడున్న సంఖ్య సరిపోతుంది. బీజేపీ తన సొంతప్రయోజనం కోసమే డీలిమిటేషన్ తీసుకొచ్చింది అని ప్రజలు తెలుసుకున్నారు. దానికి తగ్గట్టుగానే ప్రతిపక్ష సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు.

- నార్నే వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## సోలార్ విద్యుత్‌పై దృష్టిసారించాలి

భారతదేశం ఇంటర్నేషనల్ సోలార్ అలియాన్స్‌ను ప్రతిపాదించడంతో పాటుప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ అందించడం అది కుడా తిరిగి రూపొందించగలిగే లేదా తిరిగి పొందగలిగే రూపంలోనిది కావడం. ఫాసిల్ ఫ్యూయల్ కాకుండా తిరిగి పొందగలిగే వనరుల నుండి విద్యుత్ తయారు చేయడం ముఖ్యం. అంత మాత్రమే కాదు భూమి మీద వేడి పెరగడం కాలుష్య కాసారాలుగా నగరాలు మారడం గమనించవచ్చు. దానికి ఢిల్లీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఇలా మారడానికి కారణం ఏమిటి అని ఆలోచించకుండా ఎక్కువ ఆదాయం కలిగిన దేశాలు ఉదాహరణకు అమెరికావంటి దేశాలు బాధ్యతరాహితంగా మారడం గమనించవచ్చు. అన్ని దేశాలు బాధ్యతగా ఆలోచించాలి ఆ దిశగా అడుగులు వేయాలి.

- బి. అవినాష్, జనగామ

## దోమల బెడదను నివారించాలి

రాష్ట్రంలో దోమలు అధికంగా విహరిస్తూ ఉన్నాయి. దీంతో ప్రజలకు డెంగీ, మలేరియా, టైఫాడ్ వంటి జ్వరాలు వచ్చే అవకాశాలున్నాయి. సాయంత్రం వేళ బయట వాకింగ్ చేస్తున్న పెద్దలు, బయట ఆడుతున్న పిల్లలు విపరీతమైన దోమలతో ఇబ్బంది పడుతున్నారు. దోమల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలి.వేసవికాలం నేపథ్యంలో వేడి నుండి ఉపశమనానికై ఆరుబయటకువస్తారు కావునా దోమల నుండి కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే.

- ఎం. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## కొత్త నిబంధనలు

పోస్టల్ సేవింగ్స్ వంటి ఖాతాలేమైనా రద్దు చేసుకోవాలంటే మదుపరులను పోస్టల్ శాఖ వారుకాలం చెల్లిన నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారు. ఖాతాదారులు తమ ఖాతా తెరిచే వేళ జీవితభాగస్వామినైనా పిల్లలైనా నామినీగా తెలుపుతారు. ఒకవేళ ఖాతా తెరిచిన వ్యక్తి మధ్యలో చనిపోతే ఆ డిపాజిట్ సొమ్ము నామినీకి చెల్లించాలి. సందేహం వస్తే మిగతా వారసుల నుండి అంగీకారపత్రం తీసుకోవాలి.వీటిల్లో అక్రమాలకు ఆస్కారం వుండదు. ఏమైనా తేడా వస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. కాని చనిపోయిన వ్యక్తి నామినీకి డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా, పోస్టల్ అధికారులు నామినీకి తెలిసిన ఇద్దరు వ్యక్తులు ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో సంబంధిత పోస్టాఫీసుకి వచ్చి సంతకం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈబిజీ జీవితంలోబయట సాక్షులు తమ పనులు మానుకొని ఆఫీసులచుట్టూ తిరగాలంటే ఎంతో ఇబ్బంది.

- టి.సాంబశివరావు, గుంటూరు

## కాలుష్య నియంత్రణ

నగరాల్లో రోజురోజుకు వాయు కాలుష్యం పెరిగిపోతున్నది. కట్టెలు, వ్యవసాయ వ్యర్థాలు వల్ల ఏ హానీ లేదు.ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకి ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలు చాలా ప్రమాదం. కొన్ని ఆ ప్రాంతాల్లో ఉన్న వారికి తక్షణమే శ్వాసకోశ ఇబ్బందితో ప్రమాదం వస్తుంది. ఇండ్ల మధ్య చెట్ల ఆకులను కాల్చడం వల్ల కూడా పొగ వస్తుంది.దీంతోకూడా ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వీధి చివరి ఇటువంటి మంటలు ఎన్నో కనిపిస్తున్నాయి. వాటిలో ప్లాస్టిక్ వస్తువులు వేసే పనివల్ల అందరికీ ముప్పు అని గుర్తెరగాలి.

- జి.కృష్ణకుమార్, నల్గొండజిల్లా

## అలవాట్లు మార్చుకోవాలి

ఆధునిక సమాజం ఎంతో పురోగమిస్తున్నకొద్దీ రోగాలు కూడా ముసురుకుంటున్నాయి. సామాన్యుడి నుండి కోటీశ్వరుడి వరకు జీవన శైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పాతకాలం రోజులే బాగుండే అని. తాత ముత్తాతలను గుర్తు చేసుకొంటున్నారు. కానీమారిన జీవన శైలిని మార్చుకొనేందుకు ఇష్టపడట్లేదు. మనం తినే ఆహారం,తాగే పానీయాలు, శారీరక శ్రమతగ్గడం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ భూతం, మద్యపానం ధూమపానం లాంటి వ్యసనాలు ఆరోగ్యాన్ని కాటేస్తున్నాయి. చిరుప్రాయంలోనే ప్రాణాంతకమైన జబ్బులతో అకాల మరణం పాలు చేస్తున్నాయి.

-టి. మురళీ మోహన్, హైద్రాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ద.కొరియాతో వ్యూహాత్మక సహకారం

## భారత్‌లో మూడురోజుల పర్యటనకు వచ్చిన లి జే మ్యూంగ్
## విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చలు
## నేడు ప్రధాని మోడీతో మ్యూంగ్ భేటీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడురోజుల భారత పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం ఉదయం లీజే మ్యూంగ్ ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని పాలెం ఎయిర్ బేస్ విమానాశ్రయం చేరుకోగా, భారత ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, వ్యూహాత్మక సహకారాన్ని విస్తరించడం లక్ష్యంగా దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ పర్యటన కొనసాగుతుందని ఆ దేశజాతీయ భద్రతా సలహాదారు వి సంగ్ లాక్ తెలిపారు. అలాగే ఇంధన స్థిరత్వంపై దృష్టి సారిస్తూ, వాణిజ్యం, సాంకేతికత, వ్యూహాత్మక దౌత్య సంబంధాలను పెంపొందించేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో శిఖరాగ్ర చర్చలు జరుపనున్నారు. ఆదివారం ఢిల్లీ చేరుకున్న దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మొదటి రోజు భారత్‌లోని కొరియన్ కమ్యూనిటీ సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో భేటీ అయ్యారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీతో జరిగే శిఖరాగ్ర చర్చల అజెండాను ఖరారు చేశారు. గత ఏడాది జీ7, జీ20 శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా జరిగిన చర్చల తర్వాత భారత ప్రధాని, దక్షిణకొరియా అధ్యక్షుడు ముఖాముఖిగా కలుసుకోవడం ఇది మూడవసారి. ఓడల నిర్మాణం, సముద్ర పరిశ్రమలు, కృత్రిమ మేధ స్సు, రక్షణ వంటి రంగాలలో ఆర్థిక సహకారాన్ని విస్తరించడంపై, అలాగే మధ్యప్రాచ్య పరిస్థితులతో ముడిపడి ఉన్న ఇంధన సరఫరా గొలుసులోని అనిశ్చితికి ప్రతిస్పందనలను సమన్వయం చేయడంపై ఈ శిఖరాగ్ర సమావేశం దృష్టి సారిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో లీ జే మ్యూంగ్‌కు అధికారికంగా సైనిక వందనంతో స్వాగతం పలుకుతారు. అనంతరం ఆయన రాజ్ ఘాట్ సందర్శించి మహాత్మా గాంధీకి నివాళి అర్పిస్తారు. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోడీతో ద్వైపాకిక చర్చలు జరుపుతారు. రక్షణ, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కీలకఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. అనంతరం భారత మండపంలో జరిగే ఇండో-కొరియా బిజినెస్ ఫోరమ్‌లో సుమారు 200 మంది కొరియా పారిశ్రామికవేత్తల తో కలిసి పాల్గొంటారు. సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమవుతారు. కొరియన్ ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తయారీదా రులకు కీలకమైన ఉత్పత్తికేంద్రం, ప్రధాన విని యోగదారుల మార్కెట్ అయిన భారతదేశంలో కొరియన్ కంపెనీల కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి ఆయన ఒక బిజినెస్ ఫోరమ్‌లో కూడా పాల్గొ ననున్నారు. లీ మంగళవారం వియత్నాంలోని హనోయికి అధికారిక పర్యటనకు బయలుదేరనున్నారు.



# బెంగాల్ మహిళలకు మమత వెన్నుపోటు

## బంకురా ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోడీ ధ్వజం

**కోల్‌కత్తా, ఏప్రిల్ 19:** పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోడీ విమర్శించారు. కాంగ్రెస్‌తో కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిందన్నారు. బెంగాల్‌లోని బంకురాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పశ్చిమ బెంగాల్ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్ మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్నారు. 2029 నుంచి ఇది అమలులోకి రావాలని కోరుకున్నారు. నేను కూడా ఇందుకు ప్రయత్నించా. టీఎంసీ మాత్రం దీన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో ఏం జరిగిందో అందరూ చూశారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి మహిళలకు టీఎంసీ వెన్నుపోటు పొడిచింది. బెంగాల్ ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కాకూడదని టీఎంసీ కోరుకుంటోంది. వారి మహా జంగిల్ రాజ్యాన్ని అడ్డుకుంటారనే మమతా బెనర్జీ పార్టీ ఇదంతా చేస్తోంది. ప్రజలు జంగిల్ రాజ్యాన్ని ఓడించాలి. గిరిజనుల అభ్యున్నతి కోసం బీజేపీ పని చేస్తోంది. తొలిసారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ. ఈరోజు ప్రపంచం అంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గౌరవిస్తోంది. కానీ, రాష్ట్రపతిని టీఎంసీ ప్రభుత్వం అవమానించిందని ప్రధాని మండిపడ్డారు. ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వచ్చినప్పుడు ఎలా అవమానించారో తెలుసు. ఈ చర్య ద్వారా గిరిజన తెగల్ని కూడా ఆ పార్టీ అగౌరవపరిచింది. టిఎంసి నిత్యం గిరిజనుల్ని అవమానిస్తూనే ఉంది. రాష్ట్రపతిని అవమానించడాన్ని గిరిజనులు ఎప్పటికీ మర్చిపోరు. గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయిస్తాం. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పేద మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తాం. ఉచితంగా డయాలసిస్ నిర్వహిస్తాం అని మోడీ వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్‌లో ఈనెల 23,29 తేదీల్లో ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే.



## ఇటలీలో కాల్పులు.. ఇద్దరు భారతీయుల మృతి

**అమృత్‌సర్, ఏప్రిల్ 19:** ఇటలీలో బెర్గామో ప్రావిన్స్‌లోని కోవోలో ఇద్దరు భారతీయులు హత్యకు గురయ్యారు. వైశాఖి ఫెస్టివల్ సందర్భంగా గురుద్వారా మాతా సాహిబ్ కౌర్ జీ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అధికార వర్గాల కథనం ప్రకారం, రాగిందర్ సింగ్(48), గుర్మిత్ సింగ్ (48) ఇద్దరూ గురుద్వారా నుంచి బయటకు వస్తుండగా, దుండగుడు కాల్పులు జరిపి, పరారయ్యాడు. తుపాకీ కాల్పుల్లో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కాల్పులకు పాల్పడినది కూడా భారతీయుడిగా పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వీరి మధ్య గత కొంతకాలంగా ఘర్షణలు చోటు చేసుకున్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారమే, నిందితుడు కాల్పులు జరిపి పరారయ్యాడని అధికారులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఘటన జరిగిన ప్రదేశం నుంచి పోలీసులు పది షెల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో మరొకరికి కూడా బుల్లెట్లు తగిలినట్లు తెలుస్తోంది.

## పహల్గావ్ భయానకంపై అమెరికాలో భారత్ ఛాయాచిత్ర ప్రదర్శన..

**క్యాపిటల్‌హిల్(యుఎస్), ఏప్రిల్ 19:** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. హిందువులే లక్ష్యంగా ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో 25 మంది



మరణించారు. వీరిలో ఇండియాతోపాటు నేపాల్‌కు చెందిన వారు కూడా ఉన్నారు. పర్యాటక ప్రాంతంలో ఆనందంగా గడుపుతున్న పర్యాటకుల్ని ఉగ్రవాదులు హతమార్చారు. ఈ ఘటన ఇండియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించింది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన జరిగి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా భారత్ ఈ ఘాతుక దృశ్యాలను ప్రపంచానికి చూపించాలని భావించింది. పాకిస్తాన్ ఉగ్రవాద వైఖరిని మరోసారి ప్రపంచానికి చూపాలనుకుంటోంది. దీనిలో భాగంగా పహల్గాం ఘటనపై అమెరికాలోని క్యాపిటల్ హిల్ ప్రాంతంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబోతుంది. పహల్గాం దాడి జరిగి ఏడాది పూర్తైన సందర్భంగా అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు అక్కడి రాయబారి వినయ్ మోహన్ ఖ్వాత్రా తెలిపారు. దీనికి ద హ్యూమన్ కాస్ట్ ఆఫ్ టెర్రరిజం అనే పేరు పెట్టారు.

## కోల్‌కతా డిసిపి నివాసం, పలు ప్రాంతాల్లో ఇడి దాడులు

**కోల్‌కత్తా, ఏప్రిల్ 19:** పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు కలకలం సృష్టించాయి. కోల్‌కతాలో ఆదివారం తెల్లవారుజామున ఈడీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. కోల్‌కతా పోలీస్ డిప్యూటీ కమిషనర్ (డీసీపీ) శంతను సిన్హా బిస్వాస్ నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గంలోని కీలకమైన కాళీఘాట్ పోలీస్ స్టేషన్‌లో బిస్వాస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయడం గమనార్హం. దక్షిణ కోల్‌కతాలోని బల్లిగంజ్ ప్రాంతంలో సంచలనం సృష్టించిన సోనా పప్పు సిండికేట్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ కేసులో ప్రధాన నిందితుడు బిశ్వజిత్ పోద్దార్ అలియాస్ సోనా పప్పు ఇంకా పరారీలోనే ఉన్నాడు.

# దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు

## మోడీ విమర్శలకు మమత ఘాటైన స్పందన



**కోల్‌కత్తా, ఏప్రిల్ 19:** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధానిమోడీ చేసిన వ్యాఖ్యలకు పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలతో స్పందించారు. ప్రధాని మోడీపై ఆమె సోషల్ మీడియాలో ఘాటైన పోస్టుపెట్టారు. ప్రధాని ఈ సమస్యను నిజాయితీగా పరిష్కరించడానికి బదులు దేశాన్ని తప్పుదోవ పట్టించాలని చూడటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అధిక రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఇచ్చిందని స్పష్టం చేశారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ రెండింటిలోనూ టీఎంసీకి అత్యధిక మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని గుర్తు చేశారు. టీఎంసీ తరఫున లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో 37.9 శాతం మంది మహిళలు ఉన్నారని, అదే సమయంలో రాజ్యసభకు 46 శాతం మహిళా సభ్యులను నామినేట్ చేసినట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్లను టీఎంసీ వ్యతిరేకించలేదని అలాంటి ప్రశ్న ఎన్నడూ తలెత్తలేదని దీదీ తేల్చి చెప్పారు. తన స్వార్థ రాజకీయ అజెండా కోసం మోదీ సర్కార్ మహిళలను ఒక రక్షణ కవచంగా వాడుకుంటూ డీలిమిటేషన్ బిల్లును ముందుకు తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడాన్ని ఈ దేశాన్ని విభజించడాన్ని ఇతర రాష్ట్రాల ఖర్చుతో బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాతినిధ్యం కల్పించేలా రాజకీయ సరిహద్దులను తిరిగి గీస్తూ, అధికారాన్ని హస్తగతం చేసుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తేల్చి చెప్పారు. ఇది సమాఖ్య వ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై దాడిగా ఆమె అభివర్ణించారు. మోడీసర్కార్ ఇలా చేస్తుంటే తాము మౌనంగా చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లపై మోడీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 2023 సెప్టెంబర్ 28వ తేదీన మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన తర్వాత దాదాపు 3 ఏళ్లపాటు ఎందుకు వేచి చూసిందని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఎందుకు హడావుడిగా తీసుకువచ్చారని నిలదీశారు. అంతేకాకుండా మహిళా రిజర్వేషన్ల బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు జత చేశారని అడిగారు. దశాబ్దాలుగా మహిళల పక్షాన నిలబడిన పార్టీ తృణమూల్ కాంగ్రెస్ అని తేల్చి చెప్పారు. ఇక ముందు కూడా మహిళల వైపే నిలబడుతుందని స్పష్టం చేశారు. అదే సమయంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రసంగంపైనా మమతా బెనర్జీ మండిపడ్డారు. ఇంకోసారి జాతిని ఉద్దేశించి ప్రసంగించినప్పుడు పార్లమెంట్ నుంచి మాట్లాడే ధైర్యం చేయాలని ప్రధానికి హితవు పలికారు. పార్లమెంటులో అయితే నిశిత పరిశీలనకు, సవాలుకు, జవాబుదారీతనానికి లోబడి ఉంటారని పేర్కొన్నారు. ఇలా కెమెరా ముందు మాట్లాడటం అంటే అది పిరికితనం, కపటత్వం, రెండు నాలుకల ధోరణి అని మండిపడ్డారు. అధికారం చేతుల నుంచి జారిపోతుందని మోడీ గుర్తించారని అందుకే దాన్ని కాపాడుకునేందుకు వారు ఎంతకైనా తెగించడానికి సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు.

# యెడప్పాడిలో టివికె అభ్యర్థి నామినేషన్ తిరస్కృతి

## స్వతంత్ర అభ్యర్థికి మద్దతు తెలిపిన టివికె విజయ్



**యెడప్పాడి, ఏప్రిల్ 19:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ సేలం జిల్లాలోని ఎడప్పాడి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగంపార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దాంతో ఒక స్వతంత్ర్య అభ్యర్థికి టీవీకే మద్దతు ప్రకటించింది. టీవీకే చీఫ్ విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఎడప్పాడి నుంచి టీవీకే తరఫున దాఖలైన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించడంతో పార్టీ శ్రేణులు నిరాశకు గురయ్యాయి. ఈ తరుణంలో అధ్యక్షుడు విజయ్ ఆకస్మిక నిర్ణయం తీసుకున్నారు. యెడప్పాడిలో స్వతంత్రఅభ్యర్థిగా బరిలో ఉన్న ప్రేమ కుమార్‌కు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఎక్స్ వేదికగా ప్రకటించారు. ప్రేమకుమార్ తన చిరకాల మిత్రుడని, గతంలో తన అభిమాన సంఘం నిర్వాహకుడిగా పనిచేశాడని, సోదర సమానుడని విజయ్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమకుమార్‌కు అండగా నిలవాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని విజయ్ తెలిపారు. ఎడప్పాడిలోని పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు ప్రేమ్‌కుమార్‌కు కేటాయించిన టెలివిజన్ సెట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజయ్ విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లోని గుర్తును, దాని సీరియల్ నెంబర్‌ను గుర్తించి ఓటు వేయాలని కోరారు. టీవీకే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైనప్పటికీ ప్రేమకుమార్‌ను టీవీకే ప్రతినిధిగానే భావిస్తున్నామని అన్నారు. ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ తన సందేశంలో పేర్కొన్నారు. పార్టీ ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్న వారికి ప్రేమకుమార్ గెలుపు ఒక గుణపాఠం అవుతుందని విజయ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఏఐఏడీఎంకే సీనియర్ నేత ఎడప్పాడి కే పళనిస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో టీవీకే మద్దతుతో బరిలో నిలిచిన స్వతంత్ర్య అభ్యర్థి కారణంగా పోటీ మరింత ఆసక్తి రేపుతోంది.

# ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ విజేతగా గోవా సుందరి

## సాధ్వి సతీష్ సెయిల్‌కు మిస్ ఇండియా వరల్డ్ కిరీటం



**భువనేశ్వర్, ఏప్రిల్ 19:** ఫెమినా 61వ మిస్ ఇండియా వరల్డ్ పోటీల్లో విజేతగా గోవా సుందరి సాధ్వి సతీష్ సెయిల్ నిలిచింది. రజనిగంధ పెరల్స్, కెఐఐటి భువనేశ్వర్‌లు సంయుక్తంగా ఈ ఫెమినా మిస్ ఇండియా ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. భువనేశ్వర్‌లో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వచ్చిన అభ్యర్థులమధ్య సాధ్వి సతీష్ గట్టిపోటీ ఎదుర్కొంది. ఈపోటీల్లో రాజ్‌నందిని పవార్ మొదటి రన్నరప్‌గా నిలిచింది. గోవాకు చెందిన మోడల్, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా రాణిస్తోంది. గతంలో కూడా అనేక ఫ్యాషన్‌షోల్లోను, బ్రాండ్ల ప్రచారాల్లోను పాల్గొంది. కాలిఫోర్నియా బుర్రిటోకు ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచింది. నిర్మాణరం గంలోను, అభివృద్ధిరంగంలోను సహభాగ స్వామిగా ఒక కంపెనీని కూడా ప్రారం భించింది. మోడలింగ్‌కెరీర్‌తోపాటు బిజినెస్‌పరంగా కూడా సాధ్వీసతీష్ రాణిస్తోంది. ఈ పోటీల్లో పాల్గొనన అనుభవం స్నేహం, అభ్యర్థులమధ్య అవగాహన పరస్పరం పంచుకోడానికి వేదిక అయిందని ఆమె వ్యాఖ్యానించింది. అంతకుముందు మిస్ ఇండియా వరల్డ్ విజేత నికితా పోర్వాల నుంచి ఆమె కిరీటం అందుకుంది. గత ఏడాదిసుందరి సాధ్వి సతీష్ సెయిల్‌కు కిరీటాన్ని అలంకరిం చింది. భారత్ తరఫున ఆమె 2027లో జరిగే మిస్ వరల్డ్‌పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

# భారత్‌తో మా బంధం ఐదువేల యేళ్లనాటిది..

## డాక్టర్ అబ్దుల్ మజిద్ హాకీమ్ ఇలాహి



**టెహ్రాన్; ఏప్రిల్ 19:** హార్మూజ్ జలసంధిని దాటేందుకు ప్రయత్నించిన రెండు భారతీయ నౌకలపై ఐఆర్జీసి జరిపిన కాల్పులు ఇపుడు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను రాజేసాయి. అదృష్టవశాత్తు ఈ కాల్పుల్లో నౌకలోని ట్యాంకర్లు, సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తుండగా దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఢిల్లీలోని ఇరాన్ రాయబారికి సమన్లు జారీ చేసింది. ఈక్రమంలోనే తాజాగా ఇరాన్ కూడా ఈ దాడులపై స్పందించింది. తాము ఇండియాను లక్ష్యంగా చేసుకోలేదని, తమకు మద్దతు ఇవ్వని దేశాలపైనే దాడులకు పాల్పడుతున్నట్లు స్పష్టం చేసింది. భారత దేశంతో తమ బంధం అత్యంత దృఢంగా ఉందని చెప్పింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన భారత విదేశాంగ శాఖ ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ సందర్భంగా భారత్ తరఫున తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నౌకల భద్రత, నావికుల రక్షణ విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు. గతంలో భారత్‌కు వస్తున్న నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని గుర్తు చేస్తూ తక్షణమే ఈ ఉద్రిక్తతలను తగ్గించి సాధారణ స్థితిని పునరుద్ధరించాలని కోరారు. ఈ ఉద్రిక్తతల మధ్య భారత్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజిద్ హాకీమ్ ఇలాహి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. జాతీయ వార్తా సంస్థతో మాట్లాడిన ఆయన భారత్, ఇరాన్ మధ్య సంబంధాలు అత్యంత దృఢంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. మా మధ్య ఉన్న బంధం కేవలం రాజకీయమైనది కాదు. ఇది 5 వేల ఏళ్ల చరిత్ర, సంస్కృతి, నాగరికతతో ముడిపడి ఉంది. భారత్ ప్రధాని మోడీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌ల మధ్య చర్చలు విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు. నౌకలపై కాల్పుల ఘటన గురించి తనకు పూర్తి వివరాలు తెలియవని, ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంటల్లో పశ్చిమాసియా

## బాబ్ ఎల్ మాండెబ్ జలసంధిని మూసేస్తాం..



### అమెరికాకు హౌతీల హెచ్చరిక

**సనా,ఏప్రిల్ 19:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి తమపై చేస్తున్న దాడులకు ప్రతీకారంగా ప్రపంచ చమురు రవాణాకు కీలకంగా ఉన్న హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, ముడి చమురు రవాణా కొరత ఏర్పడటం ఇప్పుడు అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణ నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్ అమెరికా తీరుతో మళ్లీ మూసివేసినట్లు ప్రకటించింది. మరోసారి ప్రపంచ దేశాల్లో చమురు సంక్షోభ భయాలు నెలకొన్నాయి. హార్మూజ్ జలసంధి మూసివేతతోపాటు ఇపుడు మరో మరో జలసంధికి ప్రమాదం ఏర్పడింది. ట్రంప్ దూకుడు విధానాలు తగ్గించుకోకపోతే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తామని హౌతీలు ప్రకటించారు. యెమన్, జిబౌటి మధ్య ఉన్న బాబ్ అల్ మాండెబ్ జలసంధి ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తుంది. ఇది సూయజ్ కెనాల్‌కు వెళ్లే మార్గంలో ఉన్న మరో జలసంధి కావడం గమనార్హం. ప్రపంచశాంతికి భంగం కలిగించే చర్యలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొనసాగిస్తే తాము బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తామని తాజాగా యెమెన్‌లోని హౌతీలు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇక ఈ బాబ్ అల్‌మాండెబ్ జలసంధిని తాము ఒక్కసారి మూసివేస్తే తిరిగి దాన్ని ప్రారంభింపచేయడం ప్రపంచంలోని ఏ ఒక్కరికీ సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే హౌతీ ప్రభుత్వ విదేశాంగశాఖ ఉప మంత్రి హుస్సేన్ ప్రకటించారు. ప్రపంచ శాంతిని చెడగొట్టి ఉద్రిక్తతలు పెంచే అన్ని చర్యలను తక్షణమే డొనాల్డ్ ట్రంప్ ఆపాలని హౌతీలు వార్నింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అమెరికా చేస్తున్న విధ్వంసం నుంచి వెనక్కి వెళ్లాలని ఈ యుద్ధంపై అమెరికాకు సహకరిస్తున్న దేశాలకు కూడా హౌతీలు హెచ్చరికలు చేశారు. అలా చేయడమే అందరికీ మంచిదని పేర్కొన్నారు. మరోవైపు ఇజ్రాయెల్‌తో లెబనాన్ చేసుకున్న ఏకపక్ష కాల్పుల విరమణ ఒప్పందం తీవ్ర అవమానకరమని హెజ్‌బొల్లా సెక్రటరీ జనరల్ నయీమ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ కాల్పుల విరమణకు హెజ్‌బొల్లా కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

## మీరే అనుమతిచ్చి..మీరే కాల్పులు జరుపుతున్నారు!

### ఇరాన్ ఐఆర్జీసీతో ట్యాంకర్ కెప్టెన్ సంభాషణలు లీక్



**టెహ్రాన్, ఏప్రిల్ 19:** హార్మూజ్ జలసంధిని దాటేందుకు శనివారం ప్రయత్నించిన రెండు భారతీయ ట్యాంకర్లపై ఇరాన్ దళాలు జరిపిన కాల్పులకు సంబంధించి ఒక భారతీయ ట్యాంకర్ కెప్టెన్ ఇరాన్ నేవీతో జరిపిన సంభాషణ ఆడియో క్లిప్ వెలుగులోకి వచ్చింది. హార్మూజ్‌లో వెళ్లేందుకు మీరు అనుమతి ఇచ్చారు, ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సన్మార్ హెరాల్డ్ అనే ట్యాంకర్ కెప్టెన్ ఇరాన్ నేవీతో ఇలా మాట్లాడుతూ సెపా నేవీ! సెపా నేవీ! ఇది సన్మార్ హెరాల్డ్ అనే మోటార్ ట్యాంకర్. వెళ్ళడానికి మీరు నాకు అనుమతి ఇచ్చారు. మీ జాబితాలో నా పేరు రెండవది. మీరు నాకు వెళ్ళడానికి అనుమతి ఇచ్చారు. మీరు ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారు. నన్ను వెనక్కి తిరగనివ్వండి అని అన్నారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) సిబ్బంది కాల్పులు జరుపడంతో భారత్‌కు చెందిన ఆ రెండు ట్యాంకర్లు తమ మార్గాన్ని మార్చుకున్నాయి. ఇందులో ఒకటైన సూపర్ ట్యాంకర్ సుమారు 20లక్షల బ్యారెళ్ల ఇరాకీ చమురును తీసుకువెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. రెండు నౌకలను పశ్చిమం వైపు మళ్లిస్తున్న సమయంలో ఐఆర్జీజీసీ గన్‌బోట్లు కాల్పులు జరిపినట్లు ఆడియో ఇంటర్‌సెప్ట్‌లు సూచించాయి. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు హార్మూజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలకు ఐఆర్జీసీ హెచ్చరిక జారీ చేసింది. ఓడలన్నిటికీ గమనిక, చర్చలలో అమెరికా ప్రభుత్వం తన నిబద్ధతను నెరవేర్చడంలో విఫలమైనందున, హార్మూజ్ జలసంధిని మరోసారి పూర్తిగా మూసివేస్తున్నాం. ఏ రకమైన లేదా ఏ దేశానికి చెందిన ఓడ కూడా హార్మూజ్ జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతించబోమని ఇరాన్ పేర్కొంది.

## మాపై దాడికి దిగితే శత్రువుల జీవితంలో అదే పెద్ద తప్పు

### అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్, ఏప్రిల్ 19:** పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. తమపై దాడికి ప్రయత్నిస్తే అది శత్రువుల జీవితంలో అతిపెద్ద తప్పు అవుతుందని అమెరికాను ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమ జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని, పూర్తి బలం తో విరుచుకుపడతామని ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ముందుగా ఎవరిపైనా దాడి చేయబోమని, కానీ తమ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే మాత్రం ప్రతిస్పందన ఊహకు అందదని తేల్చిచెప్పారు. ఇప్పటికే కీలక ప్రాంతాల్లో క్షిపణి వ్యవస్థలను మోహరించినట్లు ఇరాన్ వెల్లడించింది. కొంతకాలంగా ఇరాన్ అణు కార్యక్రమాలు, రక్షణఒప్పందాలపై అమెరికాఅభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. దీనికి తోడు పశ్చిమాసియాలోని కీలక జలసంధుల్లో అమెరికా నౌకాదళం గస్తీ పెంచడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. దీనికి ప్రతిగా ఇరాన్ తన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ, అత్యాధునిక డ్రోన్లు, సుదూర క్షిపణులను ప్రదర్శనకు ఉంచింది. ఇరాన్ హెచ్చరికలతో ప్రపంచ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్న పొరపాటు జరిగినా అది పెద్దయుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని విశ్లేష కులు అభిప్రాయపడుతున్నారు. ఐక్యరాజ్యసమితి శాంతియుత పరిష్కారానికి పిలుపునిస్తున్నప్పటికీ, ఇరు దేశాలు వెనక్కి తగ్గడం లేదు.

## కాల్పుల ఘటనను ప్రశ్నించిన జర్నలిస్టును 'ఔట్' అన్న ట్రంప్



**వైట్‌హౌస్, ఏప్రిల్19:** ఇరాన్‌పరిధిలో ఉన్న హార్మూజ్‌జలసంధిమీదుగా వస్తున్న రెండు భారత నౌకలపై జరిగిన దాడిపై వైట్‌హౌస్ మీడియా సమావేశంలో ఒక ప్రశ్నవేసిన ఓ జర్నలిస్ట్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఓ జర్నలిస్ట్ హార్మూజ్ జలసంధిలో భారత జెండా కలిగిన నౌకలపై కాల్పులు జరిగాయి. దీని గురించి ఏమంటారు అని ప్రశ్నించారు. దాంతో ట్రంప్ కోపం పట్టలేకపోయారు. దురుసుగా అవుట్ అన్నారు. అందుకు సం బంధించిన వీడియోను శశాంక్ మట్టు అనే వ్యక్తి ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో ట్రంప్ ప్రవర్తనపై నెటిజన్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా భారతీయులు ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు. ట్రంప్ కారణంగానే ప్రపంచ దేశాలకు ఆయిల్,గ్యాస్ కష్టాలు వచ్చాయని మండిపడుతున్నారు. హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హార్మూజ్ తెరుచుకోవటంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. హార్మూజ్ దిగ్బంధనం కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించటంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్ మళ్లీ జలసంధిని మూసి వేసింది. హార్మూజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు భారత వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి.



# కళకు కీర్తి.. కొండపల్లి బొమ్మకు కొత్త ఊపిరి

- కొండపల్లి బొమ్మల కళకు వన్నె తెచ్చేలా ఉత్సవాలు
- కళాకారుల సంక్షేమానికి సమష్టిగా పెద్దపీట
- ఏటా అంబరాన్ని తాకేలా మూడు రోజుల పాటు ఉత్సవాలు
- కొండపల్లి ఖిల్లా అభివృద్ధికీ ప్రభుత్వం ప్రత్యేక కృషి
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- 250 మంది కళాకారుల ప్రదర్శనతో ఆకట్టుకున్న కొండపల్లి కార్నివాల్



విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి: శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మ కళకు కీర్తి.. కళాకారులకు కొత్త ఊపిరినిచ్చేలా కొండపల్లి బొమ్మల పండగను నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కొండపల్లి బొమ్మల ప్రాచీన కళకు మరింత ప్రాచుర్యం కల్పించాలనే లక్ష్యంతో కొండపల్లిలో జరుగుతున్న కొండపల్లి బొమ్మల పండగ రెండో రోజు ఆదివారం సాయంత్రం నిర్వహించిన మెగా హెరిటేజ్ కార్నివాల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కళాకారులు, కొండపల్లి బొమ్మల హస్తకళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. డప్పు, పులి వేషాలు, తప్పెటగుళ్ళు, థింసా, గరగలు, కీలు గుర్రాలు.. ఇలా 12 రకాల సంప్రదాయ కళల కళాకారుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం కళా సాంస్కృతిక సంబరమై వాహ్ అనిపించింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి అందమైన ప్రాంతం కొండపల్లి బొమ్మ మరింత అందమైన సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని.. ఈ కళను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాజధానికి ముఖద్వారంగా ఉన్న ప్రాంతం లోని కొండపల్లి ఖిల్లాను కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో త్వరలో ప్రత్యేక కార్యాచరణతో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి బొమ్మ అలనాటి రాజుల సాంస్కృతిక కళా పోషణకు ప్రతీక అని.. రాచరికం పోయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ బొమ్మ వైభవం వర్ధిల్లుతోందని, ఈ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో ఈ పండగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఖిల్లాపై లేజర్ షో ప్రారంభయ్యేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కొండపల్లి బొమ్మను లోకల్ బ్రాండ్ నుంచి గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్ స్థాయికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా చేస్తున్న కృషిలో భాగంగా ఈ పండగను నిర్వహించడం జరుగుతోందని.. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ అన్ని విధాలా సహాయ సహకారాలు అందించనున్నట్లు రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. ఎక్కడా లేని విధంగా కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంతో పాటు కొండపల్లి బొమ్మ ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తేజస్వి పేర్కొన్నారు. కార్నివాల్‌లో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక నాయకులు సీతారామయ్య, రామ్మోహనరావు (గాంధీ), రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బంధాలు, మానవ సంబంధాలు డిలిట్ చేసుకునే అంశాలుగా మారిపోతున్నాయి

- అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: సెల్ ఫోన్‌లో అవసరం లేనివాటిని డెలిట్ చేసుకున్నట్టే నేడు బంధాలు, మానవ సంబంధాలు డెలిట్ చేసుకునే అంశాలుగా మారిపోతున్నాయని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ సౌజన్యంతో మల్లెతీగ నిర్వహణలో ఆదివారం మురుగుడు శ్రీహరి రచించిన శ్రీహరి సిత్రాలు ఛాయాచిత్ర కవితా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు పెనుగొండ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేళ్ల అనుబంధాలను క్షణాల్లో తెంపుకుంటున్న తీరును ఈ పుస్తకంలో రచయిత ఖితెగిపోతున్న బంధాలుఖి పేరుతో కవిత్వం చేయడం నేటి సమాజ తీరుతెన్నుల్ని కళ్ళకు కట్టిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన డా. పట్టాభి కళాపీఠం వ్యవస్థాపకులు డా. తూములూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిరాచుక్క మౌనం వహిస్తే, సారాచుక్క రాజ్యం ఏలుతుందన్నారు. అందుకే కవులు మౌనం వీడి, సామాజిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కవిత్వం రాయాలన్నారు. మల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ ఆధునిక సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వంలో ఎన్నో కొత్త ప్రక్రియలు రంగప్రవేశం చేస్తున్నాయన్నారు. ఛాయాచిత్ర కవిత్వం అనే కొత్త ప్రక్రియతో కవిత్వమై పుస్తకంగా మనముందుకొచ్చిన శ్రీహరిని ప్రోత్సహించడం మనందరి కర్తవ్యమన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం సమన్వయకర్త మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ తెలుగుభాషను రక్షిస్తున్నవారిలో కవులే అగ్రభాగాన నిలుస్తారన్నారు. అందుకు కవులంటే నాకు చాలా ఇష్టమన్నారు. సుప్రసిద్ధ కవి కోసూరి రవికుమార్ పుస్తకాన్ని సమీక్షిస్తూ పుస్తక రచయిత శ్రీహరి అంతరాత్మను, పుస్తకంలోని ఆత్మను సభకు పరిచయం చేశారు. రచయిత శ్రీహరి తన స్పందన తెలియజేస్తూ తొలి పుస్తకంతోనే తనను అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సభలో ఆధ్యాత్మిక రచయిత పచ్చిపులుసు సూర్య నారాయణ, బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండికల్లు జమదగ్ని, నాటక రచయిత కావూరు సత్యనారాయణ, గుళ్ళపల్లి రాఘవేంద్రరావు, గుళ్ళపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల్లో ముగ్గురు మిస్సింగ్?!

- ఇద్దరు వివాహితలు, విద్యార్థిని ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కేవలం నాలుగు రోజుల వ్యవధిలో అనంతపురం నగరంలో ముగ్గురు మహిళలు అదృశమయ్యారు. వీరిలో ఇద్దరు వివాహితులు కాగా, ఇంటర్ చదివే విద్యార్థిని కావడం గమనార్హం. వారి జాడ కోసం బాధితులు పరిసర ప్రాంతాల్లో, బంధు మిత్రుల్లో ఎంత గాలించిన వారి ఆచూకీ లభించలేదు. చివరకు చేసేది లేక పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి దాపురించింది. అయితే పోలీసులకు మాత్రం తలపోటుగా మారింది.

వివరాల్లోకి వెళితే.. ఈనెల 13న గుంతకల్ పట్టణ నివాసి కమ్మర నాగవేణి అనే వివాహిత మిస్సింగ్ అయింది. ఈ నెల 12న అనారోగ్య కారణాలతో స్థానిక సర్వజన ఆసుపత్రికి కుమారుడుతో కలిసి వచ్చింది. ఆమెకు మతి స్థిమితము సరిగాలేదు. మరుసటి రోజు 13న మధ్యాహ్నం తన కొడుకు లేని సమయంలో అదృశ్యమైందని బాధితుడు వాపోయాడు. తన తల్లి ఆచూకీ కనిపెట్టాలంటూ టూ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. అదేరోజు మరో మహిళ అదృశ్యం అయింది. నగరంలోని నాయక్ నగర్ నివాసి మావిళ్ళ సావిత్రి తెల్లవారు జామున ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయినదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. మళ్ళీ రెండు రోజులు గడవకనే మరో ఇంటర్ చదివే విద్యార్థిని మిస్సింగ్ అయింది. ఈనెల 16 న నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షిరిడి నగర్ కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని గొల్లపల్లి శ్రీజ కుమారి అదృశ్యం అయింది. సెకండియర్ ఫెయిల్ అయినదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలపాలంటూ బాధితులు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నాగవేణి (ఫైల్ ఫోటో) సావిత్రి (ఫైల్ ఫోటో) శ్రీజకుమారి (ఫైల్ ఫోటో)

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా లక్ష్యం

- తిరుపతి జిల్లా కార్యాలయం త్వరలో పూర్తి
- ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్



తిరుపతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి: ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గత దశాబ్ద కాలంగా నిలిచిపోయిన తిరుపతి పట్టణ ఎన్జీఒ భవన పునర్నిర్మాణానికి నరసింహ తీర్థం రోడ్డులో ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎన్జీఒ భవన పునర్నిర్మాణానికి రాష్ట్ర సంఘం తరపున ఐదు లక్షల విరాళాన్ని ఇస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘ నాయకులుగా తాము వేసే ప్రతి అడుగు సమస్యల పరిష్కారం, ఉద్యోగుల ప్రయోజనాల దిశగా వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిటీని నియమించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా వేతన సవరణ కమిటీని ఆలస్యం చేయకుండా వెంటనే నియమించి ఉద్యోగుల వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వంనుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలతో పాటు డిమాండ్ల సాధనలో వెనకడుగు ఉండబో దన్నారు. డీఏ అరియర్స్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో కొంత పురోగతి ఉంద న్నారు. ప్రధానంగా 2023 జూలై నెలలో నియమించాల్సిన వేతన సవరణ కమిటీ (పి.ఆర్.సి.) చైర్మన్ నియామకంలో జాప్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి నిరంతరం తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన 33వేల కోట్ల రూపాయల పైచిలుకు బకాయిలలో ప్రస్తుత ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు దశలవారీగా చెల్లించిం దని గుర్తు చేశారు. ఈ నెలలో 7వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించడం సంతోషిదాయకమని తెలిపారు. సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు సరెండర్ లీవ్ బకాయిల మీద ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రానికి సొంత భవనం నిర్మించుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర సంఘం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు స్వేచ్ఛాయుత వాతావరణ ఉందని, ఉద్యోగుల డిమాండ్లపై ప్రజాస్వామ్యతంగా తెలిపే వాతా వరణం నెలకొని ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు గురుకుల సొసైటీ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 పెంచే విషయమై, 11వేల మంది ఉద్యోగులను సిపిఎస్ లో నుంచి ఓపిఎస్ లోకి తీసుకొచ్చే అంశం, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అంశం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ అంశం, పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించే అంశం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పదవి విరమణ పెంపు ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి అంశాలలో రాష్ట్ర ఎన్జీఒ సంఘం నిరంతరం తన ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి డి.వి రమణ , జిల్లా అధ్యక్షుడు ఎస్. సురేష్ బాబు, కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి కోటేశ్వరరావు, సహాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్ రెడ్డి, తిరుపతి నగర అధ్యక్షుడు బొప్పన లలిత కుమార్, జేఏసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రైల్లో దోపిడీ దొంగల హల్ చల్

- కత్తులతో బెదిరించి 120 గ్రాముల బంగారం దోచేసిన దుండగులు
- బాపట్ల జిల్లా అప్పికట్ల వద్ద బెంగళూరు- నరసాపురం రైల్లో ఘటన



గుంటూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: శనివారం అర్ధరాత్రి రైల్లో దారిదోపిడి జరిగిన ఘటన కలకలం రేపింది. ప్రయాణికులను కత్తులతో బెదిరించి 120 గ్రాముల బంగారం, 10 గ్రాముల వెండి వస్తువులను దుండగులు ఎత్తుకెళ్లారు. బెంగళూరు నుండి నరసాపురం వెళ్లే ట్రైన్ నం 07154 స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ రైలు ప్రతి శనివారం ఉదయం 11:00 గంటలకు బెంగళూరులో ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 06:00 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. గుంటూరు రైల్వే డీఎస్పీ పి. అక్కేశ్వర రావు కథనం ప్రకారం శనివారం అర్ధరాత్రి గం1.45 ల నుండి గం1.55 ల మధ్య బాపట్ల జిల్లా అప్పికట్ల, గుడిపాడు మధ్య బెంగళూరు, నరసాపురం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. సుమారు 6 నుండి 9 మంది దుండగులు ఈ ఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మొదటగా ఏ1 కోచ్‌లో చైన్ లాగి రైలును నిలిపిన దుండగులు ఎస్7, ఎస్11, ఎస్12, ఎస్13, ఎస్14 బోగీల్లో దోపిడీకి పాల్పడ్డారు. ప్రయాణికులను కత్తులతో బెదిరించి కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే 5 గురి వద్ద నుండి 120 గ్రాముల 4 బంగారు గొలుసులు, 10 గ్రాముల వెండి చైన్‌లను దుండగులు ఎత్తుకెళ్లారు. దోపిడీ సమాచారం అందిన వెంటనే రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితులు తెనాలి, విజయవాడ, నరసాపురం, కాకినాడకు చెందిన వారుగా రైల్వే పోలీసులు తెలిపారు. బాధితుల నుండి వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు తీసుకొని కేసులు నమోదు చేసినట్లు గుంటూరు రైల్వే డీఎస్పీ తెలిపారు. ఘటన పై రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, దుండగులను త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు.



# కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద మృతి

- కుటుంబ సభ్యుల్లో ఆగ్రహం

బనగానపల్లె, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు బెలుం సింగవరం గ్రామానికి చెందిన దొమ్మరి వెంకట సుబ్బయ్య (38)గా గుర్తించారు. ట్రాక్టర్ చోరీ కేసులో భాగంగా కొలిమిగుండ్ల పోలీసులు నిన్న ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్‌లోనే వెంకట సుబ్బయ్య మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆవుకు ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించారు. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకట సుబ్బయ్య మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొలిమిగుండ్ల సీఐ వివరణ మేరకు చోరీ కేసులో అరెస్ట్ అయిన ముద్దాయి తెల్లవారుజామున 3 గంటలకు బాత్రూంకు అని పోయి ఉరి వేసుకోవడం జరిగిందని ఈ విషయం అతనితో చోరీతో పాల్గొన్న తేజ గమనించి అక్కడ ఉన్న సెంట్రీకి చెప్పారు మృతిని భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు మాకు ఎటువంటి అనుమానం లేదు నా భర్త మనస్థాపనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఇద్దరు పిల్లలతో సహా తండ్రి ఆత్మహత్యాయత్నం

- భార్య కాపురానికి రావడం లేదని భర్త మనస్తాపం
- తనతో పాటు ఇద్దరు పిల్లలకు గడ్డిమందు తాగించిన వైనం



గుంటూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండాలో విషాదం చోటుచేసుకుంది. భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైన ఓ భర్త ఇద్దరు పిల్లలకు కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలిపి తాగించి, తానూ ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండాకు చెందిన చిన్నా నాయక్‌కు అదే గ్రామానికి చెందిన బుజ్జి బాయితో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే చిన్నా నాయక్ తాగుడుకు బానిసకావడంతో గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో బుజ్జి బాయి పుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి కాపురానికి రాకపోవడంతో పెద్దలతో కలిసి రాజీ కుదిర్చేందుకు చిన్నా నాయక్ పలుమార్లు యత్నించాడు. కానీ ఫలితం లేకుండా పోయింది. మరోవైపు పిల్లలు తల్లి గురించి తరచూ అడుగుతుండటంతో చిన్నా నాయక్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని చెబుతున్నారు. తాను ఒక్కడే చనిపోతే పిల్లలు అనాథలవుతారని భావించినా చిన్నా నాయక్ వారి ప్రాణాలను కూడా తీయాలని భావించి నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే కూల్ డ్రింక్‌లో గడ్డిమందు కలిపి తనతోపాటు ఇద్దరు పిల్లలకు తాగించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెబుతున్నారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు. ముగ్గురికి గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. అయితే ముగ్గురి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# వృద్ధురాలిపై అత్యాచారయత్నం

తిరుపతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తిరుపతి నగరంలో ఆదివారం దారుణఘటన జరిగింది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతయ్య గుంట సమీపంలోని మల్లం గుంటలో ఈ ఘటనలో 80 ఏళ్ల వృద్ధురాలిపై దాడి చేసి గుర్తుతెలియని వ్యక్తులు ఆపై లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు. వృద్ధురాలు ఒంటరిగా నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు దారుణానికి వడిగట్టడంతో పై అంతస్తులో ఉన్న కుమారుడు ఫిర్యాదుతో గాయాలైన ఆమెను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. తిరుపతి ఈస్ట్ పోలీసులు, క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలు సేకరించారు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విచారణ చేపడుతున్నారు.



# డిసిఎం పవన్ ఆరోగ్యంగా కోలుకోవాలి

- తిరుపతిలో జనసేన నేతల పూజలు

తిరుపతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని తిరుపతిలో ఆదివారం ఉదయం జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ పూజలు చేయించారు. తిరుపతి బైరాగిపట్టెడలోని అభయఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్‌కల్యాణ్ పేరున అర్చనలు జరిపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర అస్వస్థత కు గురై నిన్నటి రోజున ఆయనకి సర్జరీ చేయడం జరిగింది. ఆయన త్వరగా కోలుకోవాలని పవన్ కళ్యాణ్, మళ్ళీ ప్రజా సేవలో ఈ రాష్ట్రానికే కాదు దేశ రాజకీయాలలో మరింత వేగంగా ప్రజా శ్రేయస్సు లో నిమగ్నం అవ్వాలని ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టినట్లు ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, రుద్ర కిషోర్, ఆది, రాజేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో పనిచేసే ఆయా, వాచ్‌మెన్, మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్నా

విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయా, మిడ్ డే మీల్స్ వాచ్మెన్‌గా పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్ యు ఆధ్వర్యంలో విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ లో ఆదివారం ధర్నా నిర్వహించారు. వారి సమస్యపై పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్లే కార్డులు ప్రదర్శించారు. రోజుకి 200 రూపాయలకు 8గంటలు పనిచేయడం సిగ్గు సిగ్గు, మా సమస్యలపై నిర్లక్ష్యమ్లా మంత్రి లోకేష్‌స్పందించండి. మరుగుదొడ్లు బాత్రూమ్స్ రోజుకు మూడుసార్లు క్లీన్ చేస్తూ విద్యార్థుల ఆరోగ్యంగా చూసుకునే మాకు 200 రూపాయలు ఇస్తారా తక్షణమే స్పందించాలి. 10 సంవత్సరాలు పనిచేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ 41 వేల ప్రభుత్వ పాఠశాలలో 50 వేల మంది ఆయాలు, వాచ్ మెన్, మరో లక్ష మంది మిడ్ డే మిల్స్ కార్మికులు పని చేస్తున్నారు. రోజుకి మూడు సార్లు మరుగుదొడ్లు టాయిలెట్స్ క్లీనింగ్ చేసేందుకు ప్రభుత్వం 200 రూపాయలు ఇవ్వటం బాధాకరం. ఈ జీతానికి ఎనిమిది గంటలు పని చేయటం అంటే వారి శ్రమని ప్రభుత్వం గుర్తించక పోవడమే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రోజు కూలి 783 రూపాయలుగా నిర్ణయిస్తే ఆ ప్రకారం చూసుకున్న 24 వేల రూపాయలు ఇవ్వాలి. కానీ 15000 జీతం ఇవ్వాలని ఆయా వర్కులు డిమాండ్ చేస్తున్నారు అన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న మిడ్ డే మీల్స్ వర్కర్స్ కి మెనూ పెంచకపోవడం వారికి ఇచ్చే అలవెన్స్ 3000 రూపాయలు కూడా రెగ్యులర్గా ఇవ్వకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుప్రీంకోర్టు సైతం కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన ప్రభుత్వాలకు చలనం లేకపోవడం దురదృష్టకరం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ మనిషిని పెట్టేందుకు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. 20 సంవత్సరాలు పని చేసిన కార్మికులను నిర్లక్ష్యంగా రాజకీయ ఒత్తిడి వల్ల తొలగించే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం వారి సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.వి. రమణ జి. హరికృష్ణారెడ్డి, ఆయా వర్కర్ల జిల్లా నాయకులు కోనేరు లక్ష్మి, కౌశల్య, కొప్పుల కుమార్, మిరావాలి, పిడబ్ల్యు నగర అధ్యక్షురాలు ఆసియా మాట్లాడుతూ వారి ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుత్త ఝాన్సీ రాణి, శేషం ప్రభారాణి, ఎస్కే మైమున్ అరుణోదయ శ్రీను, షేక్ బాజీ, నాని, హేమ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణీ డ్యామ్‌లోకి దూకి యువకుడు ఆత్మహత్య

చంద్రగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మద్యం మత్తులో కళ్యాణీ డ్యామ్‌లోకి దూకిన డ్రైవర్ మురళీమోహన్ (35) మృతి చెందాడు. వివరాల్లోకెళితే.. పుంగనూరుకు చెందిన ముగ్గురు డ్రైవర్లు సుబ్రమణ్యం, గంగరాజు, మురళీ మోహన్ మద్యం మానేందుకు చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ప్రమాణం చేయడానికి బయలుదేరారు. మార్గమధ్యలో కళ్యాణీ డ్యామ్‌ను తిలకించేందుకు వెళ్ళారు. ముగ్గురూ వెళుతుండగా మురళీ మోహన్ అకస్మాత్తుగా డ్యామ్‌లోకి దూకేశాడు. దీంతో భయాందోళనకు గురైన సహచరులు అక్కడి నుండి పారిపోయి పుంగనూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పుంగనూరు పోలీసులు చంద్రగిరి సిఐ సురేష్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. సిఐ సురేష్‌కుమార్, ఎస్ఐ అరుణాచలం తమ సిబ్బందితో డ్యామ్ వద్దకు చేరుకుని గజీతగాళ్ళతో మృతదేహం కొరకు గాలింపు చేపట్టారు. ఆదివారం మృతదేహం లభ్యం కాకపోవడంతో వెనుదిరిగారు. మురళీమోహన్ మృతి పట్ల కేసు నమోదు చేసిన పోలీసులు మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# న్యూఢిల్లీ నమూనా, అమరావతి ప్రణాళిక.. ఏది సరైన దారి?



*- ట్విట్టర్ వేదికగా ప్రశ్నించిన విజయసాయిరెడ్డి*

**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
భారత రాజధాని న్యూ ఢిల్లీ నగర అభివృద్ధి మరోసారి చర్చకు వస్తోంది. 1911లో స్థాపితమైన ఈ నగరాన్ని ప్రముఖ శిల్పులు ఏడ్విన్ లూటీయెన్స్, హెర్బర్ట్ బేకారి రూపకల్పన చేశారు. సుమారు 42.7 చదరపు కిలోమీటర్ల పరిధిలో నిర్మించిన ఈ రాజధానిలో రాష్ట్రపతి భవన్, పార్లమెంట్ హౌస్ వంటి ముఖ్య ప్రభుత్వ భవనాలు సమర్థంగా స్థానం పొందాయి. 1931లో పూర్తయిన ఈ నిర్మాణానికి అప్పట్లో సుమారు రూ.10 కోట్లు ఖర్చయినట్లు అంచనా. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిత రాజధాని అమరావతి విషయానికి వస్తే, ఇది సుమారు 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు ఉన్నాయి. దీనికి రూ.1-1.5 లక్షల కోట్ల వ్యయం అవసరమవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ భారీ ఖర్చు ప్రధానంగా రుణాలపై ఆధారపడే అవకాశం ఉండటంతో ఆర్థిక సమర్థతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయనిఖి ట్విట్టర్ ద్వారా విజయసాయిరెడ్డి వివరించారు. ఖినిపుణుల అభిప్రాయం ప్రకారం, న్యూఢిల్లీ వంటి చారిత్రక నగరంతో అమరావతి పోలిక చేయడం సులభం కాదు. కాలం, అవసరాలు, నగర విస్తీర్ణం, ఆధునిక మౌలిక వసతుల వ్యయం.. అల్ దేజ్ ఫ్యాక్టర్స్ మేక్ ఏ డైరెక్ట్ కంపరిసన్ కాంప్లెక్స్. అయినా, రాజధాని నిర్మాణంలో ఖర్చు నియంత్రణ, ప్రాధాన్యతల క్రమపద్ధతి, దశలవారీ అభివృద్ధి వంటి అంశాలపై చర్చ కొనసాగుతోందిఖి అంటూ ట్విట్టర్ ద్వారా విజయసాయిరెడ్డి వివరించారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త


# చందనోత్సవానికి అంతా సిద్ధం

**- లక్ష యాభైవేలు మంది భక్తులు వస్తారని అంచనా విద్యుత్ దీపాలంకరణలో సింహాగిరి**

**సింహాచలం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**
దేశంలోనే అతి పవిత్రమైన దేవాలయాల్లో ఒకటేనా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో చందనోత్సవంలో భాగంగా వైశాఖ శుద్ధతదియ భక్తకోటి ఎంతో ఆత్రంతో ఎదురు చూస్తున్న రోజు వచ్చేసింది. హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం.. హిరణ్య కశ్యపుడుని వధించి ప్రహ్లాదుడిని రక్షించిన నరసింహావతార కలయికతో శ్రీ మహావిష్ణువు. యుగళావతారుడై దర్శనమివ్వనున్నాడు. నిజరూప దర్శనానికి సింహాద్రి నాథుడు సైతం అంతే ఆత్రంతో సంసిద్ధమవుతున్నాడు. వైశాఖ శుద్ధ తదియ పర్వదినం సందర్భంగా నరహరి నిజరూప దర్శన భాగ్యం సోమవారం భక్తులకు కలగనుంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సుప్రభాత సేవతో అర్చకులు స్వామవారిని మేల్కొలుపుతారు. ఒకవైపు ఘంగానాదం జరుగుతుండగా పండితులు చతుర్వేదాలు పారాయణ చేస్తుండగా అర్చక పెద్దలు అంతరాలయంలోకి ప్రవేశించి వెండి బొరిగెలతో శ్రీగంధాన్ని పొత్తి వస్త్రాన్ని అత్యంత సున్నితంగా తొలగించి వరాహ నారసింహుడిని నిజరూపంలోకి తీసుకువస్తారు. పట్టు వస్త్రాలతో పాటు శిరస్సు, హృదయంపైన సుగంధభరిత పచ్చి గంధం ముద్దలను అలంకరిస్తారు. అనంతరం ఆరాధన చేసి శీతలం, వడపప్పు, ఫలాలను అరగింపు చేసి, మంగళ శాసనం పూర్తి చేస్తారు. ఆలయంలో పూర్వాచారాన్ని అనుసరించి వ్యవస్థాపక ధర్మకర్తల కుటుంబ సభ్యులైన పూసపాటి వంశీయులు శ్రీగంధం చెక్క పట్టు వస్త్రాలు సమర్పించగా అధికారులు, అర్చకులు వీరికి తొలి దర్శనభాగ్యాన్ని కల్పించడంతో చందనయాత్ర ప్రారంభమవుతుంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున, తిరుమల తిరుపతి దేవస్థానం తరపున వారి ప్రతినిధులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సౌకర్యాలు అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో సింహాచలం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. పొత్తి వస్త్రం సమర్పణ !నిజరూప దర్శనం

మిగతా 8..లో







## నక్కపల్లి జాతీయ రహదారిపై

# బోల్తా పడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

*- తృతిలో తప్పిన ప్రమాదం.. ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు!*
*- సహాయ చర్యలు చేపట్టిన పోలీసులు.. 30 మందికి గాయాలు*





**(నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**
నక్కపల్లి జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన త్రుటిలో ప్రమాదం తప్పిన సంఘటన.! ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుంచి చెన్నై వెళ్లేందుకు భువనేశ్వర్ లో శనివారం సాయంత్రం గుంటూరు జిల్లా కాకునూరు కి చెందిన డ్రైవర్ చైతన్య నక్కపల్లికి చెందిన మరో డ్రైవర్ గణపతి శ్రీనివాస్ మండలంలోని ఉద్దండ పురం చెందిన క్లీనర్ రామాల రామకృష్ణ లు కలిసి శ్యామూలి బస్సు లో ఏలూరు విజయవాడ నెల్లూరు తో పాటు చెన్నై వెళ్లేందుకు 30 మంది ప్రయాణికులు కల్పనా ప్రధాన్ ,సుందర్ అవినాష్ ,ముదిలి, జయంతి ,మురళి, బ్యూటీ ప్రధాన్, అవినాష్ బెహరా, రాజేష్ ,ఎం. జగదీశ్వరరావు, వీర వెంకట నాగరాజు, కనకలక్ష్మి, ఎం. పాస్వర్ని ,మునిస్వామి, ఎం .రాజేష్ ,ఎం. అరుందాస్ ,సరిల్, సత్యాజిత్ సాహు ,విక్రమ పాల్, ప్రదీప్ తదితరులను ఎక్కించుకున్నారు. భువనేశ్వర్ నుంచి అనకాపల్లి కి వచ్చేసరికి ఇంధనం కోసం బంకులో నిలిపివేసి ఇంధనం లోడ్ అయిన వెంటనే అర్ధరాత్రి సమయంలో విజయవాడ వైపు బయలుదేరారు .నక్కపల్లి వారపు సంత వద్దకు వచ్చేసరికి డ్రైవర్ చైతన్య ఒకసారిగా నిద్రమత్తులోకి వెళ్లిపోవడంతో బస్సు బోల్తా పడింది. ఆదివారం తెల్లవారుజాము మూడు గంటల సమయంలో సంఘటన జరగడంతో ఒక్కసారిగా రహదారిపై ఎవరూ లేకపోవడంతో ప్రయాణికులు ఆర్తనాదాలు విన్న పక్కనే ఉన్న కాలనీవాసులు పరుగులు పెట్టి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ప్రయాణికులు కొంతమంది అద్దాలు పగలగొట్టి బయటకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే సిఐ జూరెడ్డి మురళి, పాయకరావుపేట సీఐ అప్పన్న ,ఎస్ఐ సన్నీ బాబు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది తో పాటు ఎన్ హెచ్ పెట్రోలియం సిబ్బంది హుటాహుటిన చేరుకొని బస్సులో ఇరుక్కుపోయిన ప్రయాణికులను బయటికి తీసే ప్రయత్నం స్థానికుల సహకారంతో ముమ్మరం చేశారు. సీఐ మురళి అందుబాటులో ఉన్న అంబులెన్సులు రప్పించి గాయపడిన వారిని స్థానిక 50 పడకల ఆసుపత్రికి తరలించారు. బయటికి తీసి వారి పరిస్థితిని చూసిన పోలీసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. స్వల్ప గాయాలతో 26 మంది వరకు బయటపడటం మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించారు. తెల్లవారుజామున జాతీయ రహదారి పక్కనే బస్సు బోల్తాపడడంతో ప్రతి వ్యక్తిని ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై ఏం జరుగుతుందో ఎవరికీ అంతు పట్టణ పరిస్థితి ధైర్యసహసాలతో పోలీసులు ప్రయాణికులు బయటికి తీసి వారి రక్షించే ప్రయత్నం చేశారు. డ్రైవర్ చైతన్య విజయవాడ వరకు బస్సు నడిపి అక్కడ మరో డ్రైవర్ మార్చాల్సి ఉందని కానీ చైతన్య నక్కపల్లి వద్దకు వచ్చేసరికి నిద్రమత్తులోకి జారిపోవడంతో ఒక్కసారిగా బస్సు బోల్తా పడిందని క్లీనర్ రామాల రామకృష్ణ పోలీసులకు తెలిపారు. బస్సులో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేటట్లు సీఐ మురళి దగ్గర్లో ఉన్న హాస్టల్లో అన్ని ఏర్పాట్లు చేసి వారికి సహాయ చర్యలు చేపట్టారు . బస్సు యజమాని ప్రమాద విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి మరో ప్రైవేట్ బస్సులు పంపించడంతో ఆ బస్సులో స్వల్పంగా గాయపడిన వారు

మిగతా 8..లో

## పోలాండ్‌లో మృతి చెందిన విశాఖవాసి

**- మృతదేహం స్వదేశానికి తరలింపు ప్రక్రియ వేగవంతం**



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**
పోలాండ్ దేశంలోని వార్సా నగరంలో మృతి చెందిన విశాఖపట్నం జిల్లాకు చెందిన గోకేటి ప్రసాద్ బాబు మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియను వేగవంతంగా కొనసాగుతోంది. హోం మంత్రిత్వ శాఖ అనుమతితో ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్‌ఫండ్ (ఐసీడబ్ల్యూఎఫ్) ద్వారా మృతదేహాన్ని భారత్‌కు రప్పించే ఏర్పాట్లు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మృతదేహాన్ని వార్సా నుంచి టర్కీ దేశంలోని ఇస్తాంబుల్ మీదుగా హైదరాబాద్‌కు విమాన మార్గంలో చేరుకోనుంది.. అనంతరం మృతదేహాన్ని విశాఖపట్నానికి తరలించేందుకు ఓపస్ట్ ఫ్యూనరల్ సర్వీసెస్ సంస్థ కుటుంబ సభ్యులతో కలిసి సమన్వయం చేస్తోంది. గోకేటి ప్రసాద్ బాబు మరణవార్త తెలిసిన వెంటనే విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ స్పందించి, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి రప్పించే ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఉపాది కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు:గోకేటి ప్రసాద్ బాబు (45) స్వస్థలం విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం రేఖవానిపాలెం పంచాయతీ, మహాలక్ష్మీపురం. ఆయనకు భార్య రమ్య మయి,తొమ్మిదేళ్ల కుమారుడు గణేష్ కుమార్ ఉన్నారు. తల్లి గోకేటి సీతయ్యమ్మ, సుమారు ఎనిమిది నెలల క్రితం ఉపాది కోసం వెల్డర్‌గా పోలాండ్ వెళ్లాడు... ఈ నెల 4వ తేదీన అనారోగ్యంతో ఆయన మరణించినట్లు అక్కడి తోటి ఉద్యోగుల ద్వారా కుటుంబ సభ్యులకు తెలిసింది..



## ఎస్ రాయవరం గురజాడ గ్రామం ఆధ్యాత్మిక కేంద్రం

**- ఏకశిలతో 18 పడి మెట్లు 26వ తేదీన ప్రారంభోత్సవం**




**(ఎస్ రాయవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త)**
మండల కేంద్రమైన ఎస్ రాయవరం గురజాడ గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. అయ్యప్పస్వామి నూతన ఆలయాన్ని ఈ నెల తేదీ 26వ తేదీన ప్రారంబించి విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ధ్వజస్తంబాన్ని ఆవిష్కరిస్తారు. ఈ నెల 26వ తేదీన విగ్రహాల ప్రతిష్ట ఆలయ ప్రారంబోత్సవ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యంత పవిత్రమైన, అధ్యాత్మిక ప్రత్యేకత కల్గిన 18 పడి మెట్లును ఏకశిలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తరాంధ్రలో ఇంతవరకు ఎక్కడా లేని విదంగా ఏకశిలతో 18 మెట్లను నిర్మించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పవచ్చు సుమారు రూ.20 లక్షలు వెచ్చించి పల్నాడు జిల్లా చిలకలూరిపేట ప్రాంతం నుంచిఏక శిలను రప్పించారు.హయగ్రీవాచారి అనే శిల్పి బృందం ఇక్కడకు వచ్చి, ఏక శిలను 18 మెట్లుగా చెక్కారు. ఈ 18 పడిమెట్లు మనిషిలోని వివిధ అవస్థలను, ప్రకృతి శక్తులను సూచిస్తాయి .మొదటి 5మెట్లు మనిషిలోని పంచేంద్రియాలు సూచిస్తాయి. తదుపరి 8మెట్లు అష్టరాగాలను సూచిస్తాయ ని, తదుపరి మూడు మెట్లు సత్వ,రజో,తమో గుణాలను సూచిస్తాయి. చివరి రెండుమెట్లు విద్య, అవిద్యను సూచిస్తాయని అయ్యప్ప భక్తులు తెలిపారు. ఇంతటి పవిత్రమైన అయ్యప్ప ఆలయం ప్రారంభోత్సవ రోజున ఇరుముడి తలపై పెట్టి 18మెట్లు ఎక్కి తొలిసారి అయ్యప్ప ను దర్శించుకునే భాగ్యం కల్గిన వారంతా ధన్యలేనని గురుస్వాములు తెలియజేశారు. మండల కేంద్రంలో ఇప్పటికే గ్రామదేవత నూకాంబిక అమ్మవారు, బుర్రేశ్వర స్వామి శివాలయం శిరిడి సాయిబాబా ఆలయం వెంకటేశ్వర స్వామి ఆలయం దుర్గాంబికా ఆలయం గ్రామదేవత ఆలయాలు ఉపాలయాలు ఇప్పటికే ఆధ్యాత్మిక కేంద్రముగా మారింది. భారీ సంఖ్యలో భక్తులు విరాళాలు కూడా అందజేయడం గొప్ప విశేషం.ఈ ఆలయాలతో పాటు ఇప్పుడు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభం ఎంతో ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ గ్రామము చేసుకున్న గ్రామ ప్రజలు అదృష్టమని అయ్యప్ప స్వామి భక్తులు పెద్దలు తెలియజేస్తున్నారు.



# సింహగిరిపై భక్తులకు జీవీఎంసీ ఏర్పాట్లు

**- చందనోత్సవంలో జీవీఎంసీ అధికారులు విధుల నిర్వహణలో జాగ్రత్తలు పాటించండి - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**






**విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామి సింహాచలం చందనోత్సవంలో సింహగిరిపై భక్తుల సౌకర్యార్థం జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని , అలాగే జీవీఎంసీ ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్లకు అధికారులకు, ఇంజనీర్లకు, ఉద్యోగులకు కేటాయించిన విధులలో లోపాలు లేకుండా భక్తులకు సేవలందించేలా జాగ్రత్తలను పాటిస్తూ విధులను నిర్వహించాలని ఆదేశించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవ కార్యక్రమానికి సోమవారం సింహగిరికి అధిక సంఖ్యలో అప్పన్న స్వామి దర్శనం కొరకు భక్తులు రానున్నందున.., భక్తులకు సేవలు అందించేలా వారి సౌకర్యార్థం 185 స్టాళ్లలో తాగునీరును , సేవలందించేందుకు తగిన సిబ్బందిని, పారిశుద్ధ్య విధుల కొరకు పారిశుద్ధ్య కార్మికులను, మొబైల్ టాయిలెట్ల నిర్వహణ కొరకు తగినంత నీటి సరఫరాను తదితర సౌకర్యాలు సర్వం సిద్ధం చేశామన్నారు. కేటాయించిన అధికారులకు విధుల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని ఆదేశించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. సింహగిరిపై క్యూ లైన్ లలో, సూచిత ద్వారాలలో అధికారులను, ఉద్యోగులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయడమైనదని , భక్తులకు అందించే సేవలలో లోపాలు లేకుండా సమాచారం నిమిత్తమై వాకీటాకుల ద్వారా నిత్య పర్యవేక్షణ చేసేందుకు అవసరమగు ఏర్పాట్లు చేయడమైనదని కమిషనర్ తెలిపారు. తాగు నీటి సరఫరాకు సంబంధించి భక్తుల కొరకు 6 వేలు బబుల్ వాటర్ క్యాన్లు, 40 వేల 250 ఎంఎల్ వాటర్ బాటిల్స్, 20 వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా మొబైల్ టాయిలెట్ల నిర్వహణ కొరకు, 185 తాగునీరు స్టాళ్లు ( కొండపైన 165 కొండ దిగువున 20 స్టాళ్లు), వాటర్ స్టాళ్లలో 19వ తేదీ సాయంత్రం నుండి 21వ తేదీ ఉదయం వరకు 3 షిఫ్టులలో భక్తులకు సేవలందించేందుకు 1060 మంది వర్కర్లను ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 60 లీటర్ల కెపాసిటీ గల 600 డస్ట్ బిన్ లను, 2 జెసిబిలను, 2 బాబ్ కాట్ లను,8 ట్రిప్పర్లను, 20 కంపాక్టర్ బిన్నులను,8 డంపర్ బిన్ను లను , 1860 మంది పారిశుద్ధ్య కార్మికులను,40 సూపర్వైజర్లను, 67 వార్డు కార్యదర్శిలను, ఏర్పాటు చేయడమైనదని , సింహాచలం దేవస్థానం ఏర్పాటుచేసిన 372 మొబైల్ టాయిలెట్లకు నిర్వహణ బాధ్యతలను జీవీఎంసీ చేపట్టడమైనదని కమిషనర్ తెలిపారు. సింహగిరిపై దర్శనానికి వస్తున్న భక్తులు ప్రసాదం స్వీకరించిన అనంతరం వ్యర్థాలను ఆలయ ప్రదేశాలలో, క్యూ లైన్ లలో ప్లాస్టిక్ వాటర్ బాటళ్లను, క్యారీ బ్యాగులను, ఇతర వ్యర్థాలను బహిరంగంగా పడవేయకుండా సమీపంలో ఉన్న డస్ట్ బిన్లను మాత్రమే ఉపయోగించాలని , త్రాగునీరును వృధా చేయరాదని, జీవీఎంసీ, ఇతర డిపార్ట్మెంట్ అధికారులకు, ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని భక్తులకు, నగర ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## 12వ వార్డులో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో సమావేశం

- ముఖ్య అతిథులుగా పేడాడ రమణి కుమారి, మొల్లి అప్పారావు

**ఆరిలోవ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల 12వ వార్డులో వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గం పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో కమిటీల నిర్మాణంపై వార్డు అధ్యక్షులకు సహకరించాలని, త్వరలో జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పాల్గొనడానికి బిఎల్ఎలు సిద్ధం కావాలని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డుల్లో వైయస్సార్ జెండా ఎగర వేసి విజయం దిశగా ముందుకు అడుగులు వేయాలని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ విభాగం కార్యదర్శి సత్తి మందారెడ్డి, జిల్లా మున్సిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నేటి సుబ్బారెడ్డి, కొండమ్మ , మోహన్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు మువ్వల శ్రీను, వార్డు బూత్ కమిటీ అధ్యక్షులు ఈగల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**ఆరిలోవ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**




స్థానిక 10వ వార్డు రవీంద్ర నగర్ ఆఖరి బస్టాండ్ వద్ద ఆదివారం భారతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 34 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కేశవరావు మాట్లాడుతూ... మా సంస్థ తరపున స్వచ్ఛంద కార్యక్రమాలు జోరుగా కొనసాగిస్తున్నామని, ఉచిత వైద్య శిబిరాలు, అనాథ పిల్లలకు బట్టలు, రోడ్లపై ఉన్న అనాథలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో నేషనల్ డైరెక్టర్ గణపతి రావు, నేషనల్ ఆర్గనైజషన్ సెక్రటరీ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రావు, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జ్ రామకృష్ణ, నేషనల్ జనరల్ సెక్రెటరీ ఇస్మానియల్, నేషనల్ డైరెక్టర్ హనుమంతు సత్యారావు, ఆంధ్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు ఆరిలోవ పోలీసులు కౌన్సెలింగ్

- సన్మార్గంలో నడవాలని సూచన

**ఆరిలోవ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**



నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలు మేరకు ఆదివారం ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్. మల్లేశ్వరరావు మార్గదర్శకత్వంలో శాంతిభద్రతల ఎస్సైలు వై.కృష్ణ , రాజేశ్వరి, క్రైమ్ ఎస్ ఐ హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి ప్రవర్తనపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత ప్రవర్తన కుటుంబం, సమాజంపై ప్రభావం చూపుతుందని, కుటుంబ గౌరవం నిలబెట్టుకోవాలంటే సన్మార్గంలో నడవాలని వివరించారు. క్రమశిక్షణతో జీవనం సాగిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం పోలీసులకు సహకరించాలని కోరారు.

## అన్నమాచార్య సంకీర్తనా పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

**విశాఖపట్నం ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారధ్యంలో అన్నమాచార్యుల వారి జయంతి సందర్భంగా ఈనెల 25వ తేదీ శనివారం నాడు ఉదయం 9 గంటలకు ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో అన్నమాచార్య సంకీర్తన పోటీలను 4 విభాగాలుగా నిర్వహిస్తున్నారు . పోటీలకు సంబంధించిన గోడపత్రికను శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం ప్రధాన అర్చకులు శ్రీపాంచరాత్ర ఆగమ పండితులు శ్రీమాన్ జి శేషాచార్య స్వామి ఆలయ సన్నిధానంలో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ సంకీర్తన పోటీలలో పాల్గొనే పోటీదారులు శృతికి లయకి ప్రాధాన్యతనిచ్చి తద్వారా అన్నమాచార్య సంకీర్తన శ్రావ్యంగా గానం చేసి విజేతలుగా నిలవాలని పేర్కొన్నారు. గత 5 సంవత్సరాలుగా సంకీర్తన పోటీలు నిర్వహిస్తున్న సంస్థ అధినేత వి ప్రభాకర్ను వారి ప్రతినిధులను అభినందించారు. అన్నమాచార్య సంకీర్తనా పోటీల గోడ పత్రిక అష్కరణలో సంస్థ కార్యదర్శి ఎం ఎస్ మాధవ్ , ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్ వి సత్యనారాయణ , కోఆర్డినేటర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కొణతాలరాజు, ఎం వరప్రసాద్ కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు .

## మధుమంజరి నూతన సాంస్కృతిక సేవా సంస్థ ప్రారంభం

**విశాఖపట్నం ఏప్రిల్ 19 ప్రభాతవార్త**




ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి వివిధ శాఖలలో ఇంజనీర్లుగా పదవీ విరమణ చేసిన బి ఉమాశంకర్ , చింతావెంకట్ , ఎం వి ఎన్ వెంకటరావు , ఏ బలరామకృష్ణ , ఎమ్మెస్ కుమార్ ఐదుగురు కలిసి మధుమంజరి అనే సాంస్కృతిక నూతన సంస్థను ఏర్పాటు చేశారు . ఈ నూతన సాంస్కృతిక సంస్థ మధుమంజరిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , సన్మూర్తి , చెన్నా తిరుమలరావు , ఫణిస్వామి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం అతిధులు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహానగర విశాఖలో నూతనంగా ఆవిర్భవించిన మధుమంజరి సంస్థ సాంస్కృతికపరంగా మంచి పేరు ప్రఖ్యాతలను పొందాలని ఆకాంక్షించారు . ప్రారంభోత్సవం అనంతరం గాయకులుగా బి ఉమాశంకర్, చింతా వెంకట్ , ఏ బలరామకృష్ణ, ఎం వి ఎన్ వెంకటరావు , ఎమ్మెస్ కుమార్ సహచర గాయనియమణులు కె భాగ్యలక్ష్మి , శ్రీవల్లి, కుమారి జయంతి, కుమారి సత్యశ్రీ లతో తెలుగు మరియు హిందీ చలనచిత్ర గీతాలను మధురంగా అలపించి తొలి ప్రయత్నం లోనే ప్రేక్షకుల

## బహుజన బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న

- మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త**



స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజన నేత సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య కొనియాడారు. లచ్చన్న వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం 87వ వార్డులో సెట్టిబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతలపూడి మాట్లాడుతూ లచ్చన్న ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బహుజనుల అభ్యున్నతికి ఆయన చూపిన బాట నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఇల్లపు రాము, వేణుబాబు, కోమటి శ్రీనివాసరావు, సంఘం ప్రతినిధులు గెద్దాడ రాంబాబు, ఈశ్వరరావు, గుంట్ల శ్రీను, నూకరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు ఘనంగా శుభాకాంక్షలు

- 71వ వార్డు తెదేపా శ్రేణుల అభినందనలు

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును 71వ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 71వ వార్డు మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు, వార్డు పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు, ప్రధాన కార్యదర్శి పైడి రామచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి పల్లా శ్రీనివాసరావు నాయకత్వం ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు ఉపాధ్యక్షులు నక్క రాజారావు, మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, కోశాధికారి ఆరంగి గోపాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణ, బూత్ ఇంచార్జ్ రంగోలి లక్ష్మినాయుడు, పార్టీ నాయకులు పెతకంశెట్టి జగన్మోహన్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా పథంలో సత్యసాయి సంస్థలు

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**



సామాజిక సేవలో సత్యసాయి సేవా సంస్థలు అగ్రగామిగా ఉంటున్నాయని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. 74వ వార్డు వెంపళ్ళనగర్‌లో సత్యసాయి భజన మండలి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. పేదల ఆకలి తీర్చడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంలో సత్యసాయి సంస్థల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎన్ టి యు సి కార్మికులకు అండగా ఉండాలి: ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక, ఏప్రిల్ 19,ప్రభాతవార్త**



కష్టపడి పనిచేసే కార్మికులకు టి.ఎన్.టి.యు.సి ఎల్లప్పుడూ అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లాను ఆదివారం విశాఖ జిల్లా టి.ఎన్.టి.యు.సి కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల్లో గ్రూపు రాజకీయాలకు తావులేకుండా కార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. మేడే ఉత్సవాల్లో శ్రమశక్తి అవార్డుల సంఖ్యను పెంచాలని టి ఎన్ టి యు సి నాయకులు నక్క లక్ష్మణరావు, కొర్రాయి నాగార్జునరావు ఎమ్మెల్యేకు విన్నవించారు. నేతలు వెంకటరమణమూర్తి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పోర్టులో ప్రమాదం..అసోం కార్మికుడి దుర్మరణం

- బార్జ్ లాకింగ్ పిన్ తగిలి మెడకు తీవ్ర గాయం
- మల్కాపురం పోలీసుల కేసు నమోదు

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :**

విశాఖ పోర్టు పరిధిలోని ఆయిల్ వార్ఫ్ జెట్టీ వద్ద జరిగిన ప్రమాదంలో అసోంకు చెందిన ఓ హెల్పర్ మృతి చెందాడు. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అసోం రాష్ట్రానికి చెందిన దీపక్ కిషన్ (30) పోర్టులో సెమ్ ఇండియా ప్రాజెక్ట్స్ సంస్థలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 17న మధ్యాహ్నం ఐఎన్ఎస్ శాతవాహన సమీపంలోని వాటర్ ఛానల్‌లో డ్రెడ్జింగ్ పనులు ముగించుకుని బార్జ్‌ను ఒడ్డుకు చేర్చారు. ఈ క్రమంలో బార్జ్ (పడవ వంటిది) కు ఉన్న ఖిస్పడ్ఖి లాకింగ్ పిన్‌ను తొలగించే క్రమంలో దీపక్ అజాగ్రత్తగా ఆ పిన్‌ను అక్కడే వదిలేశాడు. సముద్రపు అలల తాకిడికి బార్జ్ ఒక్కసారిగా ఊగడంతో ఆ ఇనుప పిన్ పైకి ఎగసి దీపక్ మెడకు బలంగా తగిలింది. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి బావమరిది సంజు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాపురం సీఐ జి.అప్పారావు కేసు నమోదు చేశారు. ఆదివారం మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## దీర్ఘకాలంగా యాంటాసిడ్ మాత్రలు వాడటం ఆరోగ్యానికి హానికరం

- మెడికవర్ వైద్యులు శ్రీనివాస్ నిష్ఠల

**ఆరిలోవ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**



దీర్ఘకాలంగా వేసుకునే యాంటాసిడ్ మాత్రలు కారణంగా ఆరోగ్యానికి హానికరమని, ఆమ్లత్వం, చాతిలో మంట కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వచ్చినప్పుడు చాలామంది వెంటనే యాంటాసిడ్ మాత్రలు ఆశ్రయిస్తారని అది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని మెడికవర్ హాస్పిటల్స్ ఇంటర్వెన్షనల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ హైపాటాలజిస్ట్ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ నిష్ఠల అన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. యాంటాసిడ్ లను ఎక్కువకాలం వాడటం వల్ల గుండె వ్యాధులు, మధుమేహం, మూత్రపిండ సమస్యలున్న రోగుల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతాయన్నారు. వైద్యుల సూచన లేకుండా ఫాంటాసిడ్ మాత్రలను 4 నుంచి 8 వారాల కంటే ఎక్కువ కాలం వాడకూడదని, దీర్ఘకాలంగా వాడుతున్న వారు పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భారతదేశంలో ఆసుపత్రులకు వచ్చే రోగుల్లో 50 మంది పైగా యాంటాసిడ్స్ సూచించబడుతున్నప్పటికీ అందులో సుమారు 30 శాతం మంది సూచించిన కాలాన్ని మించి వాటిని కొనసాగిస్తున్నారన్నారు. ఇంకా అనేకమంది ఫార్మాసిస్ లో కొనుగోలు చేసి నిరంతరం వాడుతున్నారన్నారు. సరైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా ఈ సమస్యలను సులభంగా నివారించవచ్చునని డాక్టర్ శ్రీనివాస్ నిష్ఠల సూచించారు.

## న్యాయ విద్యలో మెరుగైన ప్రతిభ

- ఏయూ శతాబ్ది వేడుకల్లో ఎన్బిఎం లా కాలేజీకి ప్రతిష్టాత్మక గౌరవం
- ఉత్తమ అనుబంధ కళాశాలగా ఎన్.బి.ఎం న్యాయ కళాశాల
- ఎంపి అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎన్బిఎం బృందం

**(విశాఖపట్నం ప్రభాతవార్త)**




ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎన్.బి.ఎం న్యాయ కళాశాలకు ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. అనుబంధ కళాశాలల విభాగంలో "బెస్ట్ పెర్ఫార్మింగ్ అఫిలియేటెడ్ కాలేజ్"గా ఎంపికై ఉత్తమ కళాశాల అవార్డును అందుకుంది. విద్యా రంగంలో నిరంతరం నాణ్యతను కాపాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషికి గాను ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి అవార్డును స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ, ఈ అవార్డు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషికి ప్రతిఫలమని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యను అందిస్తూ ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విగ్నాన్ విశ్వవిద్యాలయం చైర్మన్ ఎల్. రత్తయ్య మాట్లాడుతూ, విద్యాసంస్థలు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనుబంధ కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలు విద్యా రంగానికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని, అనుబంధ కళాశాలలు పరిశోధన, వినూత్నత, నైపుణ్యాభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్య కమిషనర్ భరత్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఆధునిక కాలానికి అనుగుణంగా న్యాయ విద్యను రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఉందని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పరిశోధనాభివృద్ధి, ప్రాక్టికల్ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీ పడగలిగేలా తయారవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ అనుబంధ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అనుబంధ కళాశాలల మధ్య సమన్వయం పెరిగితే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. గౌరవ అధ్యక్షుడు టి. బలరామ కృష్ణ, కార్యదర్శి జె. రామానాజీలు కూడా విద్యా నాణ్యత పెంపుపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. డీన్ టి.వి. కృష్ణ, రిజిస్ట్రార్ కె. రాంబాబు, ఇతర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు లభించడం పట్ల ఎన్బిఎం కళాశాల డీన్ డి.వి. రమణ, అధ్యాపక బృందం, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ విజయాన్ని మరింత ఉన్నత లక్ష్యాలకు ప్రేరణగా తీసుకుంటామని తెలిపారు.

## జోన్1 పంచాయతీ అభివృద్ధి అధికారుల ఆత్మీయ సమావేశం

**ఆనందపురం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జోన్1 పంచాయతీ అభివృద్ధి అధికారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో గల పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొని వివిధ రకాల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జోన్1 ఉద్యోగుల తాత్కాలిక కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీవో 60 ని రద్దు చేసి, జీవో 91 ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ దీనివలన 8400 మంది పీడీఓలకు న్యాయం జరుగుతుందని వివరించారు. డిప్యూటీ ఎంపీడీఓ, రూర్బన్ పంచాయతీలలో పీడీఓలకు ఉన్న సంఖ్యను దృష్టిలో పెట్టుకుని పీడీఓలకే అధికంగా ఇవ్వాలని కోరుతూ ఆ అంశం పై చర్చించారు. ఇదివరకే జోన్1 లో పిఆర్ డిప్యూటీ ఎంపిడిఓలను, ఎస్ జి ఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపిడిఓలను అధికంగా పదోన్నతుల్లో సీనియర్ అసిస్టెంట్ లతో భర్తీ చేశారని ఇక పై ఇచ్చే పదోన్నతిలో పిడిఓల శాతం భర్తీ అయ్యే వరకు మొత్తంగా పిడిఓలకే ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకాభిప్రాయం తీర్మానం చేశారు.

## కరాటేతోనే ఆత్మరక్షణ, క్రమశిక్షణ సినీ నటుడు సుమన్, భాజపా నేత కేఎన్ఆర్

**గాజువాక,ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు జీవితంలో అద్భుతమైన క్రమశిక్షణ అలవడుతుందని ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జాతీయ అధ్యక్షుడు సుమన్ తల్వార్ అన్నారు. గాజువాక ఉక్కునగరం క్లబ్ హాల్లో భారత్ వొడాకాయ్ కరాటే డు అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు సిహెచ్ సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్టు పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా భాజపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో ప్రతి ఒక్కరూ యుద్ధ విద్యల్లో ప్రావీణ్యం సంపాదించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణిస్తూనే చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వైట్, గ్రీన్, ఆరెంజ్, పర్పుల్, యెల్లో, బ్లూ, బ్లాక్ బెల్టులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. వచ్చే నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల ట్రోఫీని ఈ సందర్భంగా అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబు, సీనియర్ కోచ్‌లు రాము, గోవర్ధన్, అగస్త్య, నాయకులు బొత్స దిలీప్ కుమార్, రాజు, పుష్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం ప్రారంభం

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త**



జీవీఎంసీ 62వ వార్డు జనతా కాలనీలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల చిరకాల కోరిక మేరకు సామాజిక అవసరాల కోసం ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రేపు మున్సిపల్ కార్మికుల సమ్మె

**గాజువాక,ఏప్రిల్ 19,ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 21న (మంగళవారం) జీవీఎంసీ పరిధిలో సమ్మె చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఆదివారం చినగంట్యాడ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో యూనియన్ నేత గొలగాని అప్పారావు మాట్లాడారు. అప్కాస్ కార్మికుల వేతనాలు, బకాయిల చెల్లింపుతో పాటు గతంలో జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు, క్లాప్ ఆటో డ్రైవర్లు విధులను బహిష్కరించి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నక్క నాగరాజు, గొల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

vsp10:vsp10.qxd 19-04-2026 22:58 Page 1






## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





అనకాపల్లి ఏప్రిల్ 19 (ప్రభాత వార్త): ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టుపక్కల నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు పాలు అందజేశారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ కళ్యాణం మండపాలు, కొబ్బరి తోటలు భక్తులతో కిక్కిరిసాయి. దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ,కోనేటి సూర్య లక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## భార్య జ్ఞాపకార్థం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) : ప్రముఖ బంగారు వర్తకులు పీలా మోహన్ రావు తను భార్య క్రీస్తు శేషులు పీలా దివ్య తేజ జ్ఞాపకార్థం మెయిన్ రోడ్ షాపు వద్ద ఆదివారం పేదలకు చీరలు పంపిణీ చేసి మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోడ్డేడ శ్రీనివాసరావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మెయిన్ రోడ్ షాపు వద్ద ప్రతిరోజు 365 రోజులు చలివేంద్రాలు నిర్వహిస్తూ ప్రతి సోమవారం బంగారు షాపు వద్ద నిరుపేదలకు 180 మందికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. గ్రామీణ పట్టణ ప్రజలకు దాహం తీర్చేందుకు తన భార్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం చేస్తున్నామని మోహన్ రావు తెలియజేశారు. కార్యక్రమంలో. డి రవి, ఎస్ చిన్ని, ఎం శంకర్, కే అచ్చినాయుడు, నాగరాజు, ఎస్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ త్వరగా కోలుకోవాలని పూజలు



అనకాపల్లి , ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ నాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురైన కారణంగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ భీమరశెట్టి రామ్కి సూచనలతో ప్రసిద్ధి చెందిన సుంకరమెట్ట శ్రీసత్యనారాయణ సూర్యనారాయణ స్వామి, వారి దేవాలయంలో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని, రాష్ట్ర పురాగ అభివృద్ధికి పాటుపడుతున్న ఉప ముఖ్యమంత్రి ఆరోగ్యం కుదుట పడాలని దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో సూర్య భగవానునికి పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్లు కూటమి నాయకులుపాల్గొన్నారు.

## కొణతాల ఆదేశాలతో... బీఆర్‌టీ కాలనీ సమస్య నుంచి విముక్తి




అనకాపల్లి , ఏప్రిల్ 19 (ప్రభాత వార్త): మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలతో బిఆర్టి కాలనీ ప్రాంత ప్రజలకు పొల్యూషన్ నుంచి విముక్తి కలిగిందని కూటమి నాయకులు ఎమ్మెల్యే కొణతాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి మండలం,పిసినికాడ పంచాయతీ , బి ఆర్ టి నగర్ దగ్గరలో అనహిత రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అను బొగ్గు కంపెనీ నుండి వెలువడుతున్న పొల్యూషన్ వల్ల పిసినికాడ, కొత్తూరు , సత్యనారాయణపురం పంచాయతీ ప్రజలందరూ గత ఆరు నెలల నుంచి అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై బిఆర్టి కాలనీ, రామాపురం కాలనీ, కృష్ణాపురం కాలనీ ప్రజలు రెండు పర్యాయాలు ధర్నాగా కంపెనీ దగ్గరికి వెళ్లి కంపెనీ యాజమాన్యానికి వాళ్ళ బాధలు తెలియజేసుకున్నా తరుణంలో కంపెనీ వారు కొంచెం కూడా స్పందించకపోవడంతో మూడు పంచాయతీల కూటమి నాయకులు శాసనసభ్యులు ,మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కి ఈనెల 14న వినతిపత్రం అందించి వాళ్ల సమస్యలు వివరించారు. వెంటనే కొణతాల రామకృష్ణ స్పందించి ఈ విషయాన్ని కలెక్టర్‌తో పొల్యూషన్ బోర్డు కమిటీ వారితో మాట్లాడి వాళ్లకి లెటర్ పూర్వకంగా ఆదేశాలు జారీ చేయడంతో తేదీ 17న శుక్రవారం ఆ బొగ్గు కంపెనీని తక్షణమే ఆపాలని పొల్యూషన్ బోర్డ్ కమిటీ వారు ఆదేశాలు జారీ చేశారు. కొణతాల రామకృష్ణ ప్రజల అభ్యర్థనకి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకుగాను మూడు పంచాయతీల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ఎంపీటీసీ మళ్ల శ్రీనివాసరావు , మేడిశెట్టి సత్యనారాయణ, జ్యోతులు గణేష్, కోన శ్రీనివాసరావు, చదరం నాగేశ్వరరావు, గంగుపాము జగదీష్ , మేడిశెట్టి నూకరాజు,కాండ్రేగుల వెంకటరావు మాస్టర్ , పెదిసెట్టి దుర్గ,బర్ల నాగరాజు, కౌరు చిన ఆడివిరాజు, కొవ్వాడ వాసు,తిమ్మపాత్రుని ప్రవీణ్ పాల్గొన్నారు.

## కశింకోట విద్యార్థికి ఏయూ బెస్ట్ స్టూడెంట్ అవార్డు




కశింకోట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త; కసింకోట గ్రామానికి చెందిన గగనం సాయి శంకర్ దంపతులకు రెండో కుమార్తె గగనం అంజి అనకాపల్లి దాడి వీర నాయుడు డిగ్రీ కాలేజీ లో బీఎస్సీ డేటా సైన్స్ చివరి సంవత్సరం విద్యార్థిని, తన అద్భుతమైన ప్రతిభతో కాలేజ్ టాపర్‌గా నిలిచింది. ఈ వ విజయాన్ని గుర్తిస్తూ విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ లో శనివారం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమెకు"బెస్ట్ స్టూడెంట్ అవార్డు" ప్రదానం చేశారు. కాలేజీ యాజమాన్యం, గ్రామస్తులు అభినందించారు.

## గ్రీన్ క్లబ్ సేలవలు అందరికీ స్ఫూర్తిదాయకం : సీఐ



అనకాపల్లి ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) : పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్న గ్రీన్ క్లబ్ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని పట్టణ సీఐ జి ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం అనకాపల్లి గ్రీన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో గల వివిధ పార్కుల యందు పక్షుల సంరక్షణ కోసం వేసవికాలంలో తీవ్ర ఎండల దృష్ట్యా పక్షులకు తాగునీటి పాత్రలు,ధాన్యపు కుంచులు, గూళ్లను, పార్కుల్లో చెట్లపై ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ జి. ప్రేమ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ పకృతి సమతుల్యతను కాపాడటంలో పక్షులు పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. వేసవిలో నీటి కొరతతో పక్షులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు తిండి గింజలు, తాగునీరు గూళ్ళు, ఏర్పాటు చేస్తున్న గ్రీన్ క్లబ్ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని అభినందించారు. ప్రతి నెలా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతూ, అందర్నీ భాగస్వామ్యం చేయడం మామూలు విషయం కాదని, జీవవైవిధ్య పరిరక్షణలోనూ, విత్తనాల వ్యాప్తిలోనూ పక్షులు పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ మరియు వృక్షమిత్ర వార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు చిన్న నీటి పాత్ర, కొద్దిగా ధాన్యం గింజలు ఉంచితే, అనేక పక్షుల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, ఇది చిన్న చర్య అయినప్పటికీ గొప్ప సేవ అని, మనతోపాటు చిన్న జీవులను బ్రతకనిద్దామని విజ్ఞప్తి చేశారు. గవరపాలెం లో గల పార్క్, మార్కెట్ యార్డ్ , గాంధీనగర్ పార్క్, శారదా నది ఘాట్ వద్దగల పార్క్ యందు 45 ధాన్యపు కుంచులు, తాగునీటి పాత్రలు,గూళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పక్షుల సంరక్షణకై గ్రీన్ క్లబ్ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ , విశ్రాంత అటవీ శాఖ రేంజర్ బీరా వినోద్ కుమార్ , పెంటకోట ఉమామహేశ్వరరావు , జగన్నాథ్ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి ,నైశెట్టి సత్తిబాబు , బేతాళం శేష సాయి , గ్రీన్ క్లబ్ మహిళా విభాగం అధ్యక్షురాలు రావూరి అనిత, గ్రంధి రంజిత, సుంకర పద్మలత , భానుమతి , వై శైలజ అధిక సంఖ్యలో గ్రీన్ క్లబ్ సభ్యులు పాల్గొనడం అయినది.

## నక్కపల్లిలో పూర్వ విద్యార్థుల కలయిక



(నక్కపల్లి, ప్రభాతవార్త), ఏప్రిల్ 19: నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198687లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల బృం దం సుమారు 40ఏళ్ల తరువాత నక్కపల్లి వేదికగా కలుసుకున్నారు. నాలుగు దశాబ్దాల నుంచి ఒక్కసారి కలవని పూర్వ విద్యార్థులు కొంతమంది వుండడంతో వారంతా ఎంతో ఆనందపరవశులయ్యారు. ఆదివారం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కల్యాణమండపంలో సమావేశమయ్యారు. 4 దశాబ్దాల కిందట తరగతి గదుల్లో . మధురస్మృతులను, ఆనాటి అల్లర్లను గుర్తు చేసుకున్నారు. కేక్ కట్ చేశారు. కొన్ని పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆ నాడు అంకితభావంతో బోధన చేసిన గురువులను స్మరించుకున్నారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం అందించాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వంగలపూడి అమలావతి, వై. తాతారావు, నున్న శ్రీను. సుమ, అనూరాధ, సీకోలు కొండబాబు, ఎన్వీఎస్ ఆచార్యులు తదితరులను పూర్వ విద్యార్థుల బృందం ఘనంగా సత్కరించింది.

## అనకాపల్లిలో కదం తొక్కిన మహిళా లోకం




అనకాపల్లి, ఏప్రిల్ 19, (ప్రభాత వార్త) : జిల్లా రాజకీయ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా, ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆధ్వర్యంలో మహిళా లోకం కదం తొక్కింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చారిత్రాత్మక మహిళా బిల్లును అడ్డుకుంటున్న విపక్షాల వైఖరికి నిరసనగా, మహిళల ఆత్మగౌరవాన్ని చాటుతూ ప్లే కార్డులు పట్టుకొని నిర్వహించిన భారీ ర్యాలీతో ఆదివారం అనకాపల్లి పురవీధులు దద్దరిల్లాయి. పట్టణంలోని ప్రధాన కూడలి అయిన నాలుగు రోడ్ల జంక్షన్ మహిళా శక్తితో నిండిపోయింది. సుమారు 1000 మందికి పైగా మహిళలు తమ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ముక్తకంఠంతో నినదించారు.బిజెపి ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) స్వయంగా ర్యాలీని ముందుండి నడిపిస్తూ, మహిళల్లో స్ఫూర్తిని నింపారు. మహిళా సాధికారత బిజెపి ప్రాధాన్యత అనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు.చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుపడుతున్న పార్టీల అసలు రంగును ఈ వేదిక ద్వారా ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ ఆడారి రమాకుమారి, మాట్లాడుతూ మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదని, దేశాన్ని నడిపించే శక్తివంతులు అని అన్నారు.దశాబ్దాల కాలం అధికారంలో ఉండి కూడా మహిళా బిల్లును అటకెక్కించిన కాంగ్రెస్ పార్టీకి, దాని మిత్రపక్షాలకు రాహుల్ గాంధీకి మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ నీచమైన చర్యకు పాల్పడిందన్నారు. ప్రధాని మోదీ మహిళలకు 33 రిజర్వేషన్లు ఇస్తుంటే, దానిని అడ్డుకుంటున్న వారికి బుద్ధి చెప్పేందుకే ఈ ర్యాలీ అని తెలిపారు. అనకాపల్లి గడ్డపై మొదలైన ఈ నారీశక్తి సెగ విపక్షాలకు తగలాల్సిందేనని అన్నారు.వందలాది మంది మహిళలు ఒకే తాటిపైకి వచ్చి ర్యాలీ చేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారూతుంద న్నారు.ఈ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ (బార్ కోడ్) ద్వారా వందలాది మంది తక్షణమే పార్టీ సభ్యత్వం తీసుకుని బిజెపి కుటుంబంలో చేరారు. ఈ కార్యక్రమం ద్వారా అనకాపల్లి ప్రాంతాల్లో బిజెపి గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగినట్లయ్యింది.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు పలక రవి జిల్లా నాయకులు బొడ్డేడ నాగేశ్వరావు, జిల్లా మహిళా మోర్చా నాయకులు, అనకాపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు, గైపూరి రాజు, ఏపూరి వాసు,కోరుకొండ వాసు, సత్తి మణికంఠ, గాలి శ్రీను, పలక సురేష్ లతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## రమా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

(రాంబిల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త) : మామిడివాడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విశాఖపట్నం రమా హాస్పి టల్ వారి సౌజన్యంతో డాక్టర్ టి. సోమేష్ ఎముకలు, కీళ్ల సమస్యల కు సంబంధించి పరీక్షలు నిర్వహించారు, చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 145 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు, ఈ శిబిరాల నిర్వహణలో కే. రమణ రావు, డి. నారాయణరావు, బిసిటి సామాజిక కార్యకర్తలు పీఏ. నాయుడు, ఎస్. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి కేంద్రీయ విద్యాలయం తరగతులు

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) : అనకాపల్లి కేంద్రీయ విద్యాలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఒకటో తరగతి తరగతులు ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపల్ గౌరీ శంకర్ తెలిపారు. తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఇంకా పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయుల కొరత కారణంగా కొంత సమయం పడుతుందని, ఈనెల 21న ఉపాధ్యాయులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన ఉపాధ్యాయులతో త్వరలో పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

## 23న సీఎం రాక... కూటమి ఫుల్ ఫోకస్



( అచ్చుతాపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త ): అచ్చుతాపురం మండల కేంద్రంలోని ఎస్‌కేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ నెల 23న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాంబిల్లి మండలం జె.చింతవా, గజిరెడ్డిపాలెం, వెంకయ్యపాలెం గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సుమారు 135 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రూపుదిద్దుకోనున్న ఈ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రాంతీయ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు. కార్యక్రమానికి సుమారు 15 వేల మంది ప్రజలను సమీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే సుం దరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. కూటమి పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26న ఏకశిలతో 18 పడి మెట్లు ప్రారంభం




( ఎస్ రాయవరం ఏప్రిల్ 19 ప్రభాత వార్త ) : మండల కేంద్రమైన ఎస్ రాయవరం గురజాడ గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. అయ్యప్పస్వామి నూతన ఆలయాన్ని ఈ నెల తేదీ 26వ తేదీన ప్రారంబించి విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ధ్వజస్తంబాన్ని ఆవిష్కరిస్తారు. ఈ నెల 26వ తేదీన విగ్రహాల ప్రతిష్ట ఆలయ ప్రారంబోత్సవ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.అత్యంత పవిత్రమైన, అధ్యాత్మిక ప్రత్యేకత కల్గిన 18 పడి మెట్లును ఏకశిలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తరాంధ్రలో ఇంతవరకు ఎక్కడా లేని విదంగా ఏకశిలతో 18 మెట్లను నిర్మించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పవచ్చు సుమారు రూ.20 లక్షలు వెచ్చించి పల్నాడు జిల్లా చిలకలూరిపేట ప్రాంతం నుంచిఏక శిలను రప్పించారు.హయగ్రీవాచారి అనే శిల్పి బృందం ఇక్కడకు వచ్చి, ఏక శిలను 18 మెట్లుగా చెక్కారు. ఈ 18 పడిమెట్లు మనిషిలోని వివిధ అవస్థలను, ప్రకృతి శక్తులను సూచిస్తాయి .మొదటి 5మెట్లు మనిషిలోని పంచేంద్రియాలు సూచిస్తాయి. తదుపరి 8మెట్లు అష్టరాగాలను సూచిస్తాయ ని, తదుపరి మూడు మెట్లు సత్వ,రజో,తమో గుణాలను సూచిస్తాయి. చివరి రెండుమెట్లు విద్య, అవిద్యను సూచిస్తాయని అయ్యప్ప భక్తులు తెలిపారు. ఇంతటి పవిత్రమైన అయ్యప్ప ఆలయం ప్రారంభోత్సవ రోజున ఇరుముడి తలపై పెట్టి 18మెట్లు ఎక్కి తొలిసారి



అయ్యప్ప ను దర్శించుకునే భాగ్యం కల్గిన వారంతా ధన్యలేనని గురుస్వాములు తెలియజేశారు. మండల కేంద్రంలో ఇప్పటికే గ్రామదేవత నూకాంబిక అమ్మవారు, బుర్రేశ్వర స్వామి శివాలయం శిరిడి సాయిబాబా ఆలయం వెంకటేశ్వర స్వామి ఆలయం దుర్గాంబికా ఆలయం గ్రామదేవత ఆలయాలు ఉపాలయాలు ఇప్పటికే ఆధ్యాత్మిక కేంద్రముగా మారింది. భారీ సంఖ్యలో భక్తులు విరాళాలు కూడా అందజేయడం గొప్ప విశేషం.ఈ ఆలయాలతో పాటు ఇప్పుడు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభం ఎంతో ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ గ్రామము చేసుకున్న గ్రామ ప్రజలు అదృష్టమని అయ్యప్ప స్వామి భక్తులు పెద్దలు తెలియజేస్తున్నారు.



vsp11:vsp11.qxd 19-04-2026 23:13 Page 1






## పకడ్బందీగా పాలిసెట్, ఏపీఆర్ఎస్ పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్



పాడేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: జిల్లాలో జరగనున్న పోలిశెట్టి, ఏపీఆర్ఎస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 24వ తేదీన జరగనున్న పోలిశెట్టి, ఏపీఆర్ఎస్ ప్రవేశ పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశా మందిరంలో సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, వెలుతురు, ఫర్నిచర్ వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. ముందుగానే పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్లను ప్రతిష్టంగా ఉన్నట్టు చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తగిన బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా రూట్ వైజ్ బస్ లను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రెగ్యులర్గా తిరిగే బస్సులు కాకుండా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన రూట్ మ్యాప్ ను సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. వైద్య సదుపాయం కోసం అందుకు తగిన ఏర్పాట్లు అన్ని సెంటర్లలో ముందుగానే పరిశీలించి ముందస్తు చికిత్సకు కావలసిన మందులన్నీ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిఘా వ్యవస్థ సంబంధించి మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సీసీ కెమెరాల నిఘా పటిష్టంగా ఉండేలా పరీక్ష నిర్వాహకులు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. "విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ కీలక పరీక్షలను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకొని పేపర్స్ అన్ని కరెక్ట్ గా ఉన్నది లేనిది చూసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు, రెవెన్యూ రవాణా శాఖ, మెడికల్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్,పాల్ టెక్నిక్ ఇందుకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారం సరికాదు : పాండురంగ




పాడేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: తాము సనాతన ధర్మన్ని కాపాడే వ్యక్తులమనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పెళ్లి వల్ల మోదకొండమ్మ తల్లి పండగ ఆగిపోయిందని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయడం సరి కాదని తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు,మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి స్పష్టం చేసారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మేము సనాతన ధర్మన్ని కాపాడే వ్యక్తులమని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పెళ్లి వలన పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి పండగ ఆగిపోయింది అని వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం సరి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ముహూర్తం ప్రకారం మే 13వ తేదీన పెళ్లి జరుగుతుందని కార్డులు కొట్టించి ప్రతి ఒక్కరికి వివాహ పత్రికలు అందజేసి ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరికి 12తేదీన అమ్మవారి పండగ దర్శనం చేసుకుని పెళ్ళికి రావాలని చెప్పడం జరిగిందని శ్రీ మొదకొండమ్మ తల్లి పండగ తేదీలు మార్చడానికి సెక్యూరిటీ రిజన్స్ వల్ల తల్లి పండగ తేదీలు మార్చితే దానికి కారణం కిడారి వారి పెళ్లి అని చెప్పడం సరి కాదని పాండురంగ స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, ఎంపీటీసీ కొమ్మ రమ, గిన్నెలకోట ఎంపీటీసీ గడుతురి రాధ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ ఆడికటియ తిరుపతిరావు,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కూడ భూషణం రావు,మాజీ జడ్పీటీసీ ప్రేమకర్,టీడీపీ నాయకులు కర్జా అచ్చిబాబు,కిముడు మహేశ్వరీ,త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి భక్తులకు అన్నసమారాధన



పాడేరు,ఏప్రిల్ 19, ప్రభాతవార్త: గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి చైర్ పర్సన్ కాంతమ్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, దన్నోటి పలాస రాము, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, కొణతాల సతీష్, గూడెపు సూర్య ప్రకాష్ ,లకె రత్న బాయ్, పలాసి రమణమ్మ ,మోద స్వరూప, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మోదకొండ అమ్మవారి ఆలయంలో అలంకరణ నిమిత్తం పెయింటింగులు సున్నాలు పనులు ప్రారంభించడం జరిహిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబు తెలిపారు.

## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ : కలెక్టర్



పాడేరు,ఏప్రిల్19, ప్రభాతవార్త: అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని గ్రామ మరియు మండల స్థాయి సమస్యలను, అలాగే విపత్కర పరిస్థితుల్లో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 247 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ .టి.నిశాంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ గుమ్మిడి సంధ్యారాణి వారు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా అధికారికంగా ప్రారంభించారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా 935293448 (బిఎస్ఎన్ఎల్ ) నెంబర్‌ను కేటాయించామన్నారు.ఈ కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని ఇంచార్జ్‌లుగా నియమించడం జరిగిందని, వీరు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వెంటనే సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సమాచారం అందిస్తారని ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం త్వరితగతిన జరిగేలా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. గమనిక:జిల్లా ప్రజలు తమ పరిధిలోని సమస్యలను లేదా అత్యవసర పరిస్థితులనున్నప్పుడు.ఈ నెంబర్ ద్వారా కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## మోదీ అబద్ధపు ప్రచారం రాజ్యాంగ వ్యతిరేకం : సీపీఎం




పాడేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయినట్లు అని చేస్తున్న అబద్ధపు ప్రచారం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఎం అల్లూరి జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పల నరస తీవ్రంగా ఖండించారు.పాడేరు పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో పార్టీ మండల కార్యదర్శి సోమేలి చిట్టి బాబు, నాయకులు దూరు బొజ్జన్న తో కలసి పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడారు. మహిళలకు చేస్తున్న మోసాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేస్తున్నారని, పార్లమెంటు సమావేశాలు ముగిసిన వెంటనే ప్రసార సాధనాలను ఉపయోగించుకుని ఏకపక్షంగా ప్రచారం చేయడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల రాష్టానికి నష్టమని టీడీపీ ఎంపి లావు కృష్ణ దేవరాయలు, వైసీపీ ఎంపి మిథున్ రెడ్డి స్వయంగా చెప్పినా, అమిత్ షా ఇచ్చిన హామీ మేరకు బిల్లును బలపరచామని చెబుతున్నారని ఆయన అన్నారు. "మాట తప్పే నైజం ఉన్న అమిత్ షా మాటలను ఎలా నమ్మారు?" అని నిలదీశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు సహా ఏ హామీనీ అమలు చేయకుండా ఉల్లంఘించిన చరిత్ర బీజేపీకి ఉందని, శుక్రవారం పార్లమెంటులో జరిగిన ఘట్టం రాబోయే రోజుల్లో దేశానికి ఎంత ప్రమాదం పొంచి ఉందో స్పష్టం చేస్తోందని తెలిపారు. 2023లోనే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును నేటికీ అమలు చేయకుండా, డీలిమిటేషన్‌తో లింక్ పెట్టి ఆమోదింపజేయాలని చూశారని, అవసరమైన మెజారిటీ లేకపోయినా ప్రతిపక్షాలతో సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా రుద్దారని అప్పలనరస విమర్శించారు. డీలిమిటేషన్ కమిషన్ జనాభా ప్రాతిపదికన స్థానాలు పెరగాలని ప్రతిపాదిస్తుందని, ప్రస్తుతం ప్రారంభం అయినా జనగణన పూర్తితే మహిళకు ఎక్కువ న్యాయం జరిగే అవకాశం ఉందని,2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళలు, పిల్లల భద్రతపై సీఐ అవగాహన




పాడేరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామంలో మహిళలు, పిల్లలు భద్రతపై పాడేరు సిఐ దీనబందు అవగాహన కార్యక్రమం నిర్వహింకారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు సమాజానికి ఆధార స్తంభాలు. ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అక్కడ మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండాలి. వారి భద్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా పోలీస్ శాఖగా తామంతా రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు. ప్రస్తుతం మహిళలపై వేధింపులు, బాలలపై దాడులు, సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళలు, పిల్లల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేసిందనీ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలి. పిల్లలు ఎవరితో మాట్లాడుతున్నారు? సోషల్ మీడియాను ఎలా వాడుతు న్నారు? అన్న విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు కూడా భయపడకుండా ముందుకు రావాలి. ఏదైనా అన్యాయం జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. మీ రక్షణకు మేమున్నామనీ సి ఐ దీనబంధు అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తూ మహిళల, పిల్లల. భద్రత కోసం కృషి చేస్తున్నామనీ సిఐ దీనబందు పేర్కొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపాదిస్తాయి



(ఎస్ రాయవరం ఏప్రిల్ 19 ప్రభాత వార్త ): మండలములో సర్వసిద్ధి గ్రామంలో ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనంను జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి చేశారు. అయితే గ్రామంలో ఈ గ్రంథాలయం వలన విద్యార్థులకు,నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా సుమారు లక్ష ఇరవై వేల రూపాయల విలువ గల పుస్తకములు రాజారాయ్ టౌన్షిప్ చైర్మన్ సర్వసిద్ధి గ్రామ నివాసి అయిన ఇ.ఏ కొండ బాబు ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రంథాలయాల్లో పుస్తకమును యువకులకు విద్యార్థులకు చదువుట వలన జ్ఞానము పెంపొంది, ఉద్యోగ అవకాశాలు పోటీపరీక్షలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. తాజా మాజీ సర్పంచ్ కురందాస్ గణేష్ మాజీ సర్పంచ్ పడమట సతీషు, గ్రామ పెద్దలు సత్తిబాబు, యువజన సంఘం ప్రెసిడెంట్ ఎం రమణ,జేవి పాలెం మాజీ సర్పంచ్ శంకర్రావు, పేటసూది పురం మాజీ సర్పంచ్ అల్లాడ నాగరాజు, స్థానిక ఉపాధ్యాయులు కళ్యాణ్ రావు, యువజన సంఘ కమిటీ యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మన ఊరు... మన జెండా కార్యక్రమం



ఎలమంచిలి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, పిల్లా రామకుమారి పట్టణంలోని జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ఆరు వార్డుల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం జండా ఎగరవేయడానికి పరిమితం కాదని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా ఆయా వార్డులకు అందుతున్న నిధులు జరిగిన అభివృద్ధి పనులను వివరాలను ప్రజలకు తెలియజేయడమే దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రతి జెండా పోల్ వద్ద ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ ద్వారా సామాన్య ప్రజలు కూడా తమ వార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించింది, ఏ ఏ పథకాలు ద్వారా ఎంత ఖర్చయిందనే విషయాలను పారదర్శకంగా తెలుసుకోవచ్చని వివరించారు. పట్టణంలోని బైక్ ర్యాలీ లోని భారీ స్థాయిలో బిజెపి కార్యకర్తలు పాల్గొని జై భారత్ మాతాకీ జై అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిజెపిని ఒక బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో ముందుకు వెళుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు డెలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ దాని మిత్రపక్షాల అనుసరిస్తున్న తీరును బిజెపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. మహిళలకు 33 రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుపడుతున్నారని ఆరోపిస్తూ దీనికి నిరసనగా అనకాపల్లిలోని రామచంద్ర థియేటర్ జంక్షన్ నుండి నెహ్రూ చౌక్ వరకు త్వరలోనే భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని ముత్యాల వెంకటేశ్వరరావు, భారీ స్థాయిలో బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల హక్కులు కాపాడాలి : సీఐటీయూ



(రాంబిల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త): రాంబిల్లి మండల కేంద్రంలో నంద్యాలలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర 17వ మహాసభ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని అనకాపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మికుల ప్రధాన కార్యదర్శి చందక రామకృష్ణ డిమాండ్ చేశారు, గత తొమ్మిది సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులకి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా గత ప్రభుత్వంలో 12 డిమాండ్లు ఉన్న మెమో లను తీసుకొచ్చి పథకాలు ఆపేసి మోసం చేసిందని మండిపడ్డారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పథకాలు అమలు చేస్తామని నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అనేక చట్టసభల్లో హామీలు ఇచ్చారని వాళ్ళ మ్యానిఫెస్టోలో కూడా పొంది పరిచారని గుర్తు చేశారు, ఐదు లక్షల ప్రమాద బీమా, అర్హులకు ఎటువంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈ రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అందరూ కోరుతున్నారని అన్నారు.

## పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలి




ఎలమంచిలి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ యాదవ్ పై పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ లో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, కోటారు శ్రీనివాసరావు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ యాదవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గోపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సమరసత కృషితో చిన్నారులకు ఆధ్యాత్మిక వికాసం



అనకాపల్లి ఏప్రిల్ 19 (ప్రభాత వార్త): స్థానిక మాధవ సదన్‌లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి విచ్చేసి చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ఆధ్యాత్మిక , నైతిక విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్నారుల్లో ఉత్తమ గుణగణాలను పెంపొందిం చేందుకు సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. సాంకేతికత పెరిగిన ఈ కాలంలో మన సంస్కృతిని, సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. అనంతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణు మాట్లాడుతూ, సామాజిక సమరసత సాధించడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని తెలిపారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మించిన ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార కాలనీల దేవాలయాల్లో నిర్వహిస్తున్న బాలవికాస్ కేంద్రాల ద్వారా పేద వర్గాల పిల్లలకు క్రమశిక్షణ, దేశభక్తి ధార్మిక విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన శ్లోకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఏయూ శతాబ్ధి ఉత్సవాల్లో ..

## ఉషోదయ కళాశాలలకు అరుదైన గౌరవం



అనకాపల్లి,19:( ప్రభాత వార్త): ఆంధ్రా యూనివ ర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో ఉషోదయ విద్యాసంస్థల యాజమాన్యం కు అరుదైన గౌరవం లబించింది. విశాఖపట్నంలో గత నెల రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల లో భాగంగ శనివారం జరిగినటువంటి ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాల అవార్డులు కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలలో చోడవరం ఉషోదయ విద్యాసంస్థలు విశిష్ట ప్రతిభ కనబరిచి పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో 59 బిఇడి , ఎంఇడి కళాశాలలలో, ఉషోదయ ఎంఇడి , బిఇడి కళాశాల ఏకైక ఉత్తమ ఎంఇడి , బిఇడి కళాశాలగా అవార్డు పొందింది. ఇది ఆ కళాశాల విద్యా నాణ్యత, శిక్షణా ప్రమాణాలు, పరిశోధనాత్మక దృక్పథం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేసిన కృషికి లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నారు. అలాగే వ్యక్తిగత ప్రతిభకు గాను పలువురు ప్రిన్సిపల్స్ అధ్యాపకులు గౌరవించబడ్డారు: బిఇడి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.వి.యస్.ఎన్. మూర్తి కి లాంగ్ సర్వీసింగ్ బిఇడి కాలేజీ ప్రిన్సిపల్ అవార్డు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ..ఎస్. ఎన్. నాయుడుకి లాంగ్ సర్వీసింగ్ డిగ్రి కాలేజీ ప్రిన్సిపల్ అవార్డు, సినియర్ అధ్యాపకులు ఎస్. వి. వాసు కి ఉత్తమ డిగ్రి కళాశాల ఫ్యాకల్టి అవార్డు,డా.అప్పలనాయుడు కి.. ఉత్తమ బిఇడి కళాశాల ఫ్యాకల్టి అవార్డు లభించాయి.ఈ అవార్డులను ఆంధ్ర యూనివర్సిటి ఉపకులపతి డా. జి. పి. రాజశేఖర్ , విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ లావు రత్తయ్య , ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ భరత్ నారాయణ గుప్త చేతుల మిదుగా ఘనంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ విజయాల సందర్భంగా ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె. రమణాజీ గారు మాట్లాడుతూ, ఈ అవార్డులు ఉషోదయ విద్యాసంస్థలలో అమలు చేస్తున్న ఆధునిక బోధన విధానాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక వర్గం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న ప్రత్యేక కార్యక్రమాలకు ప్రతిఫలంగా లభించాయని, "ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ఏకైక ఉత్తమ బిఇడి , ఎంఇడి కళాశాలగా ఎంపిక కావడం మా సంస్థకు గర్వకారణం , అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి కృషి ఫలితం" అని, ఉషోదయ కళాశాలలు విద్యా ప్రమాణాలలో, నాణ్యతలో, విద్యార్థుల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటాయని ఈ అవార్డులు మరోసారి నిరూపించాయని చైర్మన్ జె. రమణాజి తెలిపారు. కరస్పాండెంట్ జె. కృష్ణకుమారి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విద్యా నాణ్యతను మరింత పెంచుతూ రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. డైరెక్టర్ జై శ్యామ్ జెర్రిపోతుల మాట్లాడు తూ.. ఈ విజయాలు సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచాయని అన్నారు. అధ్యాపకులను అభినందించి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ఘన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఉషోదయ విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# మేడిగడ్డకు మరమ్మతులు.. రంగంలోకి స్టీరింగ్ కమిటీ

### 14 రకాల పరీక్షల తర్వాత బ్యారేజీ పటిష్టతపై అంచనా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారెజి పునరుద్ధరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. బ్యారెజి పటిష్టతను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు పక్కా యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియను పర్యవేక్షి ంచేందుకు, అవసరమైన అనుమతులు, ఫైనల్ డ్రాయింగ్స్ ఖరారు చేసేందుకు ఒక ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బ్యారెజి పునాదులు, నిర్మాణం ఏ మేరకు దెబ్బతిన్నాయనేది తేల్చడానికి అయిదు ప్రధాన విభాగాల్లో మొత్తం 14 రకాల పరీక్షలు నిర్వహిం చనున్నారు. ఇందులో భాగంగా జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలతోపాటు నిర్మాణ దృఢత్వాన్ని పరీక్షి ంచే నాన్ డిస్ట్రక్టివ్ టెస్టులు, హైడ్రాలిక్, హైడ్రోలాజికల్ అధ్యయనాన్ని చేపట్టను న్నారు. బ్యారెజి ప్రస్తుత పటిష్ట స్థితిని అంచనా వేసే స్ట్రక్చరల్ హెల్త్ మానిటరింగ్ పరీక్షలు కూడా ఈ షెడ్యూల్‌లో ఉన్నాయి. ఈ భారీ కసరత్తును కేవలం రెండు నెలల కాలవ్యవధిలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష ్యంగా పెట్టుకుంది. ఇప్పటికే సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన సైంటిస్టుల బృందం క్షేత్రస్థాయిలో పరీక్షలను ప్రారంభించింది. ప్రతిరోజూ జరుగుతున్న పరీక్షల పురోగతిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నివేదికలను తెప్పించుకుంటోంది. పనులనుఅత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షి స్తోంది. నిపుణుల కమిటీ ఇచ్చే ఈ నివేదికల ఆధారంగానే మేడిగడ్డ బ్యారెజి భవిష్యత్తు కార్యాచరణ, శాశ్వత మరమ్మతులపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.



పూజ కార్యక్రమంలో పాల్గొన్న చినజీయర్‌స్వామి, నిర్వాహకులు

## ఎకోరైజ్ ప్రాజెక్టును ప్రారంభించిన చినజీయర్‌స్వామి

**హైదరాబాద్ (అత్తాపూర్) ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్టు ఎకోరైజ్‌కు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో వారి మంగళాశాసనాలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ మంచి ఇల్లు కోరుకుంటారు కానీ నిజమైన ప్రశాంతత మనస్సులోనుంచే రావాలని ఆ ప్రశాంతతను కలిగించే వాతావరణం కలిగిన ఇళ్లు నిర్మించడమే ముఖ్యమని అన్నారు. నేడు పరశురామ జయంతతి, రేపు అక్షయ తృతీయ ఇంతటటి పుణ్యదినాల్లో ఇలాంటి శుభకార్యాన్ని ప్రారంభించడం శ్రేయస్కరమని ఆశిర్వదించారు. అనంతరం నిర్వాహకులఉ ప్రాజెక్టు గురించి వివరించారు. ప్రకృతి సౌందర్య ఆధునిక సౌకర్యాల సమ్మిళితంగా రూపుదిద్దుకుంటున్న ఈ ఎకోరైజ్ ప్రాజెక్టు ఆకర్షిణీయంగా నిలుస్తుందని ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి, హైటెకి సీటి ,శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా చేరుకునే సౌలభ్య ఉందని తెలిపారు. నాణ్యమైన సేవలు అందించాలని లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.



ఆదివారం ఉద్యమకారిణి సత్తెమ్మ పాడె మోస్తున్న కెటిఆర్

## తెలంగాణ ఉద్యమకారిణి సత్తెమ్మకు కెటిఆర్ ఘన నివాళి

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** వేములవాడ నియోజకవర్గం అగ్రహారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారిణి తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రసంతాపం వ్యక్తం చేస్తూ ఆమె భౌతికదేహానికి నివాళులర్పించడమే కాకుండా స్వయంగా పాడె మోశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, 'జై తెలంగాణ' నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె. స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కెటిఆర్ కొనియాడారు. వేములవాడ మండలం అగ్రహారం ఆర్అండ్ఆర్‌కాలనీలో జరిగిన సత్తెమ్మ అంత్యక్రియలలో కెటిఆర్‌తో పాటు వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్తెమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్‌కు 82 శాతం హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించిన తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్‌ను ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్టు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి తెలిపారు. పరీక్షకు 82.02 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. అడ్మిషన్ టెస్ట్‌కి 37,216 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 30,526 మంది హాజరయ్యారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 208 పరీక్షా కేంద్రాలను, 7 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం నిర్వహించే పరీక్షకు 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,216 మంది దరఖాస్తు చేసుకున్నారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 23,958 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 19,584 మంది(81.74శాతం) పరీక్షకు హాజరయ్యారు. 7వ తరగతిలో ప్రవేశాలకు 5117 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 4281 మంది(83.66శాతం) హాజరయ్యారు. 8వ తరగతిలో చేరడానికి 4709 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 3908 మంది(82.99శాతం) పరీక్షకు హాజరయ్యారు. 9వ తరగతిలో చేరడానికి 2820 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2277 మంది(80.74శాతం) హాజరయ్యారు. 10వ తరగతిలో చేరడానికి 612 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 476 మంది(77.78శాతం) పరీక్షకు హాజరయ్యారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 208 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 204 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు.

## కవిత పార్టీకి కార్మికులు మద్దతివ్వండి

### 25న మేడ్చల్‌లో పార్టీ ప్రకటన: రియాజ్ అహ్మద్

**నస్పూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ఆడబిడ్డ కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయనున్న నూతన పార్టీకి సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ అద్వయ కన్వెన్షన్‌లో ఈనెల 25న కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ పార్టీకి హెచ్ఎంఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఈ పార్టీ పనిచేస్తుందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సంస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని రియాజ్ అహ్మద్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు 50 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. కొత్త గనులు ఏర్పాటు చేయలేని స్థితిలో యాజమాన్యం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా కార్మికుల జీతాల కోసం ఓవర్ డ్రాఫ్ట్ తీసుకొని వడ్డీలు కట్టడం దారుణమన్నారు.

# ఆర్‌టిసికి అపాయింటెడ్ డేట్ ఇవ్వండి

### రవాణా మంత్రి పొన్నంకు ఐఎన్‌టియుసి నేతలు సంజీవరెడ్డి, ఎం రాజిరెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఆర్టీసికి వెంటనే అపాయింటెడ్ డేట్ ఇచ్చి ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలని, ఉద్యోగులను మిగులు ఉ ద్యోగులుగా చూపుతూ వేధించడం మాను కో వాలని, ఆర్థికపరంగా ఎన్నో రోజుల నుంచి రావా ల్సిన బెనిఫిట్స్, వేతన సవరణ వంటి కార్య క్రమాలు చేపట్టాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసి జెఎసి కన్వీనర్ ఐఎన్‌టియుసి నాయకులు జి.సంజీవరెడ్డి, ఎం రాజిరెడ్డిలు డిమాండ్ చేస్తూ లేఖ రాశారు. ఆర్.టి.సి.లో ఎలక్ట్రిక్ బస్సులు రావడం వల్ల ఎక్సెస్ పేరుతో సిటీలో ఉన్న డ్రైవర్, కండక్టర్, మెకానిక్ అదనపు సిబ్బందిగా చూపుతూ వేరే రీజన్‌లకు పంపిం చాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించుకొని వారిని సిటీలోనే కొనసాగించాలని కోరారు. ఆర్.టి.సి.లో మహాలక్ష్మి ్మ స్కీము ప్రవేశపెట్టిన తర్వాత డ్రైవర్ కండక్టర్ల పై రాస్తున్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేక డ్యూటీలను రద్దు పరిచి ఎం.టి.డబ్ల్యూ యాక్ట్ ప్రకారం సవరిం చాలని పేర్కొన్నారు. డిపోలలో కార్మికులపై అధికా రుల, సూపర్‌వైజర్‌ల వేధింపులు మానుకోవాలని, హైకోర్టు ఆదేశాల ప్రకారం, బ్రీత్ ఎనలైజర్ కేసులలో సదరు డ్రైవర్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపి గవర్నమెంట్ డాక్టర్ నిర్ధారించబడిన తర్వాతనే చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఆర్.టి.సి.లోని వివిధ కేటగిరిలో ఉన్న ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన వెంటనే భర్తీ చేయడంతో పాటు బ్రెడ్ విన్నర్స్ స్కీమ్ లో తీసుకుని రిక్రూట్ మెంట్ చేసుకునే వారిని రెగ్యులర్ ప్రాతిపదికని తీసుకోవాలీనీ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు రాసి పాసైన సంస్థ ఉద్యోగులను వెంటనే జూనియర్ అసిస్టెంట్‌గా నియమించాలని లేఖలో పేర్కొ న్నారు. తార్నాక హాస్పిటల్‌లో ఉద్యోగులకు నాణ్య మైన వైద్య సదుపాయాన్ని అందించడంతోపాటు ఉద్యోగుల తల్లిదండ్రులను కూడా రిఫరల్ హాస్పిటల్ కు పంపి వైద్య సదుపాయం కల్పించాలనీ సూచిం చారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ అకౌంట్స్ విభాగంలో ప్రవేశపెట్టిన సెంట్రలైజేషన్ విధానాన్ని రద్దు పరచి పాత పద్ధతి లోనే కొనసాగించాలనీ సూచించారు. వాంట్ ఆఫ్ డ్రైవర్ సందర్భంలో కండక్టర్ కు వాంట్ ఆఫ్ కండక్టర్ సమయంలో డ్రైవర్లకు అటెండన్స్ ఇవ్వడంతోపాటు, స్పేర్ డ్యూటీ లో ఉన్న డ్రైవర్ కండక్టర్లకు డ్యూటీ దొరకని పక్షంలో అటెండెన్స్ ఇవ్వాలని కోరారు. డబుల్ డ్యూటీ కి డబుల్ వేతనం చెల్లించాలీనీ, ఆర్. పి. ఎస్ 2013,2017 కు సంబంధించిన పి.ఎఫ్ రికవరీ డబ్బులను కార్మికుల ఖాతాలలో వెంటనే డిపాజిట్ చేయడం ద్వారా రిటైర్ అయిన ఉద్యోగులకు పి.ఎఫ్ పెన్షన్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ను లేఖలో పేర్కొన్నారు.

## టారిఫ్ శ్లాబ్‌ల పద్ధతిని మార్చాలి

### విద్యుత్ డిస్కంలకు నియంత్రణ కమిషన్ ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రూఫ్‌టాప్ సోలార్ వినియోగదారులకు భారీ ఊరటనిస్తూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నెట్ మీటర్ ఉన్న సోలార్ రూఫ్‌టాప్ వినియోగదారుల కోసం, నికర వినియోగం అంటే దిగుమతులు మైనస్ ఎగుమతులు ఆధారంగా టారిఫ్ శ్లాబులను లెక్కించే పాత బిల్లింగ్ పద్ధతికి తక్షణమే తిరిగి మారాలని విద్యుత్ నియంత్రణ కమిషన్ రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ కంపెనీలకును ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటి పైకప్పు సౌర ఫలకాల వినియోగాన్ని ప్రోత్స హించడం, విద్యుత్ బిల్లింగ్‌లో పారదర్శకతను నిర్ధారించడం లక్ష ్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. గతంలో, బిల్లింగ్ పద్ధతిలో మార్పు కారణంగా సౌర వినియోగదారులకు బిల్లులు పెరిగాయి. దీంతో వినియోగదారులు మరియు హరిత ఇంధన న్యాయవాదుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తప్పుల బిల్లింగ్ పద్ధతి కారణంగా ఈ వినియోగదారుల నుండి ఇప్పటికే వసూలు చేసిన అదనపు మొత్తాలను సర్దుబాటు చేయాలని దక్షి ణ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించింది. వాపసులు లేదా క్రెడిట్‌లను తదుపరి మూడు బిల్లింగ్ సైకిళ్లకు వర్తింపజేయాలని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణ పునరు త్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలో ఈ ఆదేశం వెలువడటం విశేషం. ఈ మార్పులను వెంటనే అమలు చేసి, అమలు చేసినట్లు నివేదించాలని డిస్కామ్‌లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

## పిసిసి ప్రోటోకాల్ చైర్మన్‌గా హర్కర వేణుగోపాల్‌రావు నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ కోఆర్డినేషన్ కమిటీని పునర్వ్యవస్థీకరణ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 8 మందితో కూడిన ప్రోటోకాల్ సమన్వయ కమిటిని ఆదివారం ప్రకటించారు. ప్రోటోకాల్ చైర్మన్‌గా హర్కర వేణుగోపాల్ రావు(ప్రభుత్వ సలహాదారు)ను తిరిగి నియమించారు. వైస్ చైర్మన్‌గా కిశోర్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం.ఏ. ఫహీమ్ నియ మితులయ్యారు. అలాగే సభ్యులుగా ఎన్.భానుప్రకాష్ రెడ్డి, కెవి ప్రసాద్, సురజ్ తివారి, సుదిని మహేందర్, అల్లం రాకేష్ నియ మితులయ్యారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తున్న బిజెపి

### ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వినోద్‌జాఖర్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కర్ణాటక బిజెపి ఎంపి తేజస్వి సూర్య పార్లమెంట్‌లో తెలం గాణ రాష్ట్ర స్థాపనను పాకిస్తాన్‌తో పోల్చుతూ చేసిన అవమానకర వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయనీ తెలంగాణ బిజెపి నాయకులు కూడా మౌనంగా ఉండటం బాధకరంగా ఉందని ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ అన్నా రు. ఆదివారం గాంధీభవన్ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ తెలంగాణ పర్యటన సందర్భంగా, ఎన్ఎస్‌యుఐ తెలంగాణ నాయకుడు వినయ్ పటేల్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా వినోద్ కర్ణాటక బిజెపి ఎంపి తేజస్వి సూర్య పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాపనను పాకిస్తాన్‌తో పోల్చుతూ చేసిన అవమానకర వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయనీ ఈ వ్యాఖ్యలను ఎన్ఎస్‌యుఐ తీవ్రంగా ఖండిస్తుందనీ చెప్పారు. తెలంగాణ స్వాభిమానాన్ని అవమానించే ప్రతి ప్రయత్నాన్ని విద్యార్థి శక్తి తిప్పికొడుతుందనీ హెచ్చరిం చారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు సహజమే కానీ, తెలంగాణను తక్కువ చేసి చూపే వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం అన్నారు. తెలంగాణ గౌరవం కోసం, విద్యార్థుల హక్కుల కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది! తెలంగాణ ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు, తెలంగాణపై చూపు తున్న వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు నరేంద్ర మోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు తేజస్వి సూర్య వంటి నేతల వైఖరిపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తూ, వారి విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు.

# మహిళా రిజర్వేషన్‌కు ఇండి అలయెన్స్ వ్యతిరేకం కాదు.. డీలిమిటేషన్‌కు వ్యతిరేకం

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్‌కు ఇండియా కూటమిపై బిజెపి దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందనీ, మేము మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు డీలిమి టేషన్ కు మాత్రమే వ్యతిరేకమనీ భువనగరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గాంధీ భవన్‌లో ఆదివారం మాట్లడుతూ 2027 జన గణన తర్వాత డీలిమిటేషన్ జరగాలికానీ ప్రధా మంత్రి మోడీ తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం 16,17,18 తేదీల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టారనీ దుయ్య బట్టారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతి రేకం కాదు కానీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ శని వారం జాతినుద్దేశించి ప్రసంగిస్తూ దేశ మహిళ లను తప్పుదారిపట్టించే విధంగా మాట్లాడారని విమర్శించారు. మాహిళా రిజర్వేషన్ల బిల్లు 2023 లోనే ఆమోదం పొందిందనీ 2024 తర్వాత మహిళా రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయ లేదనీ ఆయన ప్రశ్నించారు. 543 లోక్‌సభ స్థా నాలకు 33శాతం మహిళా రిజర్వేషన్లు అమ లు చేయాలని కాంగ్రెస్ అలయన్స్ ఉద్దేశ్యమని చెప్పా రు. 2027 జనగణన తర్వాత మహిళా రిజ ర్వేషన్లను అమలుచేస్తామని చెప్పిందే మోడీ, అమిత్‌షాలని ఆయన గుర్తుచేశారు. 33 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అమలు చేసినా మాకు ఇబ్బం ది లేదు డీలిమిటేషన్ చేయాలంటే అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని కోరారు. ఉత్తర భారతం, దక్షిణ భారతం మధ్య అంతరం లేకుండా డీలిమిటేషన్ చేయండనీ కోరారు. గతం లో ఇందిరాగాంధీ, వాజ్‌పాయ్ అను సరిం చిన విధానాలను అమలు చేయండనీ సూచిం చారు. డీలిమిటేషన్‌ను ఇష్టం వచ్చినట్లు చేసుకుని ఎప్ప టికీ అధికారంలో ఉండాలని బిజెపి భావిం చడం వలనే మేము వ్యతిరేకించామనీ తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను ఏవిధంగా అమలుచేసి తమ ఇష్టం వచ్చినట్లు ఓట్లు తొలగించారో డీలిమిటేషన్ ద్వారా తమ ఇష్టం వచ్చినట్లు చేసుకోవాలని ప్రయత్నం మోడీ షా ద్వయం చేశారనీ ఆరోపించారు.

# సంచార కులాలకు డీఎన్టీ సర్టిఫికెట్లు

### జాతీయ డీఎన్టీ బోర్డుతో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంచార, అర్ధసంచార, డీ నోటిఫైడ్ ట్రైబ్స్ (డీఎన్టీ) కులాలకు సర్టిఫికెట్లు ఇవ్వాలని నిర్ణయిం చినట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ తెలిపారు. రాష్ట్రంలోని డీఎన్టీ, సంచార, అర్ధసంచార కులాలను సమగ్ర అధ్యయనం ద్వారా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశామన్నారు. ఈ సిఫారసులను ప్రభుత్వ ఆమో దించిన తదుపరి ఆయా కులాల వారికి డీఎన్టీ సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లుగా తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డీనోటిఫైడ్, సంచార, అర్ధసంచార జాతుల అభివృద్ధి, సంక్షేమ బోర్డు (జాతీయ డీఎన్టీ బోర్డు) ఆధ్వర్యంలో సంచార, అర్ధ సంచార జాతుల కోసం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ డీఎన్టీ బోర్డు సభ్యులు భారత్భాయ్ బాబుభాయ్ పాట్నీ, ప్రవీణ్ శివాజి రావ్ ఘుగే బీసీ కమిషన్‌తో భేటీ అయింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సీడ్ పథకంలో అర్హులను గుర్తించడానికి డీఎన్టీ సర్టిఫికేట్ల జారీ గురించి చర్చించారు.

ఇందులో రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గూర్చి బోర్డు సభ్యులకు వివరించారు. అనంతరం జాతీయ డీఎన్టీ బోర్డు సభ్యులు మాట్లాడుతూ దేశంలో ఇటివరకు 7 రాష్ట్రాలలో మాత్రమే డీఎన్టీ సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారని, మిగతా రాష్ట్రాలలో కూడా డీఎన్టీ సర్టిఫికేట్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను సందర్శించి, సంబంధిత అధికారులకు అవగాహన కల్పిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న ఈ పథకంలో విద్యార్థులు వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ సంబంధిత పరీక్షల కోసం శిక్షణ పొందడానికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తు న్నట్లుగా వివరించారు.. ఉపాధికల్పన, గృహ నిర్మాణం తదితర అంశాల కోసం లబ్దిదారులకు ఆర్థిక సాయం అందిచనున్నట్లు చెప్పారు. ఇందులో డిప్యూటీ డైరెక్టర్ యు.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె.మనోహర్‌రావు, ప్రత్యేక అధికారి ఎన్.సునీత తదితరులు పాల్గొన్నారు.

# వంచన, అసత్యాలతో కూడిన ప్రధానమంత్రి ప్రసంగం

### ఎక్స్ వేదికగా మల్లు రవి ఆరోపణలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ వంచన, అసత్యాలతో జాతిని ఉద్దేశించి ప్రసంగించారని ఎంపి మల్లురవి ఆరోపణలు చేశారు. ఎక్స్‌వేదికగా ఆయన ట్వీట్ చేస్తూ భారత ప్రధాని హోదాలో ఇంత అసత్యాలతో కూడిన దిగజారుడు ప్రసంగం వస్తుందని అనుకోలేదని, గతంలో ఎవరు ఇలాంటి వంచనపూరిత ప్రసంగం ఎవరు చేయలేదని భవిష్యత్ ప్రధానిలు కూడా బహుశా చేయరని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, సమాజ్‌వాది పార్టీలు 16,17 తేదిల్లో కూడా ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్లలో 33శాతం రిజర్వేషన్ మహిళలకు రిజర్వుచేయండని బిల్లును మార్పుచేయాలని సూచించామని గుర్తుచేశారు. 2027 తరువాత జనాభాలెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజన చేద్దామని సూచించామని కూడ తెలిపినా మూడింట రెండో వంతు బలం లేకపోయినా కేవలం పశ్చిమబెంగాల్, తమిళనాడు ఎన్నికలలో లబ్ధిపొందేందుకు మాత్రమే రాజ్యసవరణ131 బిల్లును తీసుకొచ్చి దేశ మహిళ మనోభావాలతో ఆడుకొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

మహిళల మనోభావాలతో ఆటలాడకుండా వారి ఆత్మస్థైర్యం పెంచడానికి ఇప్పటికైన ప్రియాంకగాంధీ చెప్పినట్లు ప్రస్తుత సంఖ్యలోనే మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి రిజర్వుడు స్థానాలను గుర్తించి నోటిఫైడ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, దీనికోసం వెంటనే పార్లమెంట్‌ను సమావేశపరచాలని కోరారు. దక్షిణభారతదేశంలో సీట్ల సంఖ్య తగ్గించి రాజకీయాధిపత్యంతో ఇక్కడి వనరులను సంపదను కొల్లగొట్టాలనే దురుద్దేశ్యంను బిజెపియేతర పక్షాలు కశ్మీర్ నుంచి కన్యాకుమారిదాక ఏకమై భగ్నంచేశాయని ట్వీట్‌లో ఆయన వివరించారు.




ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామి

## ఘనంగా కందాడై రామానుజాచార్యులు 83వ తిరునక్షత్ర మహోత్సవం

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉ.వే.పం.శ్రీమాన్ కందాడై రామానుజాచార్యులు 83వ తిరునక్షత్ర మహోత్సవాన్ని ఆదివారం సాయంత్రం సైదాబాద్ కాలనీలోని శ్రీ సుదర్శన లక్ష్మణ హనుమత్సమేత సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉభయ వేదాంత పండిత పరిషత్తు కందాడై ప్రవచన పీఠము ఆధ్వర్యంలో డాక్టర్ ఆచార్య వేణు సభా నిర్వాహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాస్త్ర రత్నాకర, మహామహోపాధ్యాయ ఉ.వే.ప్ర. డాక్టర్ సముద్రాల వెంకట రంగరామాను జాచార్య స్వామి, సభాధ్యక్షులుగా ఉ.వే.ప్ర.డాక్టర్ అప్పన్ డాక్టర్ అప్పన్ కందాడై పెరుమాళ్లాచార్యులు, ఆత్మీయ అధితులుగా డాక్టర్ ఎస్.శ్రీరంగాచార్యులు, చిలకమర్రి లక్ష్మీనాథాచార్యులు, సుదర్శనం శ్రీనివాసాచార్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కందాడై రామానుజాచార్యుల వారి గొప్పదనాన్ని, ఆయన వ్రాసిన పుస్తకాల గురించి వివరించారు. కందాడై రామానుజాచార్యుల వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామి మాట్లాడుతూ కందాడై రామానుజాచార్యులను కీర్తించడాన్ని బంగారాన్ని కీర్తించడంతో పోల్చుతూ ప్రసంగించారు.

త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిచే శనివారం ఆవిష్కరింపడిన స్మృత్యంజలి సంచికను తిరునక్షత్ర మహోత్స వానికి హాజరైన వారందరికి పంచిపెట్టారు. కాగా శ్రీ మద్భగవ ద్రామానుజాచార్యస్వామి వారి 1010వ వార్షిక తిరునక్షత్రోత్సవ ప్రవ చానాలను ఈ నెల 20వ తేది సోమవారం నుండి 22వ తేది బుధవారం వరకు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ వేదాంత పండిత పరిషత్తు కందాడై ప్రవచన పీఠము సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసి నిరుద్యోగులకు శిక్షణ

### 24 నుండి దరఖాస్తుల స్వీకరణ

### షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చెందిన నిరుద్యోగ యువతకు అత్యాధునిక రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) నిర్ణయం తీసుకుంది. ఇందుకు గాను రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరునాగారం, మన్ననూరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు శిక్షణ ఇవ్వనుంది.

ఒక్కో ఐటీడీఏ పరిధిలో 2,700 మంది చొప్పున 8,100 మందికి, అదేవిధంగా మైదాన ప్రాంతాల్లోని మరో 2,400 మందికి శిక్షణ అందించనున్నారు. ఇందుకు అర్హత కలిగిన ఎంపిక చేసిన నిరుద్యోగ యువతకు 20 నుంచి 100 రోజుల వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రధానంగా ఆర్గానిక్ ఫార్మింగ్, బ్యూటీ థెరపిస్ట్, చెఫ్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, సోలార్ పంప్ టెక్నీషియన్, డ్రోన్ పైలటింగ్-రిపేరింగ్, ఈవీ-సోలార్ ప్యానెల్ ఇన్స్టాలేషన్, మల్టీ స్కిల్ టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్ తదితర కోర్సులు ఇందులో ఉన్నాయి.

ఆసక్తికలిగిన ఆయా కులాలకు చెందిన నిరుద్యోగ యువత ఈనెల 24 నుంచి తమ పరిధిలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యువత నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నుంచి బ్యాచ్‌ల వారీగా శిక్షణను ప్రారంభించనున్నట్లు తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కో-పరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

## నైవేలీ లిగ్నైట్ సిఎండి ప్రసన్నకు ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎల్‌సిఐ) సిఎండి మోటుపల్లి ప్రసన్నకుమార్ ప్రతిష్టాత్మకమైన ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు దీనికి సంబంధించి పిఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 4వ తెలంగాణ కాన్ఫరెన్స్ జాతీయ వేడుకల్లో ప్రసన్నకుమార్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక అందజేశారు. కాగా రాష్ట్రంలోని భద్రాచలం వాస్తవ్యుడైన ప్రసన్నకుమార్ ఇంధన రంగానికి చేసిన విశేషమైన సేవలు, ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్‌ను కార్యాచరణ నైపుణ్యం, సుస్థిరత, ఆవిష్కరణలు, దేశ నిర్మాణం వంటి రంగాలలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందచేశారు.

20skl13:20skl13.qxd 19-04-2026 23:53 Page 1



## రక్తదానానికి యువత ముందుకు రావాలి



శ్రీకాకుళం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : విశ్వహిందూ పరిషత్ జైభజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సూర శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానంనకు యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రక్తదానంపై ఉన్న అపోహలు తొలగాలని, రక్తదానం చేయడం వలన లాభం తప్పా నష్టం లేదన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందిస్తూ వారికి మెడల్స్‌ను, ధృవపత్రాన్ని అందజేసి వారి సేవా తత్పరతను కొనియాడారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, డాక్టర్ పీజే నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



వీరఘట్టం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని ఎస్సై షణ్ముఖరావు అన్నారు. ఆదివారం అచ్చెపువలస గిరిజన గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మైనర్ వివాహాలు, చైన్ స్నాచింగ్, రోడ్ సేఫ్టీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామాల్లో జరిగిన వ్యక్తులు అనుచరిస్తే వారిపై అనుమానం కలిగితే తక్షణమే పోలీస్ స్టేషన్ తెలియజేయాలని ఆయన అన్నారు మైనార్టీ తీరని వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదని ఏమైనా ప్రమాదాలు జరిగితే వాహన యజమానికే నష్టం చేకూరుతుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా అన్ని విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు యువకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న హరిశ్చంద్రపురంలో సీపీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురం గ్రామ పరిధిలో ఆదివారం శ్రీ విజయ దుర్గ వాటర్ ఎంటర్ప్రైజెస్, శ్రీకృష్ణ సోలార్ టెక్ సంస్థల ప్రోత్సాహంతో సి.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కోసం ఇప్పటికే జిల్లా నలుమూ లల నుంచి 40 టీములు రిజిస్టర్ అయ్యాయి. ఈ టోర్నమెంటుకు ప్రమోషన్ పరంగా, పరి శీలకునిగా మాజీ క్రికెటర్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్ఫ్లూ టర్ బుడుమూరు నాగరాజు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో బాగా ఆడే అందరూ ప్లేయర్స్‌ను రానున్న రోజుల్లో తన బ్రాంచెస్ క్రికెట్‌లో జరగబోవు ఆంధ్రప్రదేశ్ ప్రోవులీగ్‌లో ఆడించే అవకాశం ఉందన్నారు. తద్వారా ఐ.ఎస్.పి.ఎల్ లో కూడా ఆడించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అందుకోసం ఇంకా ఎవరైనా ఆడదలుచుకున్నవారు జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఆడవచ్చునని అందుకోసం ఆసక్తి గల క్రీడాకారులు ముందుగా తమ పేర్లను 7981927968, 7396756572 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా శ్రీకాకుళం జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ ఉప్పాడ జయరాంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆరోగ్యానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని అందుకోసం ప్రతి యువకుడు విధిగా క్రీడల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## స్వీయగణనపై అవగాహన



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఇచ్ఛాపురం పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2026-27 జనగణన కార్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బంది అన్ని వార్డులలో స్వీయ గణన పైన ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులతో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేశారు. కార్యక్రమములో మిషన్ మేనేజర్ బోర భాస్కరరావు, సివోలు బాలరాజు, సంతోష్, డిఈవో శ్రీను, ఆర్‌పి లు పాల్గొన్నారు.

## జానపద గురువు ధనుంజయరెడ్డికి గురు సన్మానం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బిర్లంగి తోటూరు సైదాలపుట్టుగలో గత ఆరు నెలలుగా గ్రామంలో మహిళలు చిన్నారులకు జానపద కోలాటం భక్తి పాటలు మరియు జానపద గీతాలతో అద్భుతమైన నృత్య శిక్షణ ఇచ్చి ప్రదర్శన చేసే విధంగా బృందాన్ని తయారు చేసిన ప్రముఖ జానపద కోలాటం గురువు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం టి.బరంపురం గ్రామానికి చెందిన తిప్పన ధనంజయ రెడ్డిని గ్రామస్తులు, మహిళలు ఘనంగా గురు సన్మానం చేశారు. మాజీ ఎంపీపీ దక్కత ఏకంబారిదేవి, టీడీపీ మండల అధ్యక్షులు లోపింటి పద్మనా భం, గ్రామ పెద్దలు, హరిపురం, బొడ్డకాళి, గుడ్డిభద్ర, నీలాపుపుట్టుగ, అయ్యవారుపేట, ఆర్ బెలగం, కాలనీ, మాశాఖపురం బృందాలతో పాటు, మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ అధ్యక్షులు రంగాల జానకిరామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి చలపరాయి వినోద్ కుమార్, కారంగి త్రినాథ్ రెడ్డి, బోర రామారావు, మార్పు నారాయణరావు, దోట్ల వెంకటేశం, ఇసురు సంతు, బోర మదన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మెలకువలు తెలుసుకోవాలి

**– అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు దాని నుంచి రోగులకు బయటపడేందుకు అసుపత్రి సిబ్బంది మెలుకవులు తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక అధికారి పీఆర్. రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో సిబ్బంది, నర్సులతో పాటు అగ్నిమాపక సిబ్బందితో కలిసి అసుపత్రిలో మంటలు వ్యాపిస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, తదితర అంశాలు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసుపత్రిలో ఉన్న అన్ని గదులకు వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి వార్డుకు కనీసం రెండేసి అగ్ని నిరోధక గ్యాస్ సిలిండర్లును ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె.రామారావు, ఆర్.క్రిష్ణరావు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనది : కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) : దేశ కమ్యూనికేషన్ వ్యవస్థలో పోస్టల్ శాఖ కీలకమైనదని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆల్ ఇండియా ఆర్ఎంఎస్ ఎంఎంఎస్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రూప్-సి ఆధ్వర్యంలో 41వ ద్వైవార్షిక డివిజనల్ కాన్ఫరెన్స్ ఆముదాలవలస పట్టణంలో ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఆర్ఎంఎస్, ఎంఎంఎస్ సిబ్బంది దేశ కమ్యూనికేషన్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలు ఉద్యోగుల సమస్యలను చర్చించేందుకు, పరిష్కార మార్గాలను కనుగొనేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సేవా నియమావళి, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు చర్చలు జరిపారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగుల ఐక్యత మరింత బలపడుతుందని ఉద్యోగ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కె.వి.రాజ్యలక్ష్మి, వివిధ రకాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ రెవెన్యూ సర్వీసుల సంఘం నూతన కార్యవర్గం



శ్రీకాకుళం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ నూతన కార్యవర్గం (2026-2029) ఎన్నికలు ఆదివారం స్థానిక రెవెన్యూ గెస్ట్ హౌస్ నందు జరిగా యి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ ఆఫీసర్‌గా జి.శ్రీరామమూర్తి, పార్వతీపురం మన్యం జిల్లా ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షులు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా ఎ.సాయికామేశ్వరరావు సెక్రెటరీ, ఏపీఆర్ఎస్ఏ ఎలక్షన్ అబ్జర్వర్‌గా సిహెచ్. బంగార్రాజు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగిగాయి. అధ్యక్షులుగా బి.వి.వి.ఎన్.రాజు, సెక్రటరీ డి.సోనికిరణ్, సహాధ్యక్షులుగా యస్.గణపతిరావు, ట్రెజరర్‌గా మురళీధర్ నాయక్ మిగిలిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నౌగడ అక్షరబ్రహ్మ దేవాలయంలో విత్తనాల పండగ



సీతంపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : పెదరామ గ్రామ పంచాయతీ పరిధిలో నౌగడ అక్షరబ్రహ్మ దేవాలయంలో ఆదివాసీలు విత్తనాలు పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ అక్షరబ్రహ్మ దేవాలయం 23వ వార్షికోత్సవ వేడుకలో భాగంగా ప్రతి ఏడాది మూడు రోజులపాటు 30 గ్రామాలకు చెందిన అక్షరబ్రహ్మ దేవాలయం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆరోగ్యంగా ఉండాలని మొక్కులు చెల్లించుకుంటారు. అన్ని రకాలకు చెందిన విత్తనాలు ఒక దగ్గర ఉంచి వాటిని మొక్కి ఆవిత్తనాలను అన్ని గ్రామాల ఆదివాసీలకు ఇచ్చే పంటలను పండిస్తారు. మూడురోజుల పాటు జరిగే ఈ విత్తన పండగ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనందరావు విత్తనాల పండుగ అంగరంగ వైభవంగా జరుపుతారు.

## కొల్లూరులో మండపం ప్రారంభం



కంచిలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండలం కొల్లూరు గ్రామంలో రామలింగేశ్వర దేవాలయం ఎదురుగా మండపాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా ప్రారంభించారు. రామలింగేశ్వర దేవాలయం ఎదురుగా ఉన్న మండపం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామానికి చెందిన ఉదయాన శ్యామ్, సంజయ్ బ్రహ్మ, ఇద్దరు కలిసి మండప నిర్మాణానికి 8 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఐటిడీపీ అధ్యక్షులు వాసాల రమేష్, మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణ రెడ్డి, రామారావు, భాగీరథి, ప్రదీప్,గణేష్ రాము, రమేష్, అనిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దు తిరుపతిరావు మాస్టార్‌ను అభినందించిన కలెక్టర్



కంచిలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బూరగాం గ్రామంలో రెవెన్యూ సదస్సులో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మద్దు తిరుపతిరావు మాస్టర్ ఒకే పేజీలో రెండు విధాలుగా తయారు చేసిన 2026 క్యాలెండర్‌ను చూపించి, ఏ విధంగా గణన చేయాలో ఆ విధానంను వివరించగా, చాలా ఆసక్తితో వింటూ, చిరునవ్వుతో క్యాలెండరును పరిశీలించి తన ఫైల్‌లో పెట్టుకున్నారు. గణితం పైన విద్యార్థులకు భయాన్ని తొలిగించి ఆసక్తి కలిగించుటకు గణిత అవధానం కార్యక్రమంను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నానని తెలియజేయగా కలెక్టర్ మద్దు తిరుపతిరావు మాస్టర్‌ను అభినందించారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా చాలా బిజిగా ఉన్నప్పటికీ నా క్యాలెండర్‌ను పరిశీలించి నన్ను అభినందించి నందుకు హృదయ పూర్వక పాదాభివందనాలు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు తెలియజేయునట్లు గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ తెలిపారు.

## పట్టాభిరామ్‌ను సత్కరించిన కోండ్రు జగదీష్



రాజాం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రాజాంలో స్వచ్ఛ కార్పొరేష్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పర్యటించారు. ఈ సందర్భంగా రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రు జగదీష్ ఘనస్వాగతం పలికి, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ముందుగా గవరా చీపురుపల్లి వద్ద డంపింగ్ యార్డును పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలో చైర్మన్‌తో కలిసి కోండ్రు జగదీష్ మొక్కలు నాటారు. అనంతరం రాజాం పురపాలక సంఘం కార్యాలయంలో మీడియా సమావేశంలో చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ చెత్త సేకరణ కోసం రాజాం 1-10 సామర్థ్యం గల ఎలక్ట్రిక్ వాహనాలు మున్సిపాలిటీకి త్వరలో రాబోతున్నాయన్నారు. అలాగే రాజాంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా రాజాం, రేగిడి, సంతకవిటి, వంగర మండలాలకు 9 కోట్ల 41 లక్షలు పుష్ కార్ట్స్, ట్రై సైకిల్స్, ఎస్ డబ్ల్యూ పీసీ, టాయిలెట్స్ కోసం ఖర్చు చెయ్యబోతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామచంద్రరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కనోసా ఆసుపత్రిలో మాక్‌డ్రిల్



వీరఘట్టం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు 2026 సందర్భంగా ఆరో రోజు పాలకొండ అగ్నిమాపక విభాగం ఆధ్వర్యంలో వీరఘట్టంలోని కనోసా హాస్పిటల్‌లో ఆదివారం విస్తృత స్థాయిలో మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు నాయకత్వం వహించగా, అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో ఆసుపత్రి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశ్యం ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై అవగాహన కల్పించడం. ముఖ్యంగా కదలలేని స్థితిలో ఉన్న రోగులను సురక్షిత ప్రదేశాలకు ఎలా తరలించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఏ మార్గాలను ఉపయోగించాలి వంటి అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించిన సందర్భంలో లిఫ్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు. దాని బదులుగా ర్యాంపులు, మెట్లు వంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రోగులు, సిబ్బంది సురక్షితంగా బయటకు తరలించే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో తమ పాత్ర ఏమిటో అర్థం చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో ఎలా పని చేయాలో నేర్చుకున్నారు. మాక్ డ్రిల్ ద్వారా ఆసుపత్రి సిబ్బందిలో నమ్మకం పెరగడంతో పాటు, తక్షణ స్పందన సామర్థ్యం కూడా మెరుగుపడింది. అధికారులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో మరియు సంస్థల్లో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తతను పెంచడమే కాకుండా, ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం : రాంబాబు



పాతపట్నం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : స్థానిక ఆదివాసి భవనంలో ఆదివారం ఆదివాసి జెఎసి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నా టెక్కలి, నందిగాం, సారవకోట, హిరమండలం, కొత్తూరు, మందస, సోంపేట, కంచిలి, పాతపట్నం, సరుబుజ్జిలి, బూర్జ, జలుమూరు మండలాల్లో ఉన్న సంఘాలు, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి వికాస పరిషత్, దండ కారణ్య లిబరన్ పార్టీ, ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ఆలిండియా ఆదివాసి ఉద్యోగ సంఘాలు, గిరిజన సేవ సంఘాలు కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షులు సవర రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసీయుల ప్రధాన సమస్య నకిలీ గిరిజనలని, ఈ సమస్యపై అందరూ కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మిగతా కులాల గిరిజన జాబితానికి కృషి చేస్తున్నారే తప్ప నిజమైన ఆదివాసి హక్కుల కోసం ఒక్క రాజకీయ నాయకుడు మాట్లాడక పోవడం చాలా బాధాకరమన్నారు. కనుక మనమంతా కలిసి భావితరాల భవిష్యత్తు కోసం, ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేయడం చాలా అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి, పెద్దింటి నేపాల్, ఆదివాస వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు సవర జగన్, ఆదివాసి జేఏసి మహిళా అధ్యక్షురాలు మల్లిపురం భాగ్యలక్ష్మి, ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై అక్కసు వెళ్లగక్కిన కాంగ్రెస్

**టీడీపీ సీనియర్ కార్యకర్త సింహాచలం**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాత వార్త: శక్తి వందన్ మహిళా బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ దాని మిత్రపక్ష పార్టీలు మరోసారి తమ అక్కసు చాటుకున్నాయని దంత గ్రామానికి చెందిన తెదేపా సీనియ ర్ కార్యకర్త చల్ల సింహాచలం అన్నారు. ఆయన ఆదివారం కోటబొమ్మాళిలో విలేకరులతో మాట్లాడారు. మహిళల సాధికారత, అభ్యున్నతి విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఏకాభిప్రాయానికి రాలేకపోయారన్నారు. మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న వ్యతిరేకతను పార్లమెంటులో నిరూపించారని ఆయన ఆరోపించారు. మహిళలకు దక్కాల్సిన సముచిత గౌరవాన్ని, ప్రాతినిధ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళలు తప్పక బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. బి.జె.పి, మిత్రపక్షాలు మహిళా సాధికారికకు వారి గౌరవాన్ని కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బి.జె.పి మరియు మిత్రపక్షాలు పార్టీ మహిళలకు చట్ట సభల్లో 33 రిజర్వేషన్ తప్పకుండా కల్పిస్తుందని సింహాచలం ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## సీసీ రోడ్లకు అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): మున్సిపాలిటీలో సిసి రోడ్లకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. 23వ వార్డు వెంకయ్య పేటలో సుమారు రూ.44 లక్షల రూపాయలతో సీసీ రహదారిని, పాఠశాల ప్రహరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అందాల నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత వైకాపా హయాంలో అభివృద్ధి కుంటిపడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కుంటిపడిన పాలనను గాడిలో పెడుతున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో ఏ గ్రామానికి వెళ్లడానికైనా రహదారి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలో చివర వార్డులు కూడా త్రాగునీరు కల్పించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని వివరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం వెంకయ్య పేట గ్రామంలోకి చెందిన ఇనాం భూముల రైతులకు సుమారు 249 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ అయినందున రైతులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కూన రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, బిజెపి ఇంచార్జ్ పేడాడ సురపునాయుడు, మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కనితి విజయలక్ష్మి భాయి, సంపదరావు మురళీధర్, డాక్టర్ చాపర సుధాకర్, బోయిన సునీత, కూన ఆంజనేయులు, ఎన్ని శ్రీదేవి, సిమ్మ రవి, అన్నెపు భాస్కరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనకు ఘన సత్కారం



ఆమదాలవలస, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): ఆమదాలవలస ఎమ్మెల్యేగా, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ పలు పదవులు చేపట్టిన కూన రవికుమార్‌కు నాయకులు, ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. టిడిపి కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. బీసీ, కాలింగ సామాజిక వర్గం నుంచి ఎదిగి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి చేపట్టడంతో ఆమదాలవలస నియోజవర్గం ప్రజల అదృష్టమని నేతలు కొనియాడారు. రవికుమార్ నిస్వార్థ రాజకీయ శైలి అందరికీ ఆదర్శమని పలువురు నేతలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ సన్మానించిన వారిలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, కూన ఆంజనేయులు, తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఇలాంటి పదవులు ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నో చేపట్టాలని నేతలు కొనియాడారు.

## నీలమణి దుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



పాతపట్నం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయంలో 51వ వార్షికోత్సవ నవరాత్రి యాత్ర మహోత్సవములు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవ ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు జరగనున్నాయి. ఉత్సవాల మొదటి రోజు సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జ్యోతి ప్రదీపన చేసి ఈ ఉత్సవాలు ప్రారంభించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ వార్షికోత్సవ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఈవో టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, కమిటీ సభ్యులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగాయత్రి కాలేజీ వార్షికోత్సవం



వీరఘట్టం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రం వీరఘట్టంలోని శ్రీ గాయత్రి కాలేజీలో శని, ఆది వారాలు రెండు రోజులపాటు అత్యంత ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కాలేజీ ఆవరణ అంతా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. కళాశాల విద్యార్థులు, పాఠశాల చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సరికొత్త సినిమా పాటలతో పాటు, జానపద నృత్యాలను ఏర్పాటు చేసి పలువురిని ఎంతగానో ఆకట్టుకునే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. పై తరగతులకు ప్రమోషన్‌పై వెళ్లే విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సుల్లాగే పట్టాలను డి.ఎస్.పి ఎం.రాంబాబుచే అందజేసి వారిలో స్ఫూర్తిని ఇనుమడింపజేశారు. ఈ సరికొత్త తరహాలో విద్యార్థులను ప్రోత్సహించడంతో తల్లిదండ్రులు తమ చిన్నారులను చూసి ఎంతగానో మురిసిపోయారు. అనంతరం కరస్పాండెంట్ ఎస్ లోకేష్ మాట్లాడుతూ సరికొత్త తరహాలో విద్యాబోధనను అందిస్తున్నామని, ఇందుకు తల్లిదండ్రులంతా తమకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే అనంతకాలంలోనే మీ అందరి ప్రోత్సాహంతోనే ఈ పాఠశాల, కళాశాల అభివృద్ధి దిశలో పయనిస్తుందని ఆయన చెబుతూ భవిష్యత్తులో మీరంతా మనస్ఫూర్తిగా మరింత ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. మీ చిన్నారులను పోటీ తత్వానికి అనుగుణంగా తయారు చేసి ఈ ప్రాంతానికే వన్నె తెచ్చే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కునుకు పడితే

# మనసు కాస్త కుదుట పడతది!

'కునుకు' పడితే మనసు కాస్త కుదుట పడతది. ఔను.. మనసును ప్రశాంత పరుస్తుంది. ఒత్తిడి, అలసటలను తగ్గిస్తుంది. అందుకే నిద్రాభంగం లేని 'నిద్ర' కోసమే ప్రతిఒక్కరూ ఎదురు చూస్తుంటాం. ఈ నేపథ్యమే 'స్లీప్ డివోర్స్' ట్రెండ్ నడుస్తోంది. మూడింట ఒక వంతు మంది ఈ ట్రెండ్‌కే అంకితమవుతున్నారు. 'స్లీప్ డివోర్స్' అంటే తెలుసా? అదేదో వినకూడని మాట కాదు. అనకూడని విషయం అంతకన్నా కాదు. ఇప్పుడు ఎల్లెడలా ఇదే చర్చ కొనసాగుతోందంటే నమ్మండి.

ఇటీవల నిద్ర, నిద్ర లేమి, వాటి ప్రాముఖ్యత, 'స్లీప్ డివోర్స్' ట్రెండ్‌పై ప్రముఖ నటి సోహా అలీఖాన్ చర్చలో పాల్గొనడంతో మరింత విస్తృతంగా అతివల చెవులకెక్కింది. నిద్రలేమి వల్ల డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి వ్యాధులు పెరుగుతున్నందున పెద్దలకు ప్రతిరోజూ కనీసం 7–8 గంటల నిద్ర అవసరముంది. అయితే నిద్రమాత్రలను వైద్యుల సలహాతో వాడటం ఉత్తమం. నిద్రలోనే మెదడు శుభ్రపడటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.



ఆధునిక జీవనశైలిలో శరీరానికి విశ్రాంతి, స్వస్థత, నూతనోత్తేజం అందించడంలో నిద్ర అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అయినప్పటికీ, ఆధునిక జీవనశైలిలో చాలామంది నిద్రను నిర్లక్ష్యం చేసేవారే ఎక్కువ. టీవీ సీరియల్స్ చూడటం, స్నేహితులతో పార్టీలు చేసుకోవడం, సోషల్ మీడియాలో గంటల తరబడి గడపడం వంటి కారణాలతో నిద్ర సమయం తగ్గిపోగా తీవ్ర ఆరోగ్య సమస్యలు మీద పడుతున్నాయి.

ఈ నేపథ్యంలో నిద్ర ప్రాముఖ్యతపై ప్రముఖ నటి సోహా అలీ ఖాన్ తన పాడ్ కాస్ట్‌లో ఒక ఆసక్తికరమైన చర్చను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నటి కల్కి కొచ్లిన్, ఢిల్లీ అపోలో హాస్పిటల్‌కు చెందిన పల్మనాలజీ నిపుణురాలు డాక్టర్ వినీ కంత్రూ పాల్గొన్నారు. ఈ మధ్య కాలంలో ప్రాచుర్యం పొందుతున్న 'స్లీప్ డివోర్స్' అంటే ప్రశాంతమైన నిద్ర కోసం భార్యాభర్తలు వేర్వేరు పడకలపై లేదా గదుల్లో నిద్రపోవడాన్నే ఇలా పిలుస్తారు.

దీనిపై డాక్టర్ కంత్రూ ఏమన్నారంటే "గురక వంటి సమస్యలు ఇందుకు ప్రధాన కారణమని, 'స్లీప్ అప్నియా'కు సంకేతం. ఇది చికిత్స ద్వారా నయం చేయడం తేలికే. గురక ఉన్నవారు నిద్రకు ముందు మద్యం సేవించకపోవడం, ఒకవైపు తిరిగి పడుకోవడం వంటివి.. చేయడం ద్వారా సమస్యను తగ్గించుకోవచ్చు.

"శరీరానికి నిద్ర చాలా చాలా ముఖ్యం. మెదడులోని అనవసర విషయాలను తొలగించడం (డీక్లటరింగ్), జ్ఞాపకశక్తిని పదిలపరచడం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటివన్నీ నిద్రలోనే జరుగుతాయి" అని డాక్టర్ కంత్రూ స్పష్టం చేశారు. కండరాల మరమ్మతు, శరీర స్వస్థతకు కూడా నిద్ర అవసరమని తెలిపారు. రాత్రిపూట మెదడులో ఒక ప్రత్యేక ద్రవం చురుగ్గా ఉండి, విష పదార్థాలను బయటకు పంపిస్తుందని, శరీరం శుభ్రపడే ప్రక్రియ కూడా నిద్రలోనే జరుగుతుందని ఆమె వివరించారు.

**నిద్రలేమితో అనర్థాలు:** ఒక వ్యక్తికి కొన్ని రోజులు లేదా వారాల పాటు నిద్ర సరిగా లేకపోతే 'టాకీకార్డియా' (గుండె వేగంగా కొట్టుకోవడం) సమస్య ఎదురవుతుందని డాక్టర్ కంత్రూ హెచ్చరించారు. ఏకాగ్రత లోపించడం, మెదడు మొద్దుబారడం, ఆలోచనలకు, మాటలకు మధ్య సమన్వయం లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.

భారత్‌లో సరైన నిద్ర లేకపోవడం వల్ల 'మెటబాలిక్ మహమ్మారి' వేగంగా విస్తరిస్తోంది. ఇదే ఆందోళన పడవలసిన విషయం. డయాబెటిస్, హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు), అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. దీర్ఘకాలిక నిద్రలేమి శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని దెబ్బతీస్తుందని, దీనివల్ల శరీరం ఎక్కువ ఇన్సులిన్ను ఉత్పత్తి చేసి, చివరికి బరువు పెరగడానికి కారణమవుతుందని వివరించారు.

"అప్పుడప్పుడు, వైద్యుల పర్యవేక్షణలో వాడితే ఈ మాత్రలు సురక్షితమే. కానీ, తరచుగా వాడటం ప్రమాదకరం. నిద్ర సమస్యల్లో చాలా రకాలున్నాయి. వయోజనులు (20–40 ఏళ్ల మధ్య) రోజుకు కనీసం 7–8 గంటలు, చిన్నపిల్లలు వారి ఎదుగుదలకు అనుగుణంగా 18 గంటల వరకు నిద్రపోవడం అవసరమని ఆమె సూచించారు.

భారతీయ జంటల్లో ఇపుడు నిద్రరోగ్యం కోసం 78 శాతం మంది ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి మనుకెంతైనా నిద్రతోనే ఆరోగ్యసిరి!

# అల్లరి పిల్లల్ని అదుపు చేద్దామిలా!

ఇప్పుడంతా పిల్లలదే రాజ్యం. వాళ్ళ మీద కస్సుబుస్సులు కుదరవు. కాలం మారింది. తరాలు మారాయి. నా చిన్నప్పుడు అమ్మ చెబితే నేను వినలేదా!? వీడికేం పోయే కాలం వచ్చింది? అని అనుకునే రోజులు కావు. ఏదైనా అడిగితే చాలు కారణం లేకుండానే కోపం వచ్చేస్తుంది.. ఈ కాలపు పిల్లల్లో. ఏదైనా చేస్తానని చెప్పి, ఇంకా కాలేదంటే కోపం పెల్లుబికి వస్తుంది. పూర్వం ఐతే కోపం మాటల్లో చెప్పలేక చేతల్లో చూపించేవారు. గట్టిగా అరవడం, కళ్ళకు కనపడినవన్నీ విసిరేయడం, ఇలాంటప్పుడు ఎక్కడ ఏది తగులుతుందో, దేనికి తగులుతుందో కూడా ఆలోచించే విచక్షణ ఉండదు. ఇవన్నీ మామూలుగా వచ్చేవే. అరచి అరిచి అలసిపోయినప్పుడు మాత్రమే వాళ్ళు తగ్గుతారని నమ్మి రెచ్చగొడితే, నీతి వాక్యాలు చెబితే ఇక అంతే. ఇల్లు కిష్కింధాపురే! అంత కన్నా ముందే సంయమనంతో తల్లులు పిల్లలతో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తే వాళ్లే అదుపులోకి వస్తారు. ఒకసారి ఆ సమయంలో అమ్మలు వాళ్ళ మీద తిరుగుబాటు చేయకుండా సాధ్యమైనంత వరకు వాళ్ళని అదుపులో పెట్టేందుకు శాంతి వచనాలు చెప్పొచ్చు.



అంతేతప్ప వాళ్ళు ఊరికే ఏదో కొన్ని ఊతపదాలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఇక అంతే. మాట వినరు. తన కోపానికి కారణం ఏంటో నెమ్మదిగా అడిగి తెలుసుకోవాలి. వాళ్ళ దారిలోకి వెళ్ళి వాళ్ళను మన దారిలోకి తెచ్చుకోవాలి. కోపంగా ఉన్నారు కదా? అని వాళ్ళు అడిగిందల్లా చేయడం కూడా తప్పే. అలవాటు పడితే రేపు ఎప్పుడో మనం దగ్గర లేనిదేది అడిగి ప్రాణం తీస్తారు. 'కొండ మీద కోతినీ దింపగలం' అనుకుంటే పిల్లలు కోరరానివి కోరితే ఇబ్బంది పడతాము.

ఆ పైన పిల్లలు తల్లుల మాట వినరు. వాళ్ళను దగ్గరికి తీసి చాకచక్యంగా కంట్రోల్‌లోకి తీసుకోవడం తల్లుల బాధ్యతగా ఉండాలి. ఒకసారి కోపగించినప్పుడు అమ్మ అడిగిందల్లా ఇస్తుంది.. అనే విషయాన్ని పసిగడితే మరొకసారి మాట వినడం కల్ల. మళ్ళీ మళ్ళీ అదే రకం అల్లరి. అమ్మను విసిగిస్తే పని అయిపోతుందని ధోరణి రానీయద్దు. బ్లాక్ మెయిలింగ్ నేచర్ బాగా అలవాటు పడిపోతుంది. కనుక పిల్లలతో తస్మాత్ జాగ్రత్త సుమీ!

## పరవశమే.... పరవశమే!

పచ్చిక బయళ్ళు, గుబురు పొదలు, చెట్టూ చేమలు, మొక్కలు, గడ్డి, చెట్ల మధ్య గడిపితే గుండె వేగం, ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయని శాస్త్రీయ పరిశోధనలలో తేలింది. ప్రతి రోజూ పచ్చపచ్చని వాతావరణంలో కాస్సేపు గడిపితే చాలు గర్భిణులకి కూడా స్వాంతన చేకూరుతుంది. అలాంటి వారికి తెలివైన, ఆరోగ్యవంతులైన పిల్లలు జన్మిస్తారని స్పెయిన్ పరిశోధకులు గుర్తించారు. వీరికి పుట్టే పిల్లల ఆరోగ్యవంతమైన బరువుతో ఉంటారని గుర్తించారు. వీరికి తెలివి తేటలూ అధికంగానే సంక్రమిస్తాయిట. బుద్ధికుశలత (ఐక్యూ)లో వారికి మించిన వారు ఉండరట. ఎవరైనా సరే కాసేపు పచ్చని చెట్లు, మొక్కలు, పూల చెట్ల మధ్య తిరిగితే వచ్చే ప్రశాంతత వేరు. వ్యాయామం చేసినట్లు అవుతుంది. ఇలాంటి ప్రశాంత వాతావరణమే భావోద్వేగాలను నియంత్రణలో ఉంటాయి. అందుకే గర్భిణులను ఇంట్లోనే ఉంచకుండా పచ్చికలో తిప్పడం, ప్రకృతిని వీక్షించే పరిస్థితి కల్పించే బాధ్యత ఆమె జీవిత భాగస్వామిదే. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపడం కూడా మేలు చేస్తుంది.



## నిమ్మతోనే ఆరోగ్యం!

నిమ్మకాయలో 'సి' విటమిన్ అధికంగా ఉంటుందని తెలిసిందే. ఇది రక్తహీనతతో బాధపడే మహిళలు రోజూ ఎంతో కొంత తమ ఆహారంలో తీసుకోవడం మేలు. శరీరంలోని ఇతరత్రా ఆహార పదార్థాల్లోని ఐరన్‌ను గ్రహిస్తుంది. నిమ్మరసం తాగితేనో, నిమ్మకాయ రుచి తగిలితేనే అబ్బో! జలుబు.. కదా! అనుకుంటారు. అదేమీ ఫర్వాలేదు.



వేసవిలో డీహైడ్రేషన్‌ను పోగొడుతుంది. ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లలో అరచెక్క నిమ్మరసం కలుపుకొని తాగితే జీర్ణవ్యవస్థ మెరుగు పడుతుంది. రక్తపోటు, అధిక బరువూ అదుపులో ఉంటాయి. ఊబకాయులకు కూడా నిమ్మరసం శరీరాన్ని తేలికపరుస్తుంది. అందుకే విటమిన్ 'సి' తగ్గితే ముందుగా గుర్తొచ్చేది నిమ్మకాయే!

## యౌవన వేళ...

యౌవన దశలో భావోద్వేగ మార్పులు సహజం. కోపం, భయం, ఆందోళన వంటి భావనలు రావచ్చు. సరైన మార్గదర్శనం, ఆరోగ్యకరమైన అలవాట్లు, కుటుంబ సహకారం ఎంతో అవసరం. ఈ దశలో బాలికలు పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతిరోజూ స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం, ముఖ్యంగా నెలసరి (మాసిక ధర్మం) సమయంలో శానిటరీ న్యాప్కిన్లు లేదా పరిశుభ్రమైన వస్త్రాలు ఉపయోగించడం అవసరం. ప్రతి 4–6 గంటలకు మార్చడం మంచిది. పోషకాహారం ముఖ్యమైనది. ఇనుము, కాల్షియం, ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, గింజలు వంటి ఆహారాలు శరీర వికాసానికి సహాయపడతాయి. రోజూ కొంతసేపు వ్యాయామం చేయడం శరీరాన్ని దృఢంగా ఉంచుతుంది. యోగా, నడక, ఆటలు ఆరోగ్యానికి మంచివి. అలాగే 7–8 గంటల నిద్ర కూడా చాలా అవసరం. అపరిచితులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఆన్లైన్లో కూడా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు. సరైన మార్గదర్శనం, మద్దతుతో బాలికలు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుగుతారు.



## శ్రీకృష్ణ నిర్యాణం!

భారతీయ ఇతిహాసాల్లో ఎంతో హృదయానికి హత్తుకునే ఘట్టం. ద్వారకా నగరంలో రాజ్యాన్ని పాలిస్తూ, ధర్మాన్ని స్థాపిస్తూ, భక్తులను రక్షిస్తూ ఉన్న శ్రీకృష్ణుడు తన అవతార కార్యం పూర్తయ్యే సమయం దగ్గరపడింది. మహాభారత యుద్ధం ముగిసి, యాదవ వంశంలో అహంకారం, కలహాలు పెరిగాయి. ఒక రోజు యాదవులు పరస్పరం కలహించి, శాప ప్రభావంతో ఒకరినొకరు సంహరించుకున్నారు.



ఈ సంఘటనలన్నీ చూసిన కృష్ణుడు, భూమిపై తన కార్యం పూర్తయిందని గ్రహించాడు. ద్వారకను విడిచి, అడవిలోకి వెళ్లి ఒక చెట్టు క్రింద ధ్యానంలో కూర్చున్నాడు. అతని దివ్యమైన రూపం ప్రశాంతంగా, లోకానికి అతీతంగా కనిపించింది.

అదే సమయంలో, జర అనే వేటగాడు అక్కడికి వచ్చాడు. దూరం నుండి కృష్ణుని పాదాలను జింకగా భావించి బాణం విడిచాడు. ఆ బాణం కృష్ణుని పాదాన్ని తాకింది. దగ్గరకు వచ్చి చూసిన జర, తన తప్పును గ్రహించి భయంతో వణికిపోయాడు.

కృష్ణుడు చిరునవ్వుతో, "ఇది నీ తప్పు కాదు. ఇది నా అవతారాంతం కోసం జరిగే దైవలీల" అని అతన్ని ధైర్యం చెప్పాడు. అతనికి మోక్షం ప్రసాదించి, తన దివ్య స్వరూపాన్ని ప్రదర్శించాడు.

అలా, శ్రీకృష్ణుడు తన భౌతిక శరీరాన్ని విడిచి, వైకుంఠానికి తిరిగి వెళ్లాడు. అతని నిర్యాణంతో ద్వారక నగరం సముద్రంలో మునిగిపోయింది.

ఈ కథ మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. అవతారాలు కూడా ఒక లక్ష్యంతోనే వస్తాయి, ఆ లక్ష్యం పూర్తయిన తర్వాత తిరిగి తమ దివ్య లోకాలకు చేరుకుంటారు. శ్రీకృష్ణుడు చూపించిన ధర్మం, ప్రేమ, జ్ఞానం యుగయుగాల పాటు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి.



# రెటీనా.. షూటింగ్ షురూ

సినీ రంగంలో వైవిధ్యమైన కథాంశాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అదే కోవలో టెక్నికల్ అంశాలకు భావోద్వేగాలను జోడించి రూపొందుతున్న సరికొత్త చిత్రం రెటీనా. అల్లం రాజు దర్శకత్వంలో పార్వతి సినిమాస్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రం ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్‌కు ఆశీస్సులు అందించారు. రజాకార్ చిత్రంతో గుర్తింపు పొందిన దర్శకుడు యాట సత్యనారాయణ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, కమిటీ కుర్రోళ్ళు ఫేమ్ యశ్వంత్ పెండ్యాల తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించడం విశేషం. ఈ సందర్భంగా దర్శకుడు అల్లం రాజు మాట్లాడుతూ.. కష్టపడితేనే ఫలితం వస్తుందని నమ్మి ఈ సినిమాను మొదలుపెట్టాం. రెటీనా అనేది ప్రతి మనిషి జీవితంలో ఎంత ముఖ్యమో, ఈ సినిమా కథ కూడా అంతే సహజంగా, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. టెక్నికల్ వాల్యూస్‌తో పాటు హార్ట్ టచింగ్ ఎమోషన్స్ ఈ సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయి అని ధీమా వ్యక్తం చేశారు. అతిథిగా వచ్చిన యాట సత్యనారాయణ మాట్లాడుతూ కథలోని కొత్తదనాన్ని మెచ్చుకోగా, నటుడు యశ్వంత్ పెండ్యాల మాట్లాడుతూ ఈ చిత్రంలో యువత తమను తాము చూసుకునేలా పాత్రలు ఉంటాయని తెలిపారు. మనీష్, సోనియానాయుడు, ప్రీతీ హెస్సోనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి పార్వతి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





## అధర్మాన్ని ఎదుర్కొనే శక్తి

యానిమేషన్ రూపంలో విష్ణుమూర్తి దశావతారాలను వెండితెరపై ఆవిష్కరిస్తూ రూపొందుతున్న మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ ప్రస్తుతం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ యూనివర్స్ నుంచి వచ్చిన మొదటి చిత్రం మహావతార్ నరసింహ సృష్టించిన సంచలనం నేపథ్యంలో తాజాగా వస్తున్న రెండో సినిమా మహావతార్ పరశురామ్. పరశురామ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం చిత్ర బృందం మహావతార్ పరశురామ్ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. లోకంలో ధర్మం నశించినప్పుడు, అధర్మాన్ని ఎదుర్కొనే శక్తిగా పరశురాముడు సమతుల్యతను తిరిగి స్థాపిస్తాడు.. అనే క్యాప్షన్ సినిమా నేపథ్యాన్ని స్పష్టం చేస్తోంది. హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నారు.

తెర

# మాది స్వచ్ఛమైన గోదావరి ప్రేమకథ

మేమ్ ఫేమస్ ఫేమ్ సుమంత్ ప్రభాస్ హీరోగా, సుభాష్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం గోదారి గట్టుపైన. రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం మే 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు నాగ వంశీ విలేకరుల సమావేశంలో పంచుకున్న విశేషాలు ఆయన మాటల్లోనే..వారసత్వంగా వచ్చిన సంగీతం"మాది వరంగల్‌లోని హనుమకొండ. మా నాన్నగారు ఫ్లూట్, కీబోర్డ్ ప్లేయర్. ఆయన దగ్గరే నేను సంగీత ఓనమాలు నేర్చుకున్నాను. సాయి కార్తీక్, అనుప్ రూబెన్స్, జి.వి. ప్రకాష్ వంటి ప్రముఖ సంగీత దర్శకుల దగ్గర కీబోర్డ్ ప్లేయర్‌గా పనిచేయడం వల్ల నాకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మీద మంచి పట్టు వచ్చింది. పెళ్లి పుస్తకం గుర్తింపు దర్శకుడు సుభాష్ గారితో నాకు 15 ఏళ్ల అనుబంధం ఉంది. మేము కలిసి చేసిన పెళ్లి పుస్తకం షార్ట్ ఫిలిం సాంగ్ ఎంత పెద్ద సెన్సేషన్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఆ నమ్మకంతోనే ఆయన నాకు ఈ భారీ ప్రాజెక్ట్ ఇచ్చారు.



ఈ సినిమాలో మొత్తం 7 పాటలు ఉన్నాయి. ఒక ప్రత్యేకమైన రెట్రో సాంగ్ కోసం లెజెండరీ సింగర్స్ చిత్ర , ఎస్పీ చరణ్ పాడారు. చిత్ర నా ట్యూన్ విని మెచ్చుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే బ్రేకప్ యాంథమ్, కాలభైరవ పాడిన ఎమోషనల్ సాంగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.

నిర్మాత అభినవ్ ఎక్కడా రాజీ పడకుండా సంగీతం కోసం భారీ ఖర్చు చేశారు. ఈ సినిమా కోసం మేము ఖరీదైన లైవ్ స్ట్రింగ్స్ ఉపయోగించాం. దీనివల్ల ఆర్కెస్ట్రా సౌండింగ్ చాలా సహజంగా, అద్భుతంగా వచ్చింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే ఒక స్వచ్ఛమైన గోదావరి ప్రేమకథ. నా కెరీర్‌లో ఈ సినిమా ఒక టర్నింగ్ పాయింట్ అవుతుందని ఆశిస్తున్నాన్ను అని వివరించారు.

# గాయపడ్డ సింహాం అంతర్మథనం



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ గాయపడ్డ సింహం. విభిన్నమైన కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, ఈసారి రైటర్‌డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి ఒక డిఫరెంట్ ఎంటర్టైనర్‌తో ముందుకు వస్తున్నారు. పవన్ సదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పిఒవి స్టోరీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి జింగాలా అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాట తరుణ్ భాస్కర్ పోషిస్తున్న పాత్రలోని అంతర్మథనాన్ని, ఆవేశాన్ని.. తిరిగి లేచే శక్తిని అద్భుతంగా ఆవిష్కరిస్తోంది. స్వీకర్ అగస్తి అందించిన ఎలక్ట్రిఫైయింగ్ మ్యూజిక్, నకాష్ అజీజ్ హైవోల్టేజ్ వాయిస్ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కశ్యప్ శ్రీనివాస్, సునీల్ కరంకంటి, శ్రీని జోస్యుల రాసిన సాహిత్యం.. హీరో మనసులోని గాయాలను, ప్రతీకారాన్ని ఒక ఫన్ నోట్‌లో ప్రెజెంట్ చేయడం విశేషం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ మరియు బ్రైడ్ సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచగా, తాజా జింగాలా సాంగ్ సోషల్ మీడియాలో ఇన్‌స్టెంట్ హిట్‌గా నిలిచింది. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి విద్యా సాగర్ చింతా సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, విప్లవ్ నైషదం ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# తీరంలో అన్నదమ్ముల సవాల్..

టాలీవుడ్‌లో క్రీడా నేపథ్యం ఉన్న చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అయితే, ఇప్పటివరకు రాని విధంగా మొట్టమొదటిసారి వాలీబాల్ ఆట నేపథ్యంలో ఒక పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామా తెరకెక్కుతోంది. అదే వాలీ. ఫైర్‌వాటర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన టైటిల్ మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు క్రిష్ జగర్లమూడి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా అధికారికంగా విడుదల చేశారు. దిలీప్ కె. మనుకొండ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పాడ తీరప్రాంత గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉండే భావోద్వేగాలు, వాలీబాల్ క్రీడలో ఉండే తీవ్రమైన పోటీని మేళవించి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే ఉప్పాడ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సినిమాతో రోనిత్ జీఆర్‌జీ హీరోగా పరిచయం అవుతుండగా, నిపుణ్ సత్య కీలక పాత్రలో కనిపిస్తున్నారు. అభిగ్న్య వుత్తలూరు హీరోయిన్‌గా నటిస్తోంది. రవి వర్మ, కల్పలత, లక్ష్మణ్ మీశాల వంటి అనుభవజ్ఞులైన నటులు ఈ చిత్రంలో ఉన్నారు. జి రోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఔరానోవా స్టూడియోస్ సంగీతాన్ని, అరుణ్ విజేకే సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.



## తర తర తోరణాలే కట్టేద్దాం..

యంగ్ హీరో విరాట్ కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ సోషియో ఫాంటసీ చిత్రం నాగబంధం. ఇప్పటికే టీజర్, మొదటి పాటతో అంచనాలను పెంచేసిన చిత్ర బృందం, తాజాగా ఆదివారం సినిమాలోని రెండో పాటను విడుదల చేసింది. సుర సుర సుక్కలు తేరా సుట్టేదాం.. తర తర తోరణాలే కట్టేదాం.. అంటూ సాగే ఈ పాట పూర్తిగా పెళ్లి నేపథ్యంలో సాగుతోంది. ప్రముఖ గీత రచయిత కాసర్ల శ్యామ్ ఈ పాటకు తనదైన శైలిలో మాస్, జానపద సొగబులు అద్దిన సాహిత్యం అందించారు. ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే, ఏకంగా ఏడుగురు ప్రముఖ గాయకులు దీనికి గళం అందించారు.



20-4Pg7exHMNWJQE.qxd:20-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1



# అన్నదాతల్లో సందిగ్ధత.. అధికారులదే బాధ్యత!

• ప్రాజెక్టు రాకతో పులకరించాలా..భూములు పోతుంటే భయపడాలా..? • భూసేకరణ ధరపై అన్నదాతల్లో అయోమయం

• 398 ఎకరాల పట్టా భూములు కోల్పోనున్న 264 మంది రైతులు • కమలపాడు వద్ద రూ.4,676.50 కోట్లతో 950 మెగావాట్ల పిఎస్‌హెచ్‌పి ఏర్పాటు



కమలపాడు వద్ద నిర్మించనున్న పంపుడ్ స్టోరేజి ప్రాజెక్టు నమూనా



భూమిని కోల్పోతున్న రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం

తాడిపత్రి, ఏప్రెల్ 19, ప్రభాతవార్తః తరతరాలుగా తమకు జీవనాధారంగా ఉన్న భూములను కమలపాడు పంపుడ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టు(పీఎస్‌హెచ్‌పీ)కి భూసేకరణలో భాగంగా కోల్పోతున్న అన్నదాతల్లో ఆందోళన, సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే గుడిపాడు, కమలపాడు, కుందనకోట రెవెన్యూ గ్రామాల పరిధిలో సాగర్ సిమెంట్స్(బీఎంఎం), అదానీ సిమెంట్స్(పెన్నా) కర్మాగారాలకు పెద్ద ఎత్తున రైతులు భూములను కోల్పోయారు. ప్రస్తుతం ఈ పీఎస్‌హెచ్‌పీ కోసం దాదాపు 264 మంది రైతులు 398 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములను కోల్పోతున్నందున వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్న తమ భవిష్యత్తుపైన, ప్రభుత్వం చెల్లించనున్న పరిహారంపైన వారిలో సందిగ్ధత నెలకొంది. భూముల వారీగా భూసేకరణపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇచ్చినప్పటికీ తమ భూముల ధరలపై స్పష్టత కొరవడటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల సమీప గ్రామాల్లో ఓ సిమెంటు కర్మాగారం సేకరించిన ధరలే తమకు చెల్లిస్తారా.. లేక ప్రభుత్వం నిర్ణయించిన ధరలే చెల్లిస్తారా అనే అయోమయం అన్నదాతలను చుట్టుముడుతోంది.

## ఃప్రాజెక్టు రాకతో పులకరించాలా..!

తమ గ్రామాల పరిధిలో రూ.4,676 కోట్లు వెచ్చించి పెద్ద ప్రాజెక్టు నిర్మిస్తున్నందున సంతోషించాలా.. జీవనాధారమైన భూములను కోల్పోతున్నందుకు, ఆశించిన ధర చెల్లిస్తారా లేదా అనే సందిగ్ధతకు భయపడాలా అనే పరిస్థితి అన్నదాతల్లో నెలకొంది. మొన్నటి వరకు ఇంకా ప్రాజెక్టు పనులు ప్రారంభం కాలేదులే అనే అభిప్రాయంతో ఉన్న అన్నదాతలకు ఈ నెల 1న భూసేకరణపై వెలువడిన ఓ పత్రికా ప్రకటన కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భూసేకరణలో చెల్లించనున్న పరిహారంపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు యాడికిలోని రెవెన్యూ కార్యాలయం చుట్టూ, అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తాపత్రయంతో తిరుగుతున్నారు. గతంలో ఓ సిమెంటు కర్మాగారం తమకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లో ఒకరికి తప్పని సరిగా ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ పత్రాలిచ్చి కూడా మొండి చేయి చూపించిందని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఉన్న ఉపాధిని కోల్పోయి, ఆశించిన ఉపాధి దక్కక తమ కుటుంబాల పరిస్థితి ఏమిటనే వాదన రైతుల నుంచి వినిపిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గరిష్ఠ నిర్మాణ పనుల సమయంలో అవసరమైన 700 మందిలో 70% మందికి అంటే 490 మందికి మాత్రమే స్థానికులకు ఉపాధి కల్పిస్తామని ప్రాజెక్టు నివేదికలో పేర్కొన్నారు. అయితే శాశ్వత ప్రాతిపదికన ఎంత మందికి ఏ ప్రాతిపదికన ఇస్తారనే స్పష్టత లేకపోవడం కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. మొత్తానికి ప్రభుత్వం చెల్లించే ధర తమకు సమ్మతమైతేనే భూము లిస్తామని, లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కొందరు రైతులు పేర్కొంటున్నారు. బలవంతపు భూసేకరణకు అంగీకరించేది లేదని మరి కొందరు రైతులు తెగేసి చెబుతున్నారు. ఇక డి.పట్టా భూముల రైతుల పరిస్థితి కూడా త్రిశంకు స్వర్గాన్ని తలపిస్తోంది. ఇక్కడ 66.18% మంది వ్యవసాయం, దాని అనుబంధ శాఖలపై ఆధారపడి జీవిస్తుండటం విశేషం.

## ఇక్కడి భూమికి ప్రాధాన్యత

ప్రజా ప్రయోజనార్థం 'ఏపీ జెన్‌కో కమలపాడు పంపుడ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టు ఏర్పాటు కోసం సుమారు 899 ఎకరాల భూమి అవసరం. ఇందులో 398.32 ఎకరాలు పట్టా భూములు కాగా 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతం 234 మీ. నుంచి 613 మీ. ఎత్తులో ఉండటం, దేశంలో రెండో అతిపెద్ద పురాణ బేసిన్ కావడం, ఇక్కడ నిర్మించే కమలపాడు పీఎస్‌హెచ్‌పీ ఎగువ, దిగువ రిజర్వాయర్లకు నీరందించే 0.65 టీఎంసీల నీటి సామర్థ్యమున్న పెండేకల్లు రిజర్వాయరు 14 కి.మీ. దూరంలో ఉండటం వంటి బహుళ ప్రయోజనాలు ఇక్కడ ఉండటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు తెలుస్తోంది.

### మార్కెట్ ధరే చెల్లిస్తారనే వదంతులతో ఆందోళనగా ఉంది: విరూపాక్షిరెడ్డి, కుందనకోట



నాకున్న 4 ఎకరాల్లో 740 నారింజ, 600 ఎర్ర చందనం వంటి ఇతరత్రా పంటలు కూడా సాగు చేస్తూ ఫెన్సింగ్ కూడా వేశాను. ప్రస్తుతం ఈ భూమి అంతా భూసేకరణలో పోతుందని అధికారులు తెలిపారు. బయట ప్రభుత్వ మార్కెట్ ధర కాని, రెండు రెట్లు ఎక్కువ కాని మాత్రమే చెల్లిస్తారనే వదంతులు వినిపిస్తున్నాయి. మా పక్కనే ఉన్న కౌలుపల్లిలో సమీప సిమెంట్ పరిశ్రమ వాళ్లు ఎకరా రూ. 30 లక్షలతో కొనుగోలు చేశారు. కనీసం ఆ ధరకు సమీప ధర చెల్లించినా మాకు ప్రయోజనమే.

### ఉన్న భూమంతా పోతోంది, ఉపాధైనా కల్పిస్తే మంచిది: కృష్ణాంజనేయులు, చింతలాయపల్లి



మా కుటుంబానికి ఉన్న 18 ఎకరాలకు పైగా భూమి అంతా భూసేకరణలో పోతోంది. మా కుటుంబానికి అంతటికీ ఇక ఏ ఆధారం ఉండదు. మా కుటుంబంలో బీటెక్ చదివిన వారున్నారు. ఉపాధికి భరోసా ఇచ్చి మేము ఆశించిన స్థాయిలో పరిహారం చెల్లిస్తే ప్రాజెక్టుకు భూము లివ్వడానికి మేము సిద్ధమే.

### భూముల ధరలో మాదే తుది నిర్ణయం కావాలి: బత్తుల వెంకట రంగారెడ్డి, కుందనకోట



అధికారులు మార్కెట్ ధర చెల్లిస్తామంటే మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేము. భూముల ధరలో మాదే తుది నిర్ణయం కావాలి. కొందరు మా భూములు ఎందుకూ పనికి రావని హేళన చేస్తున్నారని వినిపిస్తోంది. పనికిరాని భూములైతే మా భూములను ఎందుకు సేకరిస్తున్నారో వారికే తెలియాలి. ధరపై దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అధికారులు, రైతుల మధ్యనే చర్చలు సాగాలి.

# చంద్రబాబు 76వ పుట్టినరోజు సిడిపి విడుదల చేసిన నారా లోకేష్




విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 76వ పుట్టినరోజు ఈ నెల 20 సందర్భంగా ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక కామన్ డిస్ప్లే పిక్చర్ (సీడీపీ)ని విడుదల చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన తర్వాత లోకేష్ ఈ సీడీపీని ఆవిష్కరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. "మన నాయకుడు ఎన్‌సీబీఎన్ గారి పుట్టినరోజు గౌరవార్థం ఈ సీడీపీని అధికారికంగా విడుదల చేయడం గర్వంగా ఉంది" అని లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. సిబిఎన్ సర్ బర్త్‌డే సీడీపఈ అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఈ సీడీపీ విడుదలతో టీడీపీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చుకుంటూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవలే తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్‌కు కీలక పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. పార్టీ చరిత్రలోనే తొలిసారిగా ఖిజాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ఖి అనే పదవిని సృష్టించి, ఆ బాధ్యతలను లోకేష్ కు అప్పగించారు. ఈ నియామకంతో పార్టీలో లోకేష్ రెండో అత్యంత శక్తివంతమైన నేతగా, కార్యాచరణ అధిపతిగా మారారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలుగా, పార్టీ వ్యవహారాలను నడిపించే బాధ్యతను లోకేష్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే వ్యూహంలో ఇది కీలక అడుగుగా పలువురు చూస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు మంత్రిగా, మరోవైపు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన లోకేష్... తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా సీడీపీని విడుదల చేయడంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# నేడు సిఎం చంద్రబాబు పేరున అన్నదానం

• ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.44లక్షలు విరాళం



తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్య మంత్రి జన్మదినం సందర్భంగా తిరుమలలో ఒక్కరోజు (నేడు) అన్నప్రసాదానికి అయ్యేఖర్చును ఓ దాత 44 లక్షల రూపాయలు విరాళమిచ్చాడు. గుంటూరుకు చెందిన భాష్యం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బి. రామకృష్ణ ఒక్కరోజు శ్రీవారి అన్నప్రసాద వితరణ కోసం 44 లక్షలను విరాళం డిడిని ఆదివారం రాత్రి అన్నప్రసాద విభాగం డిప్యూటీ ఇఒ రాజేంద్రకు అందజేశారు. నిత్యంలక్షలాది మంది భక్తులకు అందిస్తున్న అన్నప్రసాద సేవకు దాతల సహకారం ఎంతో ప్రాధాన్యమైందని తెలిపారు. భక్తుల సేవలో భాగంగా ఇటువంటి దాతృత్వం మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

- త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ చర్యలు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త: దుర్గమ్మవారి దర్శనానికి ఆదివారం నాడు విశేషసంఖ్యలో భక్తులు వచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2 వరకు అంతరాలయ దర్శనాలను ఇఒ వికె శీనా నాయక్ ఆదేశాల మేరకు అధికారులు నిలిపేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో వేచివుంటున్న భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

**విరాళాల వివరాలు:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఎం సాంబశివరావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళం ఆదివారం అందించారు. హైదరాబాద్‌కు చెందిన మరో దాత కెపి ఆశ తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. అలాగే గోసంరక్షణ స్కీంకు రు1లక్షను విరాళంగా విజయవాడకు చెందిన ఆర్ వేంకటేష్, అరుంధతి దంపతులు అందించారు. అదేవిధంగా నిత్యఉచిత ప్రసాద పంపిణీ పథకానికి రు.1,01,116ల విరాళాన్ని కాకినాడకు చెందిన వి సూర్యనారాయణ మూర్తి తన కుటుంబసభ్యులతో కలిసి విరాళమందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు చిత్రపటం ప్రసాదం, శేషవస్త్రాలను అధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# విద్యుత్ వినియోగదారుల కోసం నేడు డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి




తిరుపతి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిది జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఇ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 87126 52679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562 242457 కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు.

# హజ్ యాత్రకు చివరి బృందం

## జెండా ఊపి సాగనంపిన మంత్రి ఫరూఖ్



విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే రెండో, చివరి బృందం ఆదివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరింది. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ ఈ బృందానికి జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 177 మంది యాత్రికులు ఈ విడతలో పవిత్ర యాత్రకు పయనమయ్యారు. వారి ప్రయాణం విజయవంతంగా, ప్రశాంతంగా సాగాలని మంత్రి ఆకాంక్షి ంచారు. శనివారం తొలి విడతలో 156 మంది యాత్రికులు బయల్దేరిన విషయం తెలిసిందే. దీంతో విజయవాడ నుంచి రెండు విడతల్లో కలిపి మొత్తం 333 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్లారు. యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలోని ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హజ్ క్యాంపు నుంచి వీరంతా విమానాశ్రయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యాత్రికుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా చేశామని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి పవిత్ర యాత్రలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి స్థలం కేటాయించారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో భవిష్యత్తులో యాత్రికుల సంఖ్యను ఐదు రెట్లు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

సౌదీలో ఎండల తీవ్రత దృష్ట్యా యాత్రికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమయపాలన పాటించాలని, వసతి కేంద్రాల్లో గ్యాస్ స్టవ్‌ల వాడకంపై నిబంధనలను తప్పక పాటించాలని హితవు పలికారు. ఈ ఏడాది ఏపీ నుంచి మొత్తం 2,005 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, మిగిలిన వారు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్, హజ్ కమిటీ ఛైర్మన్ హాసన్ పాషా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీసు, రవాణా శాఖల్లో కదలికలు తెచ్చిన అరైవ్ అలైవ్

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఇక నిరంతర కార్యక్రమాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ వారం రోజుల పాటు చేబట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమ ం పోలీసు, రవాణా విభాగాల్లో కదలికలు తెచ్చాయి. డిజిపిగా గత ఏడాది అక్టోబర్ నెలలో శివధర్ రెడ్డి బాధ్యతలు చేబట్టిన తరువాత రోడ్డు ప్రమా దాల నివారణకు కొత్తగా అరైవ్ అలైవ్ పేరిట కార్యక్రమం చేబట్టారు. ముందుగా పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో దీనిపై ప్రచారం చే బట్టగా ఇందులో రవాణా విభాగం పాల్గొంది. అనంతరం ఇందులో విద్యార్థులను, ఆయా ప్రాం తాలలోని ప్రముఖులను భాగస్వామ్యం చేయ డంతో ఈ కార్యక్రమం మరింత వేగం పుంజు కుంది. ఈ ఏడాది జనవరి 12వ తేదీన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో సిఎం రేవంత్ రెడిడన అ ధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు దేశ వా ్యప్తంగా అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేయడం తో పాటు జిడిపిలో మూడు శాతం నష్టాన్ని చేకూరుస్తుందని తెలిపారు. రాష్ట్రం వరకు వస్తే వీటిని కచ్చితంగా నివారించాల్సిం దేనని, ఈ విషయం లో పోలీసు, రవాణా శాఖలు భాగస్వామ్యం అయితే సరిపోదని, ప్రజలు తమ వంతు సహాయం అందించాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ చేబట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం మరింత వేగంగా సాగాలని కోరారు. దీని తరువాత ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం పోలీసు, రవాణా విభాగాలు సం యుక్తంగా చేబట్టాయి. ఇందులో అన్ని విభాగాలు, అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేశారు. మంత్రులు మొదలుకొని ఎంఎల్ఎలు, ఇతర ప్రజా ప్రతినిధులంతా ఇందులో పాల్గొని రోడ్డు ప్రమాదాల వల్ల జరు గుతున్న నష్టాలను ప్రజలకు వివరించి దీనిని నివారించాల్సి న అవశ్యకతను వెల్లడించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులపై ఎ క్కువ దృష్టి సారించారు.

విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్‌పై అవగాహన కలిగించడం వల్ల వారు భవిష్యత్తులో తప్పిదాలకు దూరంగా వుండే వీలుంటుందని అధికారులు ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీగా హాజరయ్యేలా చూశారు. ఈ కార్యక్రమంలో ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కార్యక్రమంలో ఇంత భారీగా హాజరవడం ఇదే మొదటిసారి అని చెప్పాలి. అరైవ్ అలైవ్ కార్యక్రమం ముగియడంతో ఇకముందు రోడ్డు ప్రమాదాల నివారణ విష యంలో పోలీసు, రవాణా విభాగాలు కఠినంగా వుండాలని నిర్ణయించాయి.

వాహనదారులు తప్పిదాలకు పాల్పడ కుండా చూడడం, డ్రంకన్ డ్రైవ్‌ను నిరంతరం నిర్వహిం చడం, మద్యం తాగి పట్టుబడ్డ వాహనదారులకు కఠిన శిక్షలు వేయించడం వంటివి చేయాలని రెండు విభాగాలు నిర్ణయిం చాయి. దీనివల్ల చాలావర కు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని రెండు విభాగాల అధికారులు చెబు తున్నారు. ట్రాఫిక్ నిబంధనల అమలుకు ఇకముందు నిరంతరం దాడులు ని ర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

# బాలికలు, యువతులను మోసగిస్తున్న ఆ'జాద్దు' అరెస్ట్

## బాలిక నుంచి రూ. 9 లక్షలు, మరో యువతి నుంచి బంగారం వసూలు

### పోక్సో కింద అరెస్ట్ చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు



**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వలపు వల విసిరి ప్రేమ పేరుతో ముగ్గులోకి దించి మోసం, లైంగిక దాడి, బెదిరింపులు, డబ్బు దోపి డికి పాల్పడే ఒక యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. 2024 జూలైలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్ (28)కి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక బాలిక(15) పరిచయమైంది. ప్రేమ పేరుతో బాలికకు అతను దగ్గరయ్యాడు. బాలికకు దగ్గరవ్వడంతో విష యాన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. అయినప్పటికి ఆజాద్ మళ్లీ బాలికను మాయ మాటలు చెప్పి ప్రేమలోకి దించాడు. అతని మాయమాటలు నమ్మిన బాలిక కుటుంబ సభ్యులకు తెలియకుండా ఇంటి డ్రైవర్ కృష్ణ, అతని భార్య సరస్వతి ఫోన్లను ఉపయోగించి ఆజాద్‌కు దగ్గరైంది. దీనిని అదునుగా భావించిన సరస్వతి వ్యవహారాన్ని తల్లిదండ్రులకు తెలియ జేస్తానని బెదిరించడంతో భయపడిన బాలిక ఇంట్లో రూ. 9లక్షలు దొంగతనానికి పాల్పడి ఆమెకు అందజేసింది. దీనికితోడు ఆజాద్ సైతం వ్యక్తిగత అవసరాలు, స్టార్టప్ కంపెనీ ఏర్పాటు పేరుతో దాదాపు రూ. 13.11 లక్షలు బాలిక నుంచి తీసుకున్నాడు. బాలిక దగ్గరవ్వడంతో బాలికపై పలు మార్లు లైంగిక దాడికి సైతం పాల్పడ్డాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు పోక్సో కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ఇదే తరహాలో మరో యువతిని మోసగించాడు. గుంటూరుకు చెందిన ఒక యువతికి తన స్నేహితుడి ద్వారా చంద్రశేఖర అజాద్ పరిచయమయ్యాడు. పరిచయం కాస్త ప్రేమగా మారడంతో యువతి గతేడాది జూన్‌లో నగరానికి వచ్చింది. కళాశాల ప్రవేశం కోసం వచ్చిన యువతిని ఆజాద్ నేరుగా ఒక హోటల్‌కు తీసుకెళ్లాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువ తిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అలాగే గుంటూరులో, కోకాపేటలోని మరో క్లబ్‌హౌజ్‌లోనూ ఇలానే నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఏడాది మార్చిలో మరో అమ్మాయితో ఆజాద్ ఉన్నట్లు గుర్తించిన యువతి అతన్ని నిలదీసింది. మాయమాటలతో ఆమెను బురిడి కొట్టించి నమ్మించి ఆమె వద్ద 5 గ్రాముల బంగారు గొలుసు తీసుకున్నాడు. కొద్ది రోజులకే మరో యువతితో కనిపించడంతో యువతి అతనిపై ఫిర్యాదు చేసింది. దీంతో జీరో ఎఫ్ఐఆర్ గా కేసు నమోదు చేసి నార్సంగి ఠాణాకు బదిలీ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొన్న జూబ్లీహిల్స్ పోలీసులు అతన్ని విచారించారు. దాదాపు 12 మంది యువతులు, బాలికలను ఇలా ప్రేమ పేరుతో మోసగించి బెదిరింపులకు పాల్పడి, డబ్బు వసూలుకు పాల్పడినట్లు తెలిపారు. బెదిరింపులకు పాల్పడి రూ. 9 లక్షలు వసూలు చేసిన సరస్వతిపై సైతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రింకూ తీన్ మార్

## ఎట్టకేలకు కోల్‌కతా గెలుపు బోణీ




*కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో 13.3 ఓవర్లు ముగిశాయి. ఇంకా 39 బంతులు మాత్రమే మిగిలాయి. చేయాల్సిన పరుగులు 71. చేతిలో నాలుగు వికెట్లు. క్రీజ్‌లో ఉంది ఏకైక స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ రింకూ సింగ్. రింకూ కూడా ఫామ్‌లో లేకపోవడంతో కోల్‌కతాకు మరో ఓటమి తప్పదని అంతా డిసైడయ్యారు. ఈ తరుణంలో అనుకుల్‌రాయ్(16 బంతుల్లో 29నాటౌట్)తో కలిసి రింకూ సింగ్ (34 బంతుల్లో 53).. అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. సిక్స్‌తో మ్యాచ్ విన్నింగ్ షాట్ ఆడి కేకేఆర్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. గెలుపు బోణీ చేశాడు.*

**కోల్‌కతా:** బౌలర్లు డామినేట్ చేసిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఎట్టకేలకు కోల్‌కతా నైట్‌రైడర్స్ బోణీ కొట్టింది. ఆద్యంతం మలుపులు తిరిగిన ఈ మ్యాచ్‌లో రింకూ (34 బంతుల్లో 53నాటౌట్) మ్యాచ్ ఫినిషర్‌గా మారాడు. దీంతో సొంతగడ్డపై మరో రెండు బంతులుండగానే రాజస్థాన్ రాయల్స్‌పై కేకేఆర్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.

156 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాను ఇన్నింగ్స్ తొలి బంతికే జోఫ్రా ఆర్చర్ దెబ్బతీశాడు. టిమ్ సీఫర్ట్‌ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. రెండో ఓవర్‌లో మరో ఓపెనర్ అజింక్యా రహేను కూడా గోల్డెన్ డక్‌గా బర్గర్ అవుట్ చేశాడు. జడేజా, రవిబిష్ణోయ్ స్పిన్ తిప్పడంతో రఘువంశీ(10), కామరూన్ గ్రీన్ (27), రోవ్‌మన్ పావెల్(23), రమణ్ దీప్ సింగ్(10) వికెట్లను కూడా వేగంగా వికెట్లను కోల్పోయింది. దీంతో కేకేఆర్ 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమి దారిలో నిలిచింది.

కేకేఆర్ ఇన్నింగ్స్‌లో 13.3 ఓవర్లు ముగిశాయి. ఇంకా 39 బంతులు మాత్రమే. చేయాల్సిన పరుగులు 71. చేతిలో నాలుగు వికెట్లు. క్రీజ్‌లో ఉంది ఏకైక స్పెషలిస్ట్‌బ్యాట్స్‌మెన్ రింకూ సింగ్. రింకూ కూడా ఫామ్‌లో లేకపోవడంతో కోల్‌కతాకు మరో ఓటమి తప్పదని అంతా డిసైడయ్యారు. ఈ తరుణంలో అనుకుల్ రాయ్ (16 బంతుల్లో 29నాటౌట్)తో కలిసి రింకూ.. అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు.

15వ ఓవర్లో పరాగ్ బంతికి బౌండరీ బాదిన రింకూ... 16వ ఓవర్లో రవి బిష్ణోయ్ బంతికి డీప్ స్క్వేర్ లెగ్ మీదుగా సిక్స్ బాదాడు. ఆ ఓవర్ చివరి బంతికి అనుకుల్ కూడా సిక్స్ సాధించడంతో 13 రన్స్ వచ్చాయి. 17వ ఓవర్ వేసిన అర్చర్ బంతుల్లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో రింకూ 12 రన్స్ పిండుకున్నాడు. చివరి 12 బంతుల్లో 21 పరుగులు చేయాల్సిన దశలో అర్చర్ బంతికి అనుకుల్ లాంగ్‌ఆన్ సిక్స్‌తో కలిసి 12 రన్స్ వచ్చాయి. చివరి ఓవర్లో విజయానికి 9 పరుగులు కావాల్సిన పరిస్థితి. ఆ ఓవర్ వేసిన బ్రిజేష్ శర్మ మొదటి రెండు బంతులకు రెండు ఫోర్లు బాదిన రింకూ.. ఆ తర్వాత డాట్ ఆడినా, నాలుగో బంతికి సిక్స్‌తో విన్నింగ్ షాట్ ఆడాడు. దీంతో కేకేఆర్‌కు అనూహ్య విజయం లభించింది. రింకూ సింగ్ 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి కేకేఆర్‌ను విజయతీరాలకు చేర్చాడు.

అంతకుముందు మొదట బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్‌కు డాషింగ్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్(29 బంతుల్లో 39), వైభవ్ సూర్య



వంశీ(28 బంతుల్లో 46) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చాడు. ఇద్దరూ విధ్వంసకర ఆటతో కేకేఆర్ బౌలర్లను భయపెట్టారు. పవర్ ప్లేలో 63 పరుగులు సాధించిపెట్టారు. వైభవ్ ఆరు ఫోర్లు, 2 సిక్స్‌లతో.. జైశ్వాల్ 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో తొలి వికెట్‌కు 8.4 ఓవర్లలోనే 81రన్స్ జోడించారు.

### మిస్టరీ మ్యాజిక్

ఈ దశలో మొదట మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(3/14), తర్వాత కార్తీక్ త్యాగి(3/22) మ్యాజిక్ చేశారు. దీంతో రాజస్థాన్ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. ఆ తర్వాత వచ్చిన రాయల్స్ బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజ్‌లో నిలవలేకపోయారు. ఫలితంగా ఓపెనర్ల జోరుతో రెండొందలకు పైగా కొట్టేలా కనిపించిన రాజస్థాన్ ఆశ్చర్యంగా 155 పరుగులకే పరిమితమైంది.





# ముంబైకి గుజరాత్ టెస్ట్

**అహ్మదాబాద్:** ఐపీఎల్‌లో భాగంగా నేడు మరో ఆసక్తికర మ్యాచ్ జరగనుంది. సొంతగడ్డ అహ్మదాబాద్ మోదీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. రాత్రి ఏడున్నరకు మ్యాచ్ మొదలవుతుంది.

ఆరంభ రెండు మ్యాచ్‌ల్లో పరాజయాలతో ఐపీఎల్ సీజన్‌ప్రారంభించిన గుజరాత్ టైటాన్స్... హ్యాట్రిక్ విజయాలతో ఫుల్ జోష్‌లో ఉంది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్... అన్ని విభాగాల్లో రాణిస్తోంది. బ్యాటింగ్‌లో వారి కీలక ఆటగాళ్లు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వరుసగా మూడు అర్ధసెంచరీలతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. జోస్ బట్లర్ కూడా దూకుడుప్రదర్శిస్తున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా పరుగుల ట్రాక్‌లో ఉన్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే గత సీజన్‌కంటే బాగా మెరుగుపడింది. ప్రసిద్ధ్ కృష్ణ చక్కగా వికెట్లు తీస్తుండగా, రషీద్ ఖాన్ మధ్య ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. కేకేఆర్ మ్యాచ్‌లో మహమ్మద్ సిరాజ్, కగిసో రబాడా కొత్త బంతితో అద్భుతంగా రాణించగా, యువ ఆటగాడు అశోక్ శర్మ మెరుపు వేగంతో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టిస్తున్నాడు. సొంతగడ్డపై మరో విక్టరీతో జైత్రయాత్రను కొనసాగించడంపై గుజరాత్ టైటాన్స్ ఫోకస్ పెట్టింది.

**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్**

| | |
|---|---|
| గుజరాత్ టైటాన్స్ V/S ముంబై ఇండియన్స్ | రాత్రి 7.30 గం.లకు |

మరోవైపు హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. 13 ఏళ్ల తర్వాత తొలి మ్యాచ్‌లో నెగ్గిన ముంబై ఆ తర్వాత ఆడిననాలుగు మ్యాచ్‌లూ ఓడింది. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. రోహిత్ శర్మ స్థానంలో వచ్చిన క్వింటాన్ డికాక్ వస్తూనే సెంచరీ మోత మోగించినా మిగతా బ్యాట్స్‌మెన్ వైఫల్యం వెంటాడింది. సూర్యకుమార్, తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్యా, రూథర్ ఫర్డ్ బ్యాటింగ్‌లో నిరాశపరుస్తున్నారు. గత మ్యాచ్‌లో నమన్‌ధీర్ అర్ధసెంచరీతో రాణించడం ముంబైకు ఊరటనిచ్చే అంశం. బౌలింగ్‌లోనూ ముంబై రాణించాల్సి ఉంటుంది. భారీ ఆశలు పెట్టుకున్న బుమ్రా.. వికెట్ లెస్‌గా కొనసాగడంతో పాటు భారీగా పరుగులిస్తున్నాడు. దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, ఘజన్‌ఫర్ ఎంతవరకు సూపర్ ఫామ్‌లో ఉన్న గుజరాత్‌ను కట్టడిచేయడం పైనే ముంబై గెలుపు అవకాశాలున్నాయి. వరుస పరాజయాలకు చెక్ పెట్టి మళ్లీ గెలుపు ట్రాక్‌లో పడాలని ముంబై ఇండియన్స్ చూస్తోంది.

### హెడ్ టు హెడ్

ఇరుజట్లు ఇప్పటివరకు 8 మ్యాచ్‌ల్లో తలపడగా గుజరాత్ టైటాన్స్ ఆధిక్యం చాటింది. అయిదు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. ముంబై ఇండియన్స్ మూడు మ్యాచ్‌ల్లో నెగ్గింది. చివరిసారి మే30, 2025న తలపడినపుడు విజయం ముంబై ఇండియన్స్‌ను వరించింది.

### పిచ్ రిపోర్ట్

నరేంద్ర మోదీ స్టేడియంలో ఛేజింగ్ చేసే జట్లకు ఒకింత అనుకూలం. స్పిన్నర్లు పిచ్‌పై స్పిన్ రాబట్టవచ్చు. నెమ్మదిగా ఉండే అవుట్‌ఫీల్డ్, పెద్ద బౌండరీలతో భారీ స్కోర్లు కష్టమే. సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమి పొందిన గుజరాత్... రెండో మ్యాచ్‌లో కేకేఆర్‌పై నెగ్గింది. సొంతగడ్డపై ఈ సీజన్‌లో ముచ్చటగా మూడోమ్యాచ్ ఆడనుంది.

**గుజరాత్ టైటాన్స్ :** గిల్(కెప్టెన్), సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్, గ్లెన్ ఫిలిప్స్, తెవాటియా, రషీద్ ఖాన్, రబడ, అశోక్ శర్మ, ప్రసిద్ధ్, సిరాజ్; **ఇంపాక్ట్ ప్లేయర్:** షారుక్ ఖాన్

**ముంబై ఇండియన్స్:** డికాక్ (వికెట్ కీపర్), సూర్యకుమార్, నమన్, తిలక్, రూథర్‌ఫోర్డ్, హార్దిక్(కెప్టెన్), రావత్, సాంట్నర్, శార్దూల్ , అశ్వనీ, బుమ్రా; **ఇంపాక్ట్ ప్లేయర్:** ఘజన్‌ఫర్.

## ఐపిఎల్‌లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర

**న్యూచండీఘర్:** ఐపీఎల్ 2026సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతోంది. ఓటమనేది లేకుండా అజేయ జైత్రయాత్ర చేస్తున్న పంజాబ్... లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘనవిజయం అందుకుంది. అయిదో విజయం ఖాతాలో వేసుకుంది. 255 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో ఏ స్థాయిలోనూ చేజింగ్ కనబరచలేదు. ఓపెనర్లు ఆయుష్ బదోని(21 బంతుల్లో 35), మిచెల్ మార్ష్(28 బంతుల్లో 40) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించారు. ఈ జోడీని వైషఖ్ విడదీశాడు. ఆతర్వాత కూడా స్కోరు వేగం పెరగలేదు. 11ఓవర్లో వందమార్కు దాటింది. రిషబ్ పంత్ 23 బంతుల్లో 43 రన్స్ చేశాడు. పూరన్(9) మరోసారి నిరాశపరిచాడు. మార్క్‌రమ్(42) తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ మొక్కుబడిగా ఆడడంతో నెట్ రన్‌రేట్ పెరుగుతూ పోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్లకు 200 పరుగులు చేయగలిగింది. చాహల్, వైషఖ్, అర్షదీప్, జాన్సెన్ తలా ఓ వికెట్ పడగొట్టారు.



## లక్నోపై ప్రియాన్ష్, కూపర్ పంజా

**న్యూచండీఘర్:** ముల్లనూన్ స్టేడియం సిక్సర్ల మోతతో దద్దరిల్లింది. లక్నో బౌలర్లపై పంజాబ్ కింగ్స్ జోడీ ప్రియాన్ష్ ఆర్య(93), కూపర్ కొన్నొల్లీ(87) ఆకాశమే హద్దుగా విధ్వంసం సృష్టించింది. తొలి ఓవర్లో ప్రభసిమ్రాన్(0) వికెట్ తీసిన ఆనందం కూడా లక్నో బౌలర్లకు నిలవలేదు. ప్రతి బౌలర్‌పై సిక్స్‌లతో విరుచుకుపడ్డారు. ఆరో ఓవర్ మోసిన్ ఖాన్ బౌలింగ్‌లో 4, 6, 6తో 20 రన్స్... 11వ షమీ ఓవర్‌లో 6, 6, 4తో 19 రన్స్, 12వ ఓవర్ అవేష్ బౌలింగ్‌లో 6, 6, 4తో 18 రన్స్ ఇలా వీరి జోరు కొనసాగింది. 13వ ఓవర్‌లోనైతే వీరి ధాటికి మార్క్రమ్ బలయ్యాడు. 13వ ఓవర్ స్ట్రైకింగ్ తీసుకున్న కూపర్ కన్నోలి మార్క్రమ్ మొదటి బంతిని సిక్సర్‌గా మలిచాడు. రెండో బంతిని లాంగాన్ దిశగా సిక్సర్ కొట్టిన కన్నోలి మూడో బంతిని కూడా సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాతి బంతిని వైడ్ వేయగా, నాలుగో బంతికి కూపర్ సింగిల్ తీయడంతో ప్రియాన్ష్ స్ట్రైక్‌లోకి వచ్చాడు. ఇక ప్రియాన్ష్ కూడా చివరి రెండు బంతులకు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఆ ఓవర్లో 32 రన్స్ వచ్చాయి. ఇద్దరూ సెంచరీ ఊపులో కనిపించినా తృటిలో చేజార్చుకున్నారు. రెండో వికెట్‌కు 80 బంతుల్లో 182 రన్స్ జోడించారు. ఆతర్వాత వచ్చిన స్టోయినీస్(29), వధేరా(13), శశాంక్ సింగ్(17) ఓ చేయి వేయడంతో పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్లకు 254పరుగులకు చేరుకుంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇదే అత్యధిక స్కోరు. ఈ మ్యాచ్‌లో మొత్తం 21 సిక్స్‌లు నమోదయ్యాయి. ప్రియాన్ష్ 9, కూపర్ 7, స్టోయినీస్ 2, శశాంక్ 2, వధేలా ఓ సిక్స్ బాదారు. అలాగే మరో 16 బౌండరీలు వచ్చాయి. లక్నో సూపర్ జెయింట్ బౌలర్లు చేష్టలుడుగిపోయారు.




## పెన్షన్ రంగంలోకి వందశాతం ఎఫ్‌డిఐలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** జీవితబీమారంగం తరహాలోనే ఇపుడు పెన్షన్‌ఫండ్స్ రంగంలోకి కూడా విదేశీ పెట్టుబడులను నూరుశాతం అనుమతించేందుకు కేంద్రం కసరత్తులు షురూచేసింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్డీయే సర్కారు నిర్ణయించింది. ఈ బిల్లు అమలుకువస్తే బీమారంగం తరహాలోనే ఇపుడు పెన్షన్ల రంగంలోకి కూడా నూరుశాతం విదేశీ పెట్టుబడులను కేంద్రం అనుమతిస్తుంది. గత ఏడాదే బీమారంగంలోకి ప్రస్తుతం ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితులను 74శాతంనుంచి 100శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. 2015లోనే బీమాచట్టం 1938కి సవరణలు తెచ్చి ఎఫ్‌డిఐ పరిమితులను 49 నుంచి 74కు పెంచారు. ఆ తర్వాత గత ఏడాదే నూరుశాతానికి పెంచుతూ నిర్ణయించారు. ఇపుడు పెన్షన్‌లరంగంలోకి ఎఫ్‌డిఐలకోసం పెన్షన్‌పండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టం 2013కు సవరణలు తీసుకురావాలని చూస్తోంది.

ఈ సవరణ బిల్లు వచ్చే వర్షాకాల సమావేశాల్లోకానీ లేదా శీతాకాల సమావేశాల్లోకానీ ప్రవేశపెట్టవచ్చని అంచనా. ప్రస్తుతం పెన్షన్‌ఫండ్‌లలో ఎఫ్‌డిఐ 49శాతం వరకూ మాత్రమే అనుమతి ఉంది. సవరణ బిల్లులో ఎన్పీఎస్ ట్రస్టును పిఎఫ్‌ఆర్‌డిఎనుంచి వేరుచేస్తారు. ఎన్‌పిఎస్ ట్రస్టుకు సంబంధించి అధికారాలు, విధులు, విధినిర్వహణ పిఎఫ్‌ఆర్డీయే క్రమబద్ధీకరణ నిబంధనలు 2015ప్రకారమే ఉన్నాయి. ఇపుడు ఈ ఎన్పీఎస్‌ట్రస్టును ఛారిటబుల్‌ట్రస్టులపరిధిలోకి కానీ, కంపెనీల చట్టంపరిధిలోకి కానీ తీసుకు రావాలనిచూస్తున్నారు. ఇందుకోసం ఒకప్రత్యేక ట్రస్టును ఏర్పాటుచేసి బోర్డులో కూడా 15 మంది సభ్యులకు తక్కువ కాకుండా ఏర్పాటుచేస్తారు. కేంద్రసర్వీసుల్లో కొత్తగా నియమితులవుతున్న అందరికీ కూడా ఎన్పీఎస్‌ను తప్పనిసరిచేసింది. 2004 జనవరి ఒకటవ తేదీనుంచే ఈ నిబంధనలు తెచ్చింది. ఆ తర్వాత అందరు పౌరులకు 2009మే ఒకటవ తేదీనుంచి స్వచ్ఛందపద్ధతిలో అమలుకు నిర్ణయించింది. సామాజిక ఆర్థిక అభివృద్ధిని పరిగణనలోనికి తీసుకుని ఈ పెట్టుబడుల పరిమితులు నిర్ణయిస్తారు.

## అక్షయ తృతీయ టర్నోవర్ 20వేల కోట్లు

**ముంబయి, ఏప్రిల్ 19:** బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నా అక్షయ తృతీయ నాడు పసిడి కొనుగోలు చేయాలనే సెంటిమెంట్ ఏమాత్రం తగ్గలేదు. ఈ ఏడాది అక్షయ తృతీయ సందర్భంగా దేశవ్యాప్తంగా బంగారం, వెండి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అక్షయతృతీయరోజు సుమారు రూ. 20వేల కోట్ల విలువైన వ్యాపారం జరుగుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ కెయిట్ అంచనా వేసింది. గతేడాది ఇదే రోజున జరిగిన రూ. 16వేల కోట్ల వ్యాపారంతో పోలిస్తే ఇది 25 శాతం అధికంగా ఉంటుందని అంచనావేసింది. గతేడాది 10గ్రాముల బంగారం ధర సుమారు లక్ష రూపాయలు ఉండగా, ప్రస్తుతం అది రూ. 1.58 లక్షలకు చేరింది. వెండి ధర కూడా కిలోకు రూ. 85వేలనుంచి ఏకంగా రూ. 2.55 లక్షలకు ఎగబాకింది. ఈభారీ ధరల పెరుగుదల వినియోగదారుల కొనుగోలు సరళిపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. ప్రజలు భారీ ఆభరణాలకు బదులుగా తక్కువ బరువున్న, నిత్యం ధరించేందుకు వీలైన నగల వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరగడంతో వ్యాపారం విలువ పరంగా పెరిగినట్లు కనిపిస్తున్నా, విక్రయించిన బంగారం పరిమాణం తగ్గిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈసారి దేశవ్యాప్తంగా సుమారు 10 టన్నుల బంగారం, 157టన్నుల వెండి అమ్ముడవుతాయని అంచనా. మరోవైపు, భౌతిక బంగారానికి బదులుగా డిజిటల్ గోల్డ్, సావరిన్ గోల్డ్ బాండ్లవైపు ముఖ్యంగా యువత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక పసిడి వెండి పరిశీలిస్తే.. హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,780 వద్ద ఉండగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,42,800గా నమోదైంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.1,55,930, చెన్నైలో రూ.1,56,660 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2.8 లక్షలుగా ఉంది.



# బ్యాంకింగ్‌లో రిటైల్ రుణాలకే డిమాండ్




## జూన్ నాటికి 11-13శాతం రుణాల్లో వృద్ధి అంచనా

**ముంబయి, ఏప్రిల్ 19:** భారత్‌లోని బ్యాంకింగ్‌రంగంలో భౌగోళిక ఉద్రిక్తతలు, పశ్చిమాసియా వార్ టెన్షన్లు ఉన్నప్పటికీఈ ఏడాది జనవరి జూన్ కాలంలో 11 నుంచి 13శాతం ఆహారేతర రుణాల కేటగిరీలో వృద్ధి ఉంటుందని అంచనా. ఫిక్కి ఐబిఎ బ్యాంకర్స్ సర్వే వివరాలప్రకారం బ్యాంకులకు బ్యాలెన్స్‌షీట్లు మెరుగుపడ్డాయని, స్థిరంగా ఆర్థిక కార్యకలాపాలున్నాయని, ఆర్థికవ్యవస్థలోని విభిన్నరంగాల్లో రుణాలకు డిమాండ్ వస్తోందని, ఆర్థికవ్యవస్థలో రిటైల్, ఎస్‌ఎంఇ క్రెడిట్ తీరు క్రమేపీ పెరుగుతున్నదని సర్వేలో తేలింది. అంతేకాకుండా ప్రైవేటు మూలధన వ్యయంలో రికవరీ కూడా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఇక పారిశ్రామిక రుణాల వృద్ధి వ్యూహాత్మకంగా పెరుగుతుందని అంచనా వేసారు. అలాగే రికవరీ కూడా క్రమేపీ మెరుగుపడుతుందని అంచనావేసారు. మౌలికవనరుల అభివృద్ధి, ఉత్పత్తి అనుసంధానిత రంగాలు, ప్రభుత్వ పరిధిలో మూలధన వ్యయం అధికంగా ఉండే రంగాలకు రుణాల వృద్ధిపెరుగుతుంది. ఇన్‌ఫ్రా, రియల్ ఎస్టేట్, ఆటో, ఆటోవిడిభాగాలు, ఫార్మా, డేటా సెంటర్లు, రక్షణ రంగ సంబంధిత కంపెనీలనుంచి రుణాలకు డిమాండ్ పెరుగుతుందని ఫిక్కీ అంచనావేసింది. అయితే బ్యాంకింగ్‌కార్యకలాపాల వృద్ధికి ఇపుడు కృత్రిమ మేధ కూడా కొంతమేర ఆటంకం కలుగుతోంది. ఎందుకంటే సైబర్ సెక్యూరిటీ రిస్క్ ఇపుడు బ్యాంకులకు సవాలుగా మారుతోంది.

ఇక పునరుత్పత్తిరంగంలో ఫైనాన్సింగ్‌కూడా ఇటీవలి కాలంలోపెరుగుతోంది. ఆహారేతర రంగాల్లో బ్యాంకర్ల రుణాలు 11నుంచి 13శాతం ఉంటుందని 46శాతం మంది సర్వే ప్రతినిధులు వెల్లడించారు. 13శాతానికిపైగా వృద్ధి ఉంటుందని 29శాతం వెల్లడించారు. అలాగే 9 నుంచి 11శాతం వృద్ధి ఉంటుందని 17శాతం మంది సర్వేలో పాల్గొన్నవారు తెలిపినట్లు తేలింది. 9శాతంకంటే తక్కువగానే రుణాల వృద్ధి ఉంటుందని 8శాతం మంది తెలిపారు. ఇక విదేశీ బ్యాంకులు మాత్రం 11-13శాతం వృద్ధి ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, విదేశీ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, సహకార బ్యాంకులు మొత్తం 24 సంస్థలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. జనవరి ఫిబ్రవరి నెలలమధ్యలోనే ఈసర్వే జరిగింది. సేవలరంగం, రిటైల్ రంగాల్లోనే ఎక్కువ రుణ వృద్ధి ఉంటుందని అంచనా. రియల్ ఎస్టేట్; ఆర్థికసేవలు, రవాణా, పర్యాటకరంగ సంబంధిత రంగాల్లో సేవలవిభాగానికి ప్రాధాన్యత పెరిగింది. రిటైల్ రుణాలే ఎక్కువగా పెరుగుతాయని, బ్యాంకింగ్‌రంగ వృద్ధికి రిటైల్ రంగమే కీలకమని సర్వేలోనిర్ధారించారు.

ఇక ఎస్‌ఎంఇ రుణ డిమాండ్‌కూడా పటిష్టంగా ఉంటుందని అంచనా. టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్స్, ఫార్మాక్యూటికల్స్, ఇంజినీరింగ్‌గూడ్స్, ఆహారశుద్ధిరంగాల్లో ఎంఎస్‌ఎంఇ రంగానికి మూలధన పటిష్టతకోసం రుణ డిమాండ్ పెరుగుతుందని వెల్లడి అయింది.

# టాప్-8 కంపెనీల్లో 1.88 లక్షల కోట్లు పెరిగిన టర్నోవర్

**ముంబయి, ఏప్రిల్ 19:** ఈక్విటీ మార్కెట్లలోని టాప్ పది కంపెనీల్లో ఎనిమిది కంపెనీల మార్కెట్ విలువలు రూ.లక్షా 87 వేల 497.45 కోట్లు పెరిగాయి. వీటిలో భారతి ఎయిర్‌టెల్ అత్యంత ఎక్కువ లాభపడిందిఈక్విటీ ట్రేడింగ్‌లో లాభాలతో ర్యాలీ తీసింది. గతవారంలో బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సూచీ 943.29 పాయింట్లు పెరిగితే ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీకూడా 302.95పాయింట్లుపెరిగింది. వరుసగా రెండోవారంలో కూడా మార్కెట్లు లాభాల్లోనే దౌడు తీసాయి.

భౌగోళిక ఉద్రిక్తతలు సడలింపులు కనిపించడం, రిస్క్ సెంటిమెంట్ బలహీనపడటం వంటివి సూచీల పెరుగుదలకు దారితీసాయి. అలాగే అమెరికా ఇరాన్‌శాంతి ఒప్పందంపై ఆశలు పెరగడం కూడా ఒక కారణం అయిందని రెలిగేర్‌బ్రోకింగ్ సీనియర్‌వైస్‌ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా అన్నారు. భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువలు రూ,58,831.52 కోట్లుపెరిగిరూ.11,25,125.21కోట్లకు చేరింది.



జీవితబీమా సంస్థ కూడా రూ.27,608.62 కోట్లుపెరిగి రూ.5,32,691.31 కోట్లకు చేరితే టిసిఎస్ రూ.20,731.64 కోట్లుపెరిగి మొత్తంగా రూ.9,34,063.56కోట్లకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు కూడా రూ.20,231.05 కోట్లుపెరిగి రూ.18,47,317.84 కోట్లకు చేరితే ఎల్‌అండ్‌టి రూ.18,577.91 కోట్లుపెరిగి రూ.5,63,314.50కోట్లకు చేరింది. ఐసిఐసిఐ ఎంక్యాప్ 18,266.82కోట్లుపెరిగి 9,65,008.67 కోట్లకు చేరినట్లు స్టాక్ ర్యాలీ స్పష్టంచేస్తోంది. ఇక భారతీయ స్టేట్ బ్యాంకు మార్కెట్ విలువలు కూడా రూ.12,599.79 కోట్లుపెరిగి రూ.9,97,229.77 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ విలువలు కూడా రూ.10,650.01కోట్లుపెరిగి రూ.5,34,774.50 కోట్లకు చేరింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంక్యాప్ మాత్రం రూ.16,163.04 కోట్లు క్షీణించి రూ.12,31,315.53 కోట్లకు చేరితే బజాజ్‌ఫైనాన్స్ రూ.9769.3 కోట్లు క్షీణించి రూ.5,65,437.17 కోట్లకు చేరింది. ఇక టాప్ కంపెనీలుగా రిలయన్స్ ఇప్పటికీ టాప్‌వన్‌లోనే నడిస్తే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫఃనాన్స్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్; ఎల్‌ఐసిలు వరుసస్థానాల్లో కొనసాగాయి.

## హార్ముజ్ మూసివేతతో రూపీపై ఒత్తిడి

**ముంబయి, ఏప్రిల్ 19:** హార్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తున్నట్లు ఇరాన్‌ప్రకటించడంతో భారత కరెన్సీపై ఆప్రభావం ఎక్కువ పడింది. చమురు దిగుమతుల్లోచెల్లింపులు ఎక్కడా డాలర్లతోనే చేయాల్సిరావడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతోంది. అలాగే భారత వాణిజ్యలోటు కూడా పెరిగేప్రమాదం లేకపోలేదు. మార్చి నెలలో నాలుగు శాతానికిపైగా క్షీణించిన రూపాయి ఏప్రిల్‌లో ఇప్పటివరకూ 2.1శాతం బలపడింది. ఇపుడు జలసంధి మూసివేతతో రూపాయి మార్పిడిపై ఒత్తిడి పెరుగుతుందని అంచనా. ఎందుకంటే ముడిచమురుధరలు అంతర్జాతీయ మార్కెట్లలో ఒక్కసారిగా పెరుగుతాయి. ఆప్రకారం డాలర్లలోనే చెల్లింపులు చేయాల్సి రావడంతో రూపాయిపై ఒత్తిడి మరింతపెరుగుతుంది. జలసంధి మూసివేతవల్ల సరఫరా సమస్యలుపెరిగి ధరలు అమాంతంపెరుగుతాయి. మార్చిలో 4శాతం క్షీణించడంతో రిజర్వుబ్యాంకు వెంటనే కట్టడిచర్యలుచేపట్టింది. ప్రత్యేక డాలర్ గవాక్షం ఏర్పాటుచేసి ఆయిల్ కంపెనీలు ఈ అనిశ్చితిని అధిగమించేవిధంగా చర్యలు తీసుకుంది. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గితే మళ్లీరూపాయి పుంజుకుంటుంది. ప్రస్తుతం 92.60గా కొనసాగుతున్న ఈ కరెన్సీ మార్పిడి ఇదే అనిశ్చితి కొనసాగితే మళ్లీ 93నుంచి 95 రూపాయలకు చేరినా ఆశ్చర్యపోనవసరంలేదు. ఇదే అనిశ్చితి కొనసాగితే అమెరికా ఇరాన్‌ల ఒప్పందం కొలిక్కిరానిపక్షంలో డాలరుకు రూపాయి విలువలు 100ను కూడా చేరుకోవచ్చని ఫోరెక్స్ మార్కెట్ నిపుణులు అంచనావేస్తున్నారు.



## లిస్టింగ్‌ను వ్యతిరేకిస్తున్న నోయెల్ టాటా




**ముంబయి, ఏప్రిల్ 19:** టాటాట్రస్ట్స్, బాయి హీరాబాయి జెమ్‌షెడ్‌జీ నవ్‌సారి ఛారిటబుల్ సంస్థల ట్రస్ట్ డీల్‌లోని కొన్ని నియమాలను పరిమితులను సవరించేందుకు ఛైర్మన్ నోయెల్ టాటా ఆధ్వర్యంలోని ట్రస్టు కసరత్తులుచేస్తోంది. ఇప్పటివరకూ ఈ విధానాలు ట్రస్టీ పదవులు కేవలం పార్సీలకే పరిమితంచేయడం జరిగింది. పూర్వ బాంబే ప్రెసిడెన్సీలో నివసించేవారికే ఈ ట్రస్టుల్లో డైరెక్టర్ పదవులకు అర్హత ఉండేది. ఇపుడు ట్రస్ట్ డీడ్‌లో ఉన్న అసమానతలు సరిచేసేందుకు ఈనెల 17న జరిగిన సమావేశంలో ట్రస్టీలు పరిమితుల విధానాలు సవరించే చర్యలు ప్రారంభించాలని నిర్ణయించింది టాటా గ్రూప్ మొత్తంలోనే 66.4శాతం వాటాలు కలిగి ఉన్న ఈ ట్రస్టులు రతన్‌టాటా మరణానంతరం నోయెల్ టాటా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి వరుస వివాదాల్లో కొనసాగుతోంది. ట్రస్టీలు కొందరు పారదర్శకత లేకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. హోల్డింగ్‌ఎంపెనీ అయిన టాటాసన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేయాలని కూడా పట్టుబడట్టారు. అయితే వీటిపై ట్రస్టులు కొంత విముఖంగా ఉన్నాయి. గడచిన పాతికేళ్లుగా జొరాస్ట్రియన్ మతానికి చెందని వారిని కూడా ట్రస్టుల్లో నియమించారు. హీరాబాయి ట్రస్టు బోర్డులో తొలిసారి పార్సీయేతర వ్యక్తిని నియమించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.